

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...


ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

బుధవారం 10-12-2025 పేజీలు : 21


# కేజీహెచ్‌లో దారుణం...!





- వైద్యుల నిర్లక్ష్యానికి పసికందు మృతి..!
- ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన
- నార్మల్ డెలివరీ చేసే క్రమంలో బేబీ మృతి
- తల్లిని చిత్ర హింసలకు గురి చేసిన ఇద్దరు వైద్యులు అంటూ బాధితరాలు ఆరోపణ..!!
- డాక్టర్ల తప్పిదం పై సీఎం, డిప్యూటీ సీఎంకు బాధితుల ఫిర్యాదు
- కన్నీటి పర్యంతం అవుతున్న తల్లి
- పట్టించుకోని ప్రభుత్వం
- పరివేక్షణ లో ఎక్కడ జాడలేని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి..?

2వ పేజీలో

# పూర్వవిద్యార్థుల సంఘం వార్షిక సమావేశం



3లో

- ముఖ్య అతిథిగా హాజరు కానున్న ఇన్ఫోసిస్ ఫౌండేషన్, మూర్తి ట్రస్ట్ చైర్ పర్సన్ సుధా మూర్తి
- వివరాలు వెల్లడించిన ఏఏఏ చైర్మన్
- పూర్వవిద్యార్థులను అనుసంధానం చేస్తాం
- ఏయూ వైస్ చాన్సలర్ ఆచార్య జి.పి రాజశేఖర్

# సీఎం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన కలెక్టర్



3లో

# ట్రైనీ ఎస్ఐలకు పోస్టింగులు లేవు..?



- రాష్ట్రంలో ఐదు రేంజ్ లకు నాల్గు రేంజ్లో ట్రైనింగ్ ఎస్సైలకు పోస్టింగులు..!!
- విశాఖ రేంజ్ లోట్రైనింగ్ ఎస్సై లకు మొండిచేయి
- కమిషనరేట్ల 34 మంది ట్రైనింగ్ ఎస్సైలు
- రేంజ్ పరిధిలో 15 మంది ఎస్సైలు
- వీరికి పోస్టింగులు ఇవ్వడంలో జాప్యం
- పోలీస్ శాఖ నిర్లక్ష్యంపై విమర్శలు..!!

(వార్త 2వ పేజీలో )

# బీసీ హాస్టల్ లో విద్యార్థుల మతమార్పిడి కలకలం

- పిల్లలు చదువుకోవలసిన సమయంలో పాస్టర్ లని పెట్టి క్రైస్తవ ప్రార్థనలు చేయించిన వార్డెన్
- వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్
- జిల్లా యంత్రాంగం కు తెలిసిన చోద్యం..



పద్మనాభం, డిసెంబర్ 09, మేజర్‌న్యూస్: భీమిలి నియోజక వర్గంలో తగరపువలస జీవీఎంసీ 1వ వార్డు స్థానిక బైపాస్ రోడ్ లో ఉన్న ప్రభుత్వ బీసీ హాస్టల్ లో పనిచేస్తున్న ప్రభుత్వ వార్డెన్ హాస్టల్లో పిల్లలకు చదువు మాన్పించి,

(తరువాయి 2వ పేజీలో)

# మహా షాక్

- నేటి నుంచి జీవీఎంసీ కాంట్రాక్టర్లు టూల్ డౌన్
- ఎటువంటి పనులు చేయకూడదని నిర్ణయం
- బిల్లుల కోసం కాంట్రాక్టర్ల ఆందోళన బాట
- కమిషనర్ కేతన్ గార్గ్‌కు నోటీసులు అందజేత
- నగరంలో అన్ని పనులు బంద్


3వ పేజీలో



# కేజీహెచ్ లో దారుణం..!

(ప్రత్యేక ప్రతినిధి : మేజర్ న్యూస్)

విశాఖ కేజీహెచ్ పలు సంఘటనలకు అడ్డాగా మారుతుంది.ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఇక్కడ పరిస్థితులు మారడం లేదు.ప్రతిరోజు ఏదో సంఘటన ఇక్కడ చోటు చేసుకోవడం జరుగుతూ ఉంది. సమస్యల పరిష్కారంలో కేజీహెచ్ యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనిపిస్తుంది.అక్కడ వార్డు బాయ్ ల నుంచి నర్సింగ్ స్టాఫ్ అలాగే వైద్య సిబ్బంది నిర్లక్ష్యం అక్కడ కొంతమంది ప్రాణాలను బలి తీసుకుంటుంది.జిల్లా కలెక్టర్ గానీ లేదా ప్రభుత్వం గానీ కేజీహెచ్ పై సరైన పర్యవేక్షణ చేపట్టకపోవడంతో ఇక్కడ జరగాల్సిన దారుణాలు జరుగుతున్నాయి.వారం లో ఒక్కసారి ఏదో ఒక సంఘటన జరగడం ఒక ఆనవాయితీగా మారింది.కేజీహెచ్ సూపరింటెండెంట్ సరిగ్గా స్పందించకపోవడం పట్ల సమస్యలు మళ్లీమళ్లీ ఉత్పన్నమవుతున్నాయి.తాజాగా ఇక్కడ వైద్య సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఓ పసికందు మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఓ మహిళ డెలివరీ సమయంలో మహిళా వైద్య సిబ్బంది చాలా నిర్లక్ష్యంగా వ్యవహరించి పసికందు ప్రాణాలను బలిగొన్నారని బాధిత మహిళ కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. డెలివరీ కోసం వెళ్లిన మహిళ పట్ల చాలా దారుణంగా వ్యవహరిస్తూ ఆమెను వేధించారని తెలియజేస్తున్నారు.అలాగే ఆమె కుటుంబ సభ్యులను కూడా దురాషోలాడుతూ అమర్యాదగా ప్రవర్తించారని చెబుతున్నారు.కేజీహెచ్ వైద్య సిబ్బంది నిర్లక్ష్యం ఒక పసికందు ప్రాణం బలి తీసుకుందని ఆరోపిస్తున్నారు.దీనిపై కేజీహెచ్ సూపరింటెండెంట్ కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సింహాచల ప్రాంతానికి చెందిన పట్నాల ఉమాదేవి డెలివరీ నిమిత్తం గోపాలపట్నం లో గల గవర్నమెంట్ హాస్పిటల్ కి డిసెంబర్ ఒకటో తేదీన వెళ్లడం జరిగింది.అక్కడ డెలివరీ లేట్ కావడంతో డాక్టర్ పరీక్షించగా, డెలివరీ డేట్ దాటిందని ఖచ్చితంగా కేజీహెచ్ కి వెళ్తే అక్కడ అన్ని సౌకర్యాలు ఉంటాయి అక్కడికి వెళ్ళమని డాక్టర్ సిఫార్సు చేయడం జరిగింది.వెంటనే ఆమె స్థానిక ఆశ వర్కర్ సహాయంతో అంబులెన్స్ లో కేజీహెచ్ కి రావడం జరిగింది.కేజీహెచ్ లో వైద్య సిబ్బంది ఆమెకు అన్ని రకాలుగా పరీక్షలు నిర్వహించి కొన్ని ఇంజక్షన్ లు ఇవ్వడం జరిగింది.అలాగే మరికొన్ని పరీక్షల కోసం రక్తం తీస్తుండగా బయటకు ఎక్కువ రక్తం పోవడంతో ఆమె ఆందోళన చెందింది.అదే విషయం ఆమె తల్లి గట్టిగా నిలదీసి అడిగేసరికి అక్కడ ఉన్న వైద్య సిబ్బంది ఆమె తల్లిని చివాట్లు పెట్టి బయటకు పంపించేశారు.అక్కడ వార్డులో ఉన్న డాక్టర్లు ఆమె తల్లి ఈ విషయమై ఫిర్యాదు చేయడం జరిగింది.అయినా వారి గోడు ఎవరు వినిపించుకోలేదు.తర్వాత ఆ మహిళ ఇబ్బందులు పడుతుంటే సరిగా పట్టించుకోలేదని ఆమె బంధువులు వైద్య సిబ్బందిని గట్టిగా నిలదీసి అడిగారు. అక్కడ ఉన్న మహిళా వైద్య సిబ్బంది చాలా దారుణంగా మాట్లాడుతూ మీకు నచ్చితే ఇక్కడ ఉంచండి లేకపోతే ఇమ్మీడియట్గా ఆమెను బయటికి తీసుకెళ్ళిపోండంటూ చాలా వ్యంగంగా మాట్లాడడం జరిగింది. తర్వాత డెలివరీ కోసం ప్రయత్నం చేస్తున్న సమయంలో బేబీ హెడ్ బయటికి రాపోవడంతో వైద్య సిబ్బంది చాలా అవస్థలు పడ్డారు.అప్పటికే ఆ మహిళకు చాలా నొప్పులు రావడం జరిగాయి.తన కడుపులో ఉన్న బేబీ మూమెంట్స్ తనకు స్పష్టంగా తెలుస్తూనే ఉన్నాయి. బేబీ హెడ్ బయటికి రాకపోవడంతో తన కడుపుపైకి ఎక్కి 15 నిమిషాల పాటు గట్టిగా నొక్కడం జరిగిందని ఆమె సూపరింటెండెంట్ కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.ఆ సమయంలో తనకు సరిగా ఊపిరి అందలేదని తనకు ఆక్సిజన్ పెట్టడం కూడా జరిగిందన్నారు.తర్వాత సీనియర్ డాక్టర్ వచ్చి బిడ్డను బయటకు తీయడం జరిగిందని తెలియజేశారు.అయితే అప్పటికి బిడ్డ బ్రతికి ఉంది లేదో తనకు తెలియజేయలేదని అన్నారు. కాసేపటి తర్వాత బిడ్డ చనిపోయినట్లు తమకు తెలియజేశారని వెల్లడించారు.ఇందులో ఇద్దరు వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వల్ల తనకు పుట్టిన బిడ్డ చనిపోయినట్లు ఆమె ఆరోపించారు. ఈ విషయమై కేజీహెచ్ సూపరింటెండెంట్ కి ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదన్నారు.దీంతో జిల్లా కలెక్టర్ కు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అలాగే మెయిల్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి అదేవిధంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు.తనకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తానని ఆమె తెలిపారు.



**కేజీహెచ్ లో నిర్లక్ష్యం యధాతథం..**

కేజీహెచ్ లో నిర్లక్ష్యం యధాతథంగా కొనసాగుతుంది.ఇటీవల కాలంలో కేజీహెచ్ పై ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయి.ఉత్తరాంధ్ర ఆరోగ్య ప్రధాయినిగా పేరొందిన కేజీహెచ్ లో వైద్యం చేయించుకోవడానికి ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద ఎత్తున ప్రజలు వస్తూ ఉంటారు.అయితే ఇక్కడ పనిచేసే సిబ్బంది సంవత్సరాల తరబడి ఇక్కడే ఉండడంతో వాళ్ళు లంచాలకు అలవాటు పడ్డారు. చేతిలో డబ్బులు పెడితే గాని పనిచేయని పరిస్థితులు నెలకొన్నాయి. ఏదైనా సీరియస్ అయితే అక్కడ వైద్య సిబ్బంది తమ ప్రైవేట్ క్లినిక్లకు రమ్మని చెప్తూ వచ్చిన తర్వాత అక్కడ రోగులనుంచి భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారు.ఇటు కేజీహెచ్ లో పనిచేస్తూ భారీగా జీతాలు తీసుకుంటూ అటు ప్రైవేట్ హాస్పిటల్స్ నడుపుతూ కేజీహెచ్ కి వచ్చే వారిని మెరుగైన వైద్యం అని పేరు చెబుతూ తమ ప్రైవేట్ ఆస్పత్రికి తరలిస్తున్నారు.ఇటువంటి వైద్య సిబ్బందిపై కూడా ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పుడు తాజాగా జరిగిన పసికంగా మృతి కేసులో కూడా మహిళ వైద్య సిబ్బంది పాత్ర ఉందని స్వయంగా బాధిత మహిళ ఆరోపించడం జరిగింది.ఆమె కలెక్టర్ తో పాటు పోలీసులకు అలాగే ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కూడా ఫిర్యాదు చేయడం జరిగింది. కేజీహెచ్ లో ఇంకా ఎన్నాళ్ళు ఈ ఘోరాలు జరుగుతాయో చూడాలని పలువురు అంటున్నారు.నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిపై ఖచ్చితంగా చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# ట్రైనీ ఎస్ఐలకు పోస్టింగులు లేవు..?

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

పూర్తిస్థాయిలో ట్రైనింగ్ అయిన ఎస్ఐ లకు సరైన పోస్టింగులు ఇవ్వకపోవడం పట్ల విమర్శలు వచ్చి పడుతున్నాయి.కొన్ని ప్రాంతాలలో వీరికి పోస్టింగులు ఇచ్చినప్పటికీ విశాఖపట్నం వచ్చే సరికి మొండి చేయి చూపించారనే విమర్శలు వచ్చిపడుతున్నాయి.అటు ప్రభుత్వం ఇటు రాష్ట్ర పోలీసు శాఖ నిర్లక్ష్య ధోరణి వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.ఏపీ లో కొత్త గా సెలక్ట్ అయిన ఎస్సైలకు ట్రైనింగ్ పిరిడ్ డిసెంబర్ 5 తో ముగుసినట్లు తెలుస్తోంది!!రాష్ట్రంలో 5 రేంజ్ లో నాల్గు రేంజ్ ల్లో ట్రైనింగ్ అయిన ఎస్సై లకు ఇప్పటికే పోస్టింగులు ఇచ్చినట్లు సమాచారం.కానీ విశాఖ రేంజ్ పరిధిలో 49మంది ఎస్సై లకి పూర్తి స్థాయిలో ట్రైనింగ్ పూర్తి అయినప్పటికీ ఇప్పటి వరకు ఎటువంటి పోస్టింగ్లు ఇవ్వలేదని తెలుస్తోంది.విశాఖ కమిషనరేట్ పరిధిలో నూతనంగా సెలెక్ట్ ట్రైనింగ్ పిరిడ్ కి వచ్చిన ఎస్సైలలో 34 మంది ఉన్నారు.అలాగే విశాఖ రేంజ్ పరిధిలో వివిధ జిల్లాల్లో 15మంది ఎస్సైలు ట్రైనింగ్ పూర్తి చేసుకున్నారు.ట్రైనింగ్ పూర్తి చేసుకున్న రేంజ్ అధికారులు వీరికి పోస్టింగ్ ఇవ్వడం తీవ్ర జాప్యం చేస్తున్నట్లు తెలుస్తోంది.ఇప్పటికే నగరంలో పోలీసు కొరత దీనికి తోడు జాప్యం కొనసాగుతుంది.కొత్త ఎస్సై లకు పోస్టింగ్ ఇస్తే విశాఖ లో పోలీసు స్ట్రెంత్ మరింతగా పెరగనుంది.వీరికి పోస్టింగ్ ఇవ్వలేని పక్షంలో జీత భత్యాలు రావు అని సమాచారం.కొన్ని ప్రాంతాలలో ఒకలాగా మరికొన్ని ప్రాంతాలలో మరోలాగా పోలీసు శాఖ తీసుకుంటున్న నిర?యాలు పట్ల సర్వత్ర విమర్శలు వచ్చి పడుతున్నాయి.ఏ వ్యవహారంలో రాజకీయాలు చోటు చేసుకోవడం వల్ల ఈ పరిస్థితులు నెలకొంటున్నాయని ప్రచారం జరుగుతుంది.వాస్తవంగా చెప్పాలంటే ట్రైనింగ్ పూర్తయిన వారికి కచ్చితంగా పోస్టింగులు ఇవ్వాల్సిన అవసరం ఉంది.కానీ అలా చేయకుండా మీనమేషాలు లెక్క పెడుతూ జాప్యం చేస్తుండడం పై కొందరు పోలీసు అధికారులు కూడా తమ అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు.ఎందుకు ఇలా జరుగుతుంది అంటూ ప్రశ్నిస్తున్నారు.ట్రైనింగ్ అయిన వారందరికీ సమన్యాయం చేయాల్సిన పోలీసు శాఖ కొందరికి మాత్రమే న్యాయం చేసే విధంగా వ్యవహరించడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా స్పందించి ట్రైనింగ్ పూర్తిచేసుకుని ఉన్న విశాఖ రేంజ్ పరిధిలోని వారికి అలాగే విశాఖ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వారికి పూర్తిస్థాయిలో పోస్టింగ్ ఇవ్వాలని పలువురు కోరుతున్నారు.






## బీసీ హాస్టల్ లో విద్యార్థుల మతమార్పిడి కలకలం

మొదటిపేజీ తరువాయి

ఇద్దరు పాస్టర్ లని పెట్టి ప్రార్థనలు చేయిస్తూ, పాటలు నేర్పించడం చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ హాస్టల్ లో పిల్లల సంరక్షణను చూసుకోవలసిన ప్రభుత్వ హాస్టల్ వార్డెన్ అది కాస్తా పక్కన పెట్టి మతమార్పిడికి ప్రోత్సహించడంపై తీవ్ర విమర్శలు లేవనెత్తుతున్నాయి. ప్రభుత్వ బీసీ హాస్టల్ లో విద్యార్థులు చదువుకోవలసిన సమయంలో ఇలా చేయటం చూసిన స్థానికులు హాస్టల్ కు వెళ్లి వార్డెన్ ను ప్రశ్నించగా, సరియైన సమాధానం చెప్పకపోవడంతో స్థానికులు పందిరి నాని బాబుకి తెలియజేసారు. నాని బాబు వెంటనే తెలుగుదేశం పార్టీ జీవీఎంసి 1వ వార్డు అధ్యక్షులు తమ్మిన సూరిబాబు ద ృష్టికి తీసుకుని వెళ్లారు. వెంటనే స్పందించిన తమ్మిన సూరిబాబు హాస్టల్ కి వెళ్లి జరిగిన విషయం మీద వార్డెన్ ని ప్రశ్నించడం జరిగింది. ప్రభుత్వం హాస్టల్ లని పెట్టింది మతమార్పిడి కోసమా, ఇలా క్రైస్తవ మతానికి సంబంధించిన ప్రార్థనలు, చేయించడం పాటలను నేర్పించడం కోసమా అని ప్రశ్నించారు. మీకు ప్రభుత్వం జీతాలు ఇస్తుంది పిల్లలు సంరక్షణ కోసమా, మతమార్పిడిల కోసమా అని వార్డెన్ ను నిలదీశారు. తమ్మిన సూరిబాబు అడిగిన ప్రశ్నలకు హాస్టల్ వార్డెన్ తిరిగి అన్ని హాస్టల్ లోనూ ఇదేవిధంగా జరుగుతుందని, మా హాస్టల్ లో జరిగితే తప్పేముందని సమాధానం చెప్పారు. హాస్టల్ వార్డెన్ సమాధానం పై ఆగ్రహించిన తమ్మిన సూరిబాబు ఈ విషయాన్ని విద్యాశాఖ అధికారులు ద ృష్టికి తీసుకెళ్తానని, స్థానిక శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ద ృష్టికి కూడా తీసుకొని వెళ్తామని హెచ్చరించారు. అంతేకాకుండా ఈ విషయంపై సమగ్ర దర్యాప్తు జరిగే వరకు విడిచిపెట్టమని హాస్టల్ వార్డెన్ కి తెలిపారు. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వ హాస్టల్ లో ఉంచితే పిల్లలకు మంచి విద్యాబుద్ధులు అలవడతాయనే నమ్మకంతో పిల్లలను హాస్టల్ లో ఉంచిన తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురయ్యే పరిస్థితి నెలకొంది. ఈ ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి, మతమార్పిడికి సంబంధించిన ఇటువంటి పరిస్థితులు పునరావ ృతం కాకుండా చొరవ తీసుకుంటారని స్థానికంగా ఉన్న ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు.

## సాయిరామ్ కాలనీ ప్రజలతో ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు



విశాఖసిటీ, డిసెంబర్ 09, మేజర్‌న్యూస్: ఎన్.ఎస్.ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో యాక్స్ డిగ్రీ కాలేజ్ ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులు మంగళవారం మధురవాడ సాయిరాం కాలనీలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆ ప్రాంతంలో ప్రత్యేక శిబిరం నిర్వహించి ఆ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై గత రెండు రోజులుగా వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. విద్యార్థులు ప్రతీ ఇంటికి వెళ్లి ఆరోగ్యం, పిల్లల పౌష్టికాహారం గురించి,ఈ సీజన్లో సాధారణంగా వచ్చే అనారోగ్య సమస్యలను ఏ విధంగా అధిగమించ వచ్చో ,మహిళలకు సంబంధించిన విషయాలు పై అవగాహన కల్పిస్తూ వారు తీసుకోవలసిన ఆహారం, పరిసరాల పరిశుభ్రత, వంటి విషయాలపై వివరించారు. కార్యక్రమంలో యాక్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఎం.పద్మారావు, ఎన్. ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఉప్పాడ వెంకట రమణ,ఎన్. ఎస్.ఎస్.వాలంటీర్లు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన కలెక్టర్

విశాఖసిటీ, డిసెంబర్ 09, మేజర్‌న్యూస్: ఈ నెల 12న రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో సంబంధిత ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మంగళవారం పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ తో కలిసి మధురవాడ ఐటీ హిల్స్ పై సందర్శించిన ఆయన అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను గమనించారు. కాగ్నిజెంట్ కంపెనీకి శంకుస్థాపన ప్రాంతం, వైజాగ్ ఎకనామిక్ రీజియన్ సమావేశం జరగనున్న ప్రాంతాల్లో అధికారులతో మాట్లాడారు. ఏర్పాట్లు ఎంత వరకు వచ్చాయో అడిగి తెలుసుకున్నారు. సమయం తక్కువ ఉన్నందున అధికారులు, నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని, ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. హిల్ నెం.3 వద్ద హెలిప్యాడ్ పనులను పరిశీలించారు. ఆయన వెంట జేసి,ఏపీఐఐసీ అధికారులు, కాగ్నిజెంట్ ప్రతినిధులు, స్థానిక రెవెన్యూ అధికారులు ఉన్నారు.

## ఏపీ ఈపీడీసీఎల్ ఎస్ సి, ఎస్ టి సంక్షేమ సంఘం

## డిస్కం నూతన కమిటీ ఎన్నిక




అక్కయ్యపాలెం, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్: ఏపీ ఈపీడీసీఎల్ ఎస్ సి,ఎస్ టి సంక్షేమ సంఘం ఎన్నికలు రామాటాకీస్ దరి అంబేద్కర్ భవన్లో మంగళవారం జరిగాయి. విశాఖపట్నం (డిస్కం) సంఘం గౌరవ అధ్యక్షులుగా సిహెచ్ సాయిబాబు, అధ్యక్షులు గా ఎం. నిరంజన్ బాబు, ఉపాధ్యక్షులు వి అప్పారావు,జనరల్ సెక్రటరీ ఎన్.వెంకటరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పి. శ్రీనివాసరావు. డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎం. రాజేష్ , సహాయ అదనపు కార్యదర్శిగా వి .శ్రీనివాసరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు సాయిబాబు మాట్లాడుతూ సెంట్రల్ కమిటీ ఆదేశాల మేరకు డిస్కం పరిధిలోని జిల్లాలకు గాను నూతన కమిటీని మెజారిటీ సభ్యుల ఆమోదం మేరకు ఎన్నుకున్నట్టు తెలిపారు. మూడు సంవత్సరాలు పాటు ఈ కమిటీ అధికారంలో ఉంటుందన్నారు. సెక్రెటరీ జనరల్ గా కొనసాగుతున్న వ్యక్తికి ఆ పదవి లో కొనసాగే అర్హత లేదని, సభ్యుల ఆమోదం లేదని తెలిపారు. ఏకపక్షంగా వీరు ప్రకటించుకున్న కమిటీకి సభ్యుల ఆమోదం లేదన్నారు. ఇతర కమిటీ సభ్యులను త్వరలో ప్రకటిస్తామన్నారు.ఈ సందర్భంగా ఉద్యోగుల సమస్యలపై పూర్తిగా చర్చించినట్టు వెల్లడించారు.

# అవినీతి నిర్మూలనపై జీవీఎంసీ కమిషనర్ ఉక్కు పాదం

### జీవీఎంసీ లో అవినీతిరహిత విధానం దిశగా చర్యలు



విశాఖపట్నం, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్: మహా విశాఖపట్నం నగరపాలక సంస్థలో అవినీతి నిర్మూలనకు తావు లేకుండా , అవినీతి రహిత విధానం అమలు దిశగా కఠిన చర్యలు చేపట్టడం జరుగుచున్నదని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.జీవీఎంసీ లో అవినీతి నిర్మూలన దిశగా కఠినమైన విధానాన్ని కచ్చితంగా అమలు చేస్తున్నామని, జీవీఎంసీలో ఎవరైనా అవినీతికి పాల్పడినట్లయితే కఠిన చర్యలతో పాటు చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవడం జరుగునని కమిషనర్ తెలిపారు.ఇప్పటికే పలు ఆరోపణలపై ఒక ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ సేవలను సరెండర్ చేశామని, ఒక సహాయక ఇంజనీర్‌పై విచారణకు ఆదేశాలు జారీ చేసామని,ఒక టీపీవో సేవలను కూడా సరెండర్ చేయడం జరిగిందని తెలిపారు.పౌర సేవల్లో పారదర్శకత, నిష్పాక్షికత కోసం జీవీఎంసీ ఎటువంటి అవినీతి చర్యలను ఉపేక్షించదని కమిషనర్ స్పష్టం చేశారు. అవినీతిలో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హితవు పలికారు. జీవీఎంసీ అధికారులు ,ఇంజనీర్లు ,ఉద్యోగులు ,సిబ్బంది అవినీతి రహితంగా, విశాఖ నగర అభివృద్ధి దిశగా చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలు అందించాలని ఆదేశాలు జారీ చేయడమైనదని కమిషనర్ తెలిపారు.

# పూర్వవిద్యార్థుల సంఘం వార్షిక సమావేశం

విశాఖఎడ్యుకేషన్, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్: ఆంధ్రవిశ్వవిద్యాలయం పూర్వవిద్యార్థుల వార్షిక సమావేశం వేవ్స్ 2025 కార్యక్రమం డిసెంబర్ 13వ తేదీన నిర్వహిస్తున్నట్లు సంఘం ఛైర్మన్ కె.వి.వి రావు తెలిపారు. మంగళవారం ఏయూ ఆలుమ్ని జీఎంఆర్ సెమినార్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. మహిళా సాధికారత దీంతో ఈ సంవత్సరం ఆలుమ్ని సమావేశం వేవ్స్-2025 ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహిళా సాధికారతకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్న రాజ్యసభ సభ్యురాలు, రచయిత, ఇన్ఫోసిస్ ఫౌండేషన్, మూర్తి ట్రస్ట్ చైర్ పర్సన్ శ్రీమతి సుధా మూర్తి హాజరవుతున్నారన్నారు. విశ్వవిద్యాలయం వందేళ్ల వేడుకలను జరుపుకుంటున్న సమయంలో ఈ కార్యక్రమం మరింత ప్రాధాన్యతను సంతరించుకుందన్నారు. మధ్యాహ్నం 3 గంటల బీచ్ రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్ వేదికగా ఈ కార్యక్రమాలను చేపడతామన్నారు. కార్యక్రమంలో ఏయూ ఆలుమ్ని వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ జి.ఎం రావు తదితరులు పాల్గొంటారన్నారు. కార్యక్రమానికి 10 వేల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, ప్రధాన వేదికతో పాటు ప్రాంగణం వెలుపల ప్రత్యేక స్క్రీన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. నుంచి ఏయూ ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ మాట్లాడుతూ 13వ తేదీ మధ్యాహ్నం ఏయూ పరిపాలనా భవనం వద్దనున్న వ్యవస్థాపక ఉపకులపతి కట్టమంచి రామలింగా రెడ్డి విగ్రహానికి ముఖ్య అతిథి పూలమాల వేసి నివాళులు అర్పిస్తారన్నారు. వార్షిక పూర్వవిద్యార్థుల సమావేశానికి వర్సిటీ పరంగా సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధికంగా విద్యార్థినులు పాల్గొనాలని ఆహ్వానిస్తున్నామన్నారు. ఆలుమ్ని సదస్సు నిర్వహణకు సంపూర్ణ సహకారం అందించడం జరుగుతోందన్నారు. ఈ సందస్సులో ప్రపంచ వ్యాప్తంగా స్థిరపడిన ఏయూ పూర్వ విద్యార్థులను అనుసంధానించడం, విశ్వవిద్యాలయం అభివృద్ధిలో వారిని భాగస్వాములను చేస్తామన్నారు. విశ్వవిద్యాలయం భవిష్యత్ ప్రణాళికలను వారికి వివరించే ప్రయత్నం చేస్తామన్నారు. శతాబ్ది ఉత్సవాలలో భాగంగా ఏయూ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రణాళికలను సిద్ధం చేసామని, వాటిలో పూర్వవిద్యార్థులను సైతం భాగస్వాములను చేస్తామన్నారు. డిసెంబర్ 13వ తేదీన ఉదయం ప్రతీ విభాగంలో పూర్వవిద్యార్థులతో ఆత్మీయ సమ్మేళనాలు జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా పూర్వవిద్యార్థుల వార్షిక సమ్మేళనం వేవ్స్-2025 కార్యక్రమ వివరాలతో కూడిన పోస్టర్ను వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ ఆలుమ్ని చైర్మన్ కె.వి.వి రావుతో కలసి ఆవిష్కరించారు.కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు డాక్టర్ కె.కుమార్ రాజు, జనరల్ సెక్రటరీ ఆకుల చంద్రశేఖర్, ఇసి సభ్యులు డాక్టర్ ఎస్.కె. ఇ అప్పారావు, ఆచార్య బి. మోహన వెంకట రామ్, వై.వి అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# మహా షాక్

విశాఖపట్నం, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్: విశాఖ మహా నగరంలో అన్ని పనులు నిలిచిపోనున్నాయి. బుధవారం నుంచి జీవీఎంసీ పరిధిలో జరుగున్న అభివృద్ధి ప్రాజెక్టులన్నీ స్తంభించనున్నాయి. జీవీఎంసీ రూ.400 కోట్లు బకాయిలు పెట్టడంతో కాంట్రాక్టర్లు కన్నెర్ర చేశారు. నగరంలో ఎటువంటి కాంట్రాక్టు పనులు చేయకుండా టూల్‌డౌన్ చేస్తున్నట్లు ప్రకటించారు. దీనిపై జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్‌కు మంగళవారం నోటీసులు అందజేశారు. దీంతో జీవీఎంసీ పరిధిలో ఎక్కడి పనులు అక్కడే ఆగిపోనున్నాయి. కాంట్రాక్టర్లు ఎవరూ ఎటువంటి పనులు చేయకుండా అడ్డుకునేందుకు ప్రత్యేకంగా కమిటీలను సైతం ఏర్పాటు చేశారు.

**రూ.400 కోట్ల బకాయిలు..** కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఏడాదిన్నర కాలంగా జీవీఎంసీ కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడం లేదు. రాష్ట్రంలో కీలక సదస్సులు, సమావేశాలు, సభలకు విశాఖ వేదికవుతోంది. వీటి కోసం అనేక సందర్భాల్లో రోడ్ల మరమ్మతుల నుంచి మౌలిక సదుపాయాల కల్పన, సుందరీకరణ పనులు చేపట్టారు. ఈ పనులు చేసిన కాంట్రాక్టర్లకు మాత్రం ఇప్పటి వరకు పైగా బిల్లులు ఇవ్వడం లేదు. ఏడాదిన్నర కాలంలో రూ.400 కోట్ల మేర బకాయిలు ఉన్నాయి. ఈ బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్టర్లు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. వెంటనే బిల్లులు మంజూరు చేయాలని ఇప్పటికే జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్‌కు విజ్ఞప్తి చేశారు. అలాగే అమరావతిలో ఫైనాన్స్ డైరెక్టర్, ఎంఏయూడీ ప్రిన్సిపాల్ సెక్రటరీకి, ట్రెజరీ డైరెక్టర్‌కి, మంత్రి నారాయణ అందుబాటులో లేకపోయిన అతని పేషీలో సైతం బిల్లుల మంజూరు కోసం వినతిపత్రాలు అందజేశారు. కానీ ఇప్పటి వరకు ఎటువంటి స్పందన లేదు. దీంతో కొద్ది రోజుల క్రితమే టూల్ డౌన్ చేస్తామని హెచ్చరించారు. అయినప్పటికీ బిల్లులపై తేల్చకపోవడంతో కాంట్రాక్టర్లు కీలక నిర్ణయం తీసుకున్నారు.

**నేటి నుంచి టూల్ డౌన్..** బుధవారం నుంచి నగరంలో అన్ని పనులు నిలిపివేయాలని కాంట్రాక్టర్లు నిర్ణయించారు. ఇప్పటి నుంచి టూల్ డౌన్ చేస్తున్నట్లు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్‌కు మంగళవారం నోటీసులు అందజేశారు. ఎవరైనా పనులు చే సినా అడ్డుకోవాలని నిర్ణయించారు. ఇందుకోసం ప్రత్యేకంగా జోనల్ కమిటీ, యాక్షన్ కమిటీ, కోర్ కమిటీలను ఏర్పాటు చేశారు. ప్రతి జోన్‌కు ఒక కమిటీని పనులు జరగకుండా చూసుకునే బాధ్యతలు అప్పగించారు. బిల్లులు మంజూరు చేసేంత వరకు టూల్ డౌన్ కొనసాగుతుందని స్పష్టం చేశారు. దీంతో నగరంలో జీవీఎంసీ చేపట్టిన అన్ని పనులు నిలిచిపోనున్నాయి. దీనిపై ప్రభుత్వం, జీవీఎంసీ కమిషనర్, మేయర్ ఎటువంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి మరి.

# యశ్వంత్ కుమార్‌కు ఏయూ డాక్టరేట్



విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్: ఆంధ్రవిశ్వవిద్యాలయం కామర్స్ మేనేజ్‌మెంట్ విభాగం పరిశోధక విద్యార్థి టేకి యశ్వంత్ కుమార్‌కు డాక్టరేట్ లభించింది. విభాగ ఆచార్యులు ఎన్.కిషోర్ బాబు పర్యవేక్షణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్న ఐదు నగరాలలో వినియోగదారుల వైఖరులు, వినియోగిస్తున్న వస్తువులను మార్పు చేయడం, సేల్స్ ప్రమోషన్స్, బ్రాండ్ లాయల్టీపై ప్రభావం చూపే అంశాలపై అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా యశ్వంత్ కుమార్‌ను ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ తన కార్యాలయంలో డాక్టరేట్ ఉత్తర్వులు అందజేసి అభినందించారు. తన పరిశోధనలో భాగంగా యశ్వంత్ కుమార్ వాణిజ్య రంగానికి ఉపయుక్తంగా నిలచే డిజిటల్ టు ఫిజికల్ కస్టమర్ ట్రాన్సిషన్ (డిపిసిటి) మోడల్‌ను అభివృద్ధి చేసారు. ఈ మోడల్‌ను ఉపయోగించి ఒక నిర్దిష్ట ప్రాంతంలో నూతనంగా ఒక స్టోర్‌ను ఏర్పాటు చేయడానికి, సేల్స్ జరగడానికి అవకాశం ఉన్నదీ, లేనిదీ ముందుగానే తెలుసుకునే అవకాశం ఏర్పడుతుంది. నూతనంగా వ్యాపార సంస్థలను నెలకొల్పాలని భావించే వారికి అక్కడ వినియోగదారుల వైఖరులు, కొనుగోలు విధానంపై సమగ్ర అధ్యయనం చేసి ఒక స్పష్టమైన ఫలితాన్ని అందించి వ్యాపార వృద్ధికి అవకాశాలను సూచిస్తుంది.ప్రస్తుతం టేకి యశ్వంత్ కుమార్ పంజాబ్ నేషనల్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్(మార్కెటింగ్) గా పనిచేస్తున్నారు. జాతీయ స్థాయిలో నిర్వహించిన యూజీసీ నెట్ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించి యశ్వంత్ కుమార్ పిహెచ్‌డిలో చేరారు. అదే విధంగా ఫండమెంటల్స్ ఆఫ్ రిటైల్ మేనేజ్‌మెంట్ అంశంపై రెండు పుస్తకాలను సైతం రచించారు.




## పోలీసుల సాయంతో 49 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ



**చీపురుపల్లి డిసెంబర్ 9 మేజర్ న్యూస్ :** మండలం లోని పాలు గ్రామ పంచాయతీల్లో పోలీసుల సహకారంతో 49 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు పంపిణీ చేయడం జరిగిందని చీపురుపల్లి మండల వ్యవసాయశాఖ అధికారిణి సూర్యకుమారి విలేకరులకు తెలిపారు. రైతు సేవా కేంద్రాల ద్వారా అర్హులైన రైతులకు యూరియా పంపిణీ చేస్తున్నామని చెప్పారు. మంగళవారం అలజంగి లో 25 టన్నులు, గొల్లలములగాంలో 12 టన్నులు, చీపురుపల్లి, పెదనడిపల్లిలో ఆరు టన్నులు చొప్పున పంపిణీ చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఇంకా మండలంలోని కొన్ని గ్రామాల్లో యూరియా పంపిణీ చేయవలసి ఉందని ఆమె వివరించారు.

# బాధ్యతలు సక్రమంగా నిర్వహించాల్సిందే

## సెక్రటరీలకు కమిషనర్ నల్లనయ్య ఆదేశం



**విజయనగరం కార్పొరేషన్ డిసెంబర్ 9: మేజర్ న్యూస్ :** నగరంలో వార్డు సచివాలయాల కార్యదర్శులు బాధ్యతలను సక్రమంగా నిర్వహించాల్సిందేనని నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశించారు. నగరంలో 11,12 వార్డు సచివాలయాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. రికార్డులను పరిశీలించిన ఆయన విధి నిర్వహణలో కార్యదర్శులను బాధ్యతగా పనిచేయాలని చెప్పారు. 11వ సచివాలయంలో రికార్డులను సక్రమంగా నిర్వహించని వెల్ఫేర్ కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు జవాబుదారీగా ఉండాలని ఆదేశించారు. వార్డు స్థాయిలో సమస్యలపై దృష్టి సారించాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



## రూ.100 కోట్లతో పంట రుణాలు : డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున



**చీపురుపల్లి డిసెంబర్ 9 మేజర్ న్యూస్ :** డిసిసిబి చరిత్రలో రైతులకు రూ.100 కోట్ల పంట రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని బ్యాంకు చైర్మన కిమిడి నాగార్జున చెప్పారు. జిల్లాలో వ్యవసాయ అభివృద్ధికి అవసరమైన పంట రుణాలను రైతులకు సకాలంలో మంజూరు చేయాలని కోరారు.

మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పి ఎ సి ఎస్ చైర్మెన్లు అర్హత గల రైతులకు పంట రుణాలు మంజూరును త్వరగా పూర్తి చేయాలన్నారు. రైతుల నుండి అవసరమైన ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, వన్ బి, అడంగల్ వంటి ధ్రువపత్రాలను తీసుకొని రుణాలను మంజూరు చేయాలని ఆదేశించారు. ఎకరా వరి పంటకు రూ.49 వేలు, ఎకరా మొక్కజొన్న పంటకు రూ.46 వేలు, ఎకరా చెరకు పంటకు రూ.80 వేలు, ఎకరా అరటి పంటకు రూ.75 వేలు చొప్పున రైతులకు ఏడు శాతం వడ్డీ చొప్పున రుణాలను మంజూరు చేయాలని పేర్కొన్నారు. సకాలంలో రుణాలను చెల్లించిన రైతులకు కేంద్ర ప్రభుత్వం మూడు శాతం, రాష్ట్ర ప్రభుత్వం నాలుగు శాతం, రీయంబర్స్మెంట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. సకాలంలో రుణాన్ని చెల్లించే రైతులకు జీరో శాతం రాయితీ వర్తిస్తుందని ఆయన తెలిపారు.

## హెల్మెట్ విధిగా ధరించాలి.. లైసెన్స్ కలిగి ఉండాలి



**తెర్లాం, డిసెంబరు 9 (మేజర్ న్యూస్) :** జిల్లా ఎస్.పి. ఆదేశాల మేరకు ఎస్. ఐ. సాగర్ బాబు మంగళ వారం రంగప్ప వలస జంక్షన్ దగ్గర వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రయాణీకుల తో మాట్లాడుతూ వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్ ధరించాలని లైసెన్స్ కలిగి ఉండాలి అని ఆయన అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలు పెరిగి అధిక సంఖ్యలో మరణాలు గాయాలు పాలవుతున్న దృష్ట్యా జాగ్రతలు పాటించడం ప్రతీ ఒక్కరు భాధ్యత అని అన్నారు. అలాగే ఆటో వాహన దారులతో మాట్లాడుతూ కెపాసిటర్ మేరకే ప్రయాణీకుల ను తీసుకు వెళ్లాలని అధిక లోడ్లతో ప్రయాణిస్తే అదనపు రుసుము తో పాటు జైల్ శిక్ష తప్పదని హెచ్చరించారు. అందుకు ప్రతీ ఒక్కరు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలని ఒకవేళ పాటించని పక్షంలో కేసులు తప్పవని మరో సారి హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన తో పాటు పోలీసులు వాహన దారులు పాల్గొన్నారు.

## ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలి : డి.ఎస్పీ భవ్యరెడ్డి



**దత్తి రాజేరు (మేజర్ న్యూస్) :** పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలు, వాహన చోదకులు ప్రమాదాల బారిన పడకుండా చర్యలు చేపట్టాలని బొబ్బిలి డి.ఎస్పి జి భవ్యరెడ్డి సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మండలంలోని పెదనాపురం పోలీస్ స్టేషన్ ను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ నందు నిర్వహించే రికార్డులను పరిశీలించారు. అలాగే కేసులు వివరాలు, వాటి పురోగతిపై ఎస్సై జయంతిని అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా స్టేషన్ పరిధిలో బ్లాక్ స్పాట్లను సిఐ జివివి రమణ, ఎస్సైతో కలిసి పరిశీలించి రోడ్డుప్రమాదాల జరగకుండా నివారణ చర్యలు తెలియజేస్తూ, వెంటనే అమలు చేయాలని ఆదేశించారు. అనంతరం ఏపీఎస్ఆర్టీసీ డ్రైవర్లతో సమావేశం నిర్వహించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా వాహనాలు నడపాలని, మద్యం తాగి డ్రైవింగ్ చేయరాదని, పోలీసువారి సూచనలు పాటించాలని, దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్క్రబ్ టైఫస్ పట్ల అప్రమత్తంగా ఉండాలి




**చీపురుపల్లి డిసెంబర్ 9 మేజర్ న్యూస్ :** స్క్రబ్ టైఫస్ పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ ఎంపిడిఓ డి అప్పలనాయుడు సూచించారు. మండలంలోని రావివలస గ్రామంలో సత్యరామ డిగ్రీ కాలేజీ ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక్య సేవా శిబిరంలో మంగళవారం ఆయన పాల్గొని స్క్రబ్ టైఫస్ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ వ్యాధి మైట్ వంటి కీటకం కుట్టడం వలన వ్యాప్తి చెందే బాక్టీరియా వలన కలుగుతుందని, అవగాహన కలిగివుండడం, జాగ్రత్తలు పాటించడం ద్వారా ఈ వ్యాధిని నిర్మూలించగలమని, వ్యాధి లక్షణాలు ఉంటే ప్రభుత్వ ఆసుపత్రిలో మాత్రమే వైద్యం పొందాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా స్క్రబ్ టైఫస్ వ్యాధి పై అవగాహన కల్పిస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సతీష్, ఎన్ ఎస్ ఎస్ పిఓ ముకుందరావు, స్వచ్ఛ భారత్ మండల కో ఆర్డినేటర్ ఎం లక్ష్మణ రావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి ఎంపీడీవో ఎస్.రామకృష్ణ




**బాడంగి, డిసెంబర్9, మేజర్ న్యూస్ :** డ్వాక్రా సంఘాల మహిళలు రాబోయే ఐదేళ్లలో స్వయం సమృద్ధితో పాటు పారిశ్రామిక రంగంలో కీలక స్థానాన్ని సంపాదించాలన్న లక్ష్యంతో ముందుకు సాగాలని ఎంపీడీవో ఎస్. రామకృష్ణ సూచించారు. బాడంగి వెలుగు మండల కార్యాలయంలో ఏపీఎమ్ ఎ. రత్నకుమార్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన 'విజన్ బిల్డింగ్' శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో రామకృష్ణ మాట్లాడుతూమహిళా సంఘాలు తీసుకున్న రుణాలను కేవలం వినియోగ అవసరాలకే కాక, ఆదాయం తెచ్చే జీవనోపాధి కార్యక్రమాలుగా మలచాలని, తద్వారా స్వయం ఉపాధి అవకాశాలను విస్తరించుకోవాలని పిలుపునిచ్చారు. పారిశ్రామిక రంగంలో ఎదగడానికి నైపుణ్యాలు, ధైర్యం, దూరదృష్టి అత్యవసరమని, తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించడం ద్వారా పెద్ద లక్ష్యాలను సాధించవచ్చని పేర్కొన్నారు. అనంతరం లింగ సమానత్వంపై జెండర్ ప్రతిజ్ఞ చేయించి, అవగాహన ర్యాలీని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎమ్ ఎ. రత్నకుమార్, సీసీలు వెంకటేష్, సింహాచలం, ప్రసాద్, బాలకృష్ణ, వీవోఏలు మరియు అన్ని గ్రామ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఈపిఎఫ్ పింఛను రూ.9 వేలు ఇవ్వాలి



**నెల్లిమర్ల, డిసెంబరు 9, మేజర్ న్యూస్ :** ఈపిఎఫ్ కనీస పింఛను రూ.9వేలు ఇవ్వాలని ఈపిఎఫ్ సాధన సంఘం నాయకులయ మొయిద పాపారావు, కిల్లంపల్లి రామారావు డిమాండ్ చేశారు. నెల్లిమర్ల నగర పంచాయతీ జరజాపుపేటలో గాంధీ విగ్రహానికి మంగళవారం వినతి పత్రం అందించి నిరసన తెలియజేశారు. ఈపిఎఫ్ కనీస పింఛను కోసం 11 ఏళ్లుగా వృద్ధ కార్మికులు పోరాడుతున్నా మోదీ ప్రభుత్వానికి కనికరం కలగలేదని అన్నారు. తక్షణమే ఈపిఎఫ్ పింఛను పెంచాలని కోరారు. కార్యక్రమంలో కనకల పద్మనాభం పాల్గొన్నారు.

# వైద్య కళాశాలల ప్రైవేటీకరణ అడ్డుకుంటాం

**- ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి -**

**ఉద్యోగుల బకాయిలు చెల్లించండి : వైసీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్**



**నరసన్నపేట, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై వైఎస్సార్‌సీపీ పోరు ఉధృతం ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం చేయడాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్సార్‌సీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ ఉద్యమం తుది దశకు చేరుకుంది. ఈ పోరాటంలో భాగంగా, శ్రీకాకుళం జిల్లాలోని నరసన్నపేట నియోజకవర్గం నుంచి ఏకంగా 59,000 సంతకాలను సేకరించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. జిల్లా పార్టీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, జిల్లా పరిశీలకుడు కుంబా రవిబాబు నేతృత్వంలో మంగళవారం నరసన్నపేట, ఆమదాల వలస, శ్రీకాకుళం నియోజకవర్గాల్లో పెద్ద ఎత్తున సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. సంతకాలు సేకరించిన కాగితాలను భద్రపరిచే ఈ సందర్భంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా కృష్ణదాస్ మాట్లాడుతూ. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేస్తూ, ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి రైతును ఆదుకోవాలని, అలాగే 'సూపర్ సిక్స్' హామీలు, ఉద్యోగుల బకాయిలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సేకరించిన సంతకాల పత్రాలను జిల్లా కేంద్రాల నుండి పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపించే కార్యక్రమాన్ని 15వ తేదీన పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి చేపట్టాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయం నుండి జరగబోయే కార్యక్రమాలను జయప్రదం చేయాలని కృష్ణదాస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం, పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో ఈ కోటి సంతకాల పత్రాలను ఈ నెల 17వ తేదీన సాయంత్రం 4 గంటలకు గవర్నర్ కు అందజేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే వై. ఎస్. భారతి రెడ్డి జన్మదిన సందర్భంగా పార్టీ కార్యాలయంలో మహిళా నాయకుల ఆధ్వర్యంలో కేకును కట్ చేశారు.

# ప్రసిద్ధ లివిరి రాధా గోపినాద్ దేవాలయం లో చోరీ

**- పాలకొండ డియస్పి రాంబాబు ఆధ్వర్యంలో దర్యాప్తు**



**కొత్తూరు, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** మన్యం జిల్లా భామిని మండలం లివిరి గ్రామంలో ప్రసిద్ధ రాధా గోపినాద్ స్వామి దేవాలయం లో మంగళవారం వేకువజామున చోరీ జరిగింది. ఈ చోరీ లో 56 తులాల వెండి ఆభరణాలు, అరతులం బంగారం,15 వేల రూపాయల నగదు దొంగలు తీసుకొని వెళ్లినట్లు గుర్తించారు. ఎప్పటివలె ఆలయ పూజారి వేకువ జామున నాలుగున్నర సమయంలో ఆలయం తెరవడానికి వెళ్లిన ప్రధాన అర్చకులు గోపినాథ్ చౌదరి వెళ్లేసరికి ఆలయ తలుపులు బద్దలు గొట్టి ఉండడం, ఆలయం లోని వస్తువులు చిందర వందర గా ఉండడం చూసి భయంతో ఈవిషయాన్ని గ్రామస్తులకు తెలియజేసిన వెంటనే బత్తిలి పోలీసులకు పిర్యాదు చేశారు. సమాచారం తెలుసుకొన్న వెంటనే యస్ ఐ అప్పారావు సంఘటనా స్థలానికి చేరుకోని పరిస్థితి ని సమీక్షించిన వెంటనే పాలకొండ డియస్పి రాంబాబుసంఘటన సమసచారం తెలియ జేశారు. సమాచారం అందిన వెంటనే క్లూస్ టీం తో డియస్పి రాంబాబు లివిరి చేరుకోని తనికీలు నిర్వహించారు. ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన రాధా గోపినాద్ ఆలయయాన్ని పర్లాకిమిడి గజపతి రాజులు నిర్మించారు. ఒడిశా ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో నిర్మించిన ఆలయానికి రెండు రాష్ట్రాలనుండి భక్తులు స్వామి వారిని దర్శించు కొని మొక్కులు తీర్చు కొంటారు.

# కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుపై విమర్శలు అర్థరహితం

**- రాష్ట్ర కళింగ కోమటి కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు**

**- కేంద్ర మంత్రిగా ఎదుగుదలను చూడలేక విమర్శ**

**కోటబొమ్మాళి, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** కేంద్ర పౌర విమానియాన మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పై విమర్శలు అర్థరహితమని రాష్ట్ర కళింగ కోమటి కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు అన్నారు. ఆయన స్థానిక ఎన్టీఆర్ భవన్లో విలేకరులతో మాట్లాడుతూ భారత్ పౌర విమానయాన రంగంలో గుత్తాధిపత్యానికి కేంద్ర విధానాలే కారణమనే విమర్శలు అర్థరహితమని అన్నారు. గత నెల ఒకటో తేదీన ఫ్లైట్ డ్యూటీ టైం లిమిటేషన్ నిబంధనలను అన్ని సంస్థల యాజమాన్యాలకు అమలు చేశారని, కానీ ఇండిగో సంస్థ యాజమాన్యం ఆ నిబంధనలను



బేకాతరు చేస్తూ, యాజమాన్యం గందరగోళం చేయడంతో ప్రయాణికులు ఇబ్బందులు గురయ్యారని, ఇది నిర్వహణ వ్యవస్థలో తలెత్తిన లోపం కారణంగానే సమస్యకు దారితీసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అంతేకాకుండా కొత్త నిబంధనలు మేరకు అదనపు సిబ్బంది నియమించుకోవడంలో ఇండిగో పూర్తిగా విఫలమైందని, వీటిపై వైసీపీ నాయకులు విమర్శించడం అర్థరహితమని గోవిందరాజులు అన్నారు. అతి పిన్న వయసులోనే ఓటమి ఎరగని నాయకుడిగా, కేంద్ర మంత్రిగా ప్రధాని మోడీ ఆశయలకు అనుగుణంగా సేవలను అందిస్తూ విమానయాన రంగాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న రామ్మోహన్ నాయుడు ఎదుగుదలను చూడలేక కొందరు వైసీపీ నాయకులు కించపరచి, ఒక యువ నాయకుడు పై వైసిపి నాయకులు . విమర్శనాస్త్రాలు . సంధిస్తున్నారని, ఇది వారికి తగదని హితవు పలికారు. శ్రీకాకుళం జిల్లా ప్రతిష్టను అంతర్జాతీయంగా . ఇనుమడింపజేస్తున్న . ఆయనను దేశ ప్రధాని మోడీ, అమిత్ షా వంటి . నాయకులు మెచ్చుకోవడం ఆయన పనితీరుకు నిదర్శనమని అన్నారు. కొందరు నాయకులు అయితే కింజరాపు కుటుంబాన్ని విమర్శించడమే లక్ష్యంగా పెట్టుకున్నారని, తద్వారా జిల్లా పేరు, ప్రతిష్టను దిగజారుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటుగా కర్రి అప్పారావు, ఎస్. రాంకుమార్, కోరాడ గోవిందరావు, జామి వెంకటరావు బోయిన వెంకటరమణ తదితరులు ఉన్నారు.




# ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత

**: మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు**



**పలాస, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ లో గల పురపాలక సంఘ ప్రజల ఆరోగ్యానికి తాము అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని మున్సిపల్ కమిషనర్ ఇత్తడి శ్రీనివాసులు తెలిపారు.పురపాలక సంఘ పరిధి 17 వ వార్డు లో గల పలు వీధుల్లో వార్డ్ కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్ తో కలిసి పారిశుధ్య నిర్వహణపై పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శానిటేషన్ విషయంలో తాము ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని అందుకు ప్రజలు కూడా తమకు సహకరించాలని కోరారు. రోడ్లపై గాని, ఖాళీ ప్రదేశాలలో గాని తమ వ్యర్థాలను వేయకుండా వీధులలోకి వచ్చే తమ పారిశుధ్య సిబ్బందికి అందించాలని కోరారు. ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని కమిషనర్ శ్రీనివాసులు స్పష్టం చేసారు. ఈయన వెంట డిఈ కనకరాజు, పిన్నింటి. కాళి, తాళాసు. కాంతారావు, వూన. గోవిందు, హరీష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ ను నిర్మిద్దాం

**- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**

**- ఔషధ నియంత్రణ కార్యాలయాన్ని ప్రారంభించిన**

**: శాసన సభ్యులు గొండు శంకర్**



**శ్రీకాకుళం, డిశంబరు 9, మేజర్‌న్యూస్:** ఆరోగ్యాంధ్రప్రదేశ్ ను నిర్మిద్దామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. రాష్ట్రంలో ఔషధ నియంత్రణ పరిపాలన కార్యాలయాలను ఆయన వర్చువల్‌గా ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 11 కోట్ల రూపాయలతో 11 ఔషధ నియంత్రణ పరిపాలన సహాయ సంచాలకులు కార్యాలయాల భవనాలు నిర్మించి ప్రారంభించినట్లు వెల్లడించారు. ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ ను నిర్మించేందుకు అందరూ కలిసికట్టుగా పని చేయాలన్నారు. సర్వజన ఆసుపత్రి ఆవరణలో 92.22 లక్షల రూపాయలతో నిర్మించిన ఔషధ నియంత్రణ పరిపాలన కార్యాలయం, సహాయ సంచాలకులు కార్యాలయాలను స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఎన్నో పనులు చేపట్టడమైనదన్నారు. డ్రగ్స్ కంట్రోల్ కీలకమైనదన్నారు. గతంలో అద్దె భవనాల్లో ఔషధ నియంత్రణ కార్యాలయంలో ఉండదన్నారు. ఔషధ నియంత్రణ జిల్లా అధికారి చంద్రరావు మాట్లాడుతూ నూతన భవనం పూర్తి స్థాయిలో వినియోగంలోకి రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 11 భవనాలు వినియోగంలోకి వచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఆర్ వంశధార ఛైర్మన్ అరవల రవీంద్ర బాబు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అప్పలనాయుడు, జిజిహెచ్ సూపరింటెండెంట్ ప్రసన్న కుమార్, ఎపిఎంఐసిడిఎస్ ఇఇ శిమ్మన్న, ఔషధ నియంత్రణ అధికారి ఎన్. యుగంధర్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్ర విశ్వవిద్యాలయంలో జన్ -జడ్ పోస్టాఫీసు ప్రారంభం

**విశాఖఎడ్యుకేషన్, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వ విద్యాలయం ప్రాంగణంలో అత్యాధునిక జన్ – జడ్ థీమ్డ్ మొదటి పోస్టాఫీసు మంగళవారం ప్రారంభించబడింది, ఇది విద్యార్థులు, పరిశోధకులు, క్యాంపస్ కమ్యూనిటీకి ఆధునిక పోస్టల్ సౌకర్యాలను చేరువ చేయడంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఇది ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటి జన్ – జడ్ పోస్ట్ ఆఫీస్ ని ఎ యూ వైస్



ఛాన్సెలర్ ప్రొఫెసర్ జి పి రాజశేఖర్ అన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి. పి. రాజశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి విశాఖపట్నం రీజియన్ గౌరవనీయులైన పోస్ట్ మాస్టర్ జనరల్ వి. ఎస్. జయశంకర్ హాజరయ్యారు. యువతరం యొక్క అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడానికి రూపొందించబడిన ఈ సౌకర్యాన్ని ఆవిష్కరించారు. జెన్–జెడ్ పోస్ట్ ఆఫీస్ ఆధునిక సాంకేతికతను సాంప్రదాయ పోస్టల్ సేవలతో అనుసంధానిస్తుంది, డిజిటల్–స్నేహపూర్వక




కౌంటర్లు, వేగవంతమైన పార్శిల్ సేవలు, విద్యార్థి–కేంద్రీకృత పరిష్కారాలు మరియు మెరుగైన కస్టమర్ అనుభవ లక్షణాలను అందిస్తుంది. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ, ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటి జనరల్–జెడ్ పిఓ ఉండటం పట్ల తన గర్వం ఆనందాన్ని వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయంలో డిజిటల్–రెడీ పోస్టల్ సేవలను ప్రారంభించడం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. థీసిస్, ప్రాజెక్టులు సిద్ధం చేసే విద్యార్థులకు మరియు కెరీర్ అభివృద్ధి కోసం మేధోమథనం చేయడానికి ఇది ఒక వరం అని ఆయన పేర్కొన్నారు. విశాఖపట్నం ప్రాంతం పోస్ట్ మాస్టర్ జనరల్ వి.ఎస్. జయశంకర్, ఇండియా పోస్ట్ యొక్క ఆవిష్కరణ ప్రాప్యత పట్ల నిబద్ధతను నొక్కిచెప్పారు. విద్యార్థులందరూ ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కొత్త సౌకర్యం వేలాది మంది విద్యార్థులు సిబ్బందికి సేవలందించగలదని, క్యాంపస్‌లో కమ్యూనికేషన్ మరియు లాజిస్టిక్స్‌కు శక్తివంతమైన కేంద్రంగా మారుతుందని భావిస్తున్నారు.

## చెత్త నుండి-సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించిన జడ్పీ సీఈవో



**పద్మనాభం, డిసెంబర్ 09, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలంలో విలాస్ ఖాన్ పాలెం గ్రామంలో ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి పి నారాయణమూర్తి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల నిర్వహణ పనులను క్షుణ?ంగా పరిశీలించారు. అనంతరం గ్రామ సచివాలయ అధికారులతో మాట్లాడుతూ ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్త ను సేకరించాలని, గ్రామంలో ఉన్న మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. మరి ముఖ్యంగా గ్రామంలో మంచినీటి సమస్య రాకుండా తగు జాగ్రత్తలు పాటించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో వి నగేష్, గ్రామ సచివాలయ సిబ్బంది, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అనధికార నిర్మాణ భవనాలు తొలగింపు

**విశాఖపట్నం, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు నగరంలో ఆగస్టు 31, 2025 తర్వాత నిర్మించిన అనధికార భవన నిర్మాణాలను తొలగించడం జరుగుతుందని జీవీఎంసీ ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఎ. ప్రభాకర్ రావు మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. నగరంలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన బిపిఎస్ పథకంలో నమోదు కొరకై పలు భవన నిర్మాణ దారులు నూతనంగా భవనాలను, అదనపు అంతస్తులను అనధికారంగా నిర్మాణం జరుపుతున్నారని




అటువంటి వాటిని గుర్తించి పట్టణ ప్రణాళిక విభాగం నిరంతరం నిఘా ఏర్పాటు చేసి అనధికారంగా నిర్మిస్తున్న భవనాలను కూల్చివేయడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 8, 9 తేదీలలో పలు జోన్ ల యందు సంబంధిత జోనల్ కమిషనర్లు, సహాయ ప్రణాళిక అధికారులు, పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బంది, సచివాలయం సిబ్బంది ఆధ్వర్యంలో పలు అనధికార భవనాలను తొలగించడం జరిగిందని



తెలిపారు. 2 వ జోన్ లో 5, 6 వార్డుల పరిధిలో చినగదిలి, పీఎం పాలెం తదితర ప్రాంతాలలో 3 నిర్మాణాలు, 3వ జోన్ లో 22, 25 వార్డులలో శివాజీ పాలెం సీతమ్మధార తదితర ప్రాంతాలలో 2 నిర్మాణాలు, 4వ జోన్ లో 28, 37 వార్డుల పరిధిలోని అల్లిపురం, మహారాణిపేట తదితర ప్రాంతాలలో 3 నిర్మాణాలు, 5వ జోన్ లో 42, 49 వార్డులలో దొండపర్తి పరిసర ప్రాంతాలలో 4 నిర్మాణాలు, 6వ జోన్ 70, 88 వార్డుల పరిధిలోని గాజువాక, జగ్గరాజుపేట ప్రాంతాలలో 3 నిర్మాణాలు, 8వ జోన్ 57వ వార్డు బుచ్చిరాజుపాలెం లో 1 నిర్మాణంతో కలిపి మొత్తం 16 అనధికార నిర్మాణాలను గత రెండు రోజుల నుండి తొలగించడం జరిగిందని తెలిపారు. తేదీ ఆగస్టు 31, 2025 తర్వాత నిర్మించిన అనధికార భవన నిర్మాణాలు ప్రస్తుతం అనధికారికంగా జరుగుతున్న నిర్మాణాలకు బిపిఎస్ పథకం వర్తించదని , కావున అనధికారకంగా అక్రమ భవన నిర్మాణాలు, అదనపు అంతస్తుల నిర్మాణాలకు భవన నిర్మాణదారులు, బహుళ అంతస్తుల నిర్మాణదారులు పాల్పడరాదని ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి హెచ్చరించారు. ప్రభుత్వం కల్పించిన ఎల్ ఆర్ ఎస్ , బిపిఎస్ పథకాల సదవకాశాన్ని సద్వినియోగపరుచుకునేందుకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయం టౌన్ ప్లానింగ్ విభాగం ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసిందని హెల్ప్ డెస్క్ ఫోన్ నెంబర్లు 9154282649, 9154282654 లకు ఫోన్ చేయడం గాని లేదా గుర్తింపు పొందిన లైసెన్స్ టెక్నికల్ పర్సన్ ద్వారా 2025 ఆగస్టు 31వ తేదీ లోపల నిర్మించిన అనధికార భవనాల కట్టడాలను క్రమబట్టించుకునేందుకు భవన యజమానులు ముందుకు రావాలని ఆయన తెలిపారు.

## ఔషధ నియంత్రణ కార్యాలయ నూతన భవనం ప్రారంభం

**– ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ – హాజరైన ఎమ్మెల్యే వెలగపూడి రామకృష బాబు**



**ఆరిలోవ, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** సంపూర ఆరోగ్యం ఉంటేనే మనవాళకి ఆర్థిక అభివృద్ధి సాధించడానికి వీలు పడుతుందని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్రంలో 11 ప్రాంతాల్లో ఔషధ నియంత్రణ కార్యాలయ నూతన భవనాలను 11 కోట్ల రూపాయలు వ్యయంతో నిర్మాణం జరిపామన్నారు. ఓపెన్ టెలికానారేన్స్ ద్వారా సత్య కుమార్ యాదవ్, తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామక ృష? బాబు స్వయంగా హాజరై విమ్స్ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మించిన ఔషధ నియంత్రణ సంయుక్త సంచాలకుల కార్యాలయాన్ని ప్రారంభించారు. మంత్రి టెలి కానారేన్స్ లో మాట్లాడుతూ... రాష్ట్రంలో శ్రీకాకుళం, విశాఖపట్నం, చిత్తూరు, నరసరావుపేట, ఒంగోలు, నెల్లూరు, తిరపతి, కర్నూలు, అనంతపురం, మదనపల్లి, పల్నాడు, కావలి ప్రాంతాల్లో ఒకేసారి ఈ భవనాలను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. గతంలో అద్దె భవనంలో ఈ కార్యాలయాల్లో ఉండడం వలన నెలకు 15 లక్షల రూపాయలు అద్దె చెల్లించవలసి వచ్చేదన్నారు. ఔషధ మందులు 16,500 శాంపిలు నెలకు పరీక్షించవలసి ఉండగా కేవలం 4000 శాంపులు మాత్రమే పరీక్షించడం జరుగుతుందన్నారు.దీనికి కారణం సరైన వసతి, సిబ్బంది కొరతని మంత్రి తెలిపారు. ఇప్పుడు ఈ నూతన విశాల భవనాల వలన మరో మూడు వేలు శాంపిల్ లు అదనంగా పరీక్షించడానికి వీలు పడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఖాళీగా ఉన్న పోస్ట్ లు భర్తీలు పూర్తి చేస్తే నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోగలమన్నారు. కేంద్ర ప్రభుత్వం 20 వేల జనరిక్ ఔషధ దుకాణాలు ఏర్పాటు చేయగా, దీని ద్వారా 30 నుండి 70 శాతం తక్కువ ధరకు రొగులు జనరిక్ మందులు కొని 40 కోట్ల రూపాయల ఆదా చేసుకుంటున్నారని తెలిపారు. ఎమ్మెల్యే వెలగపూడి రామక ృష?బాబు రిబ్బన్ కట్ చేసి నూతన భవనాన్ని ప్రారంభించగా, ఔషధ నియంత్రణ మండలి విశాఖ డిప్యూటీ డైరెక్టర్ కే రజిత, అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్ విజయ్ కుమార్ కార్యాలయం లోపల జ్యోతి ప్రజ్వలన చేసి పూజలు జరిపారు. డైరెక్టర్ ఎం పాండురంగారావు మంగళగిరిలో మంత్రి కుమార్ యాదవ్ తో పాటు టెలి కానారేన్స్ లో పాల్గొని తన సందేశాన్ని వినిపించారు.

## గీతంలో దక్షిణాది రాష్ట్రాల టి.టి పోటీలు ప్రారంభం



**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఎఐయు) ఆధ్వర్యంలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా దక్షిణ మండల (సౌత్ జోన్) అంతర్ విశ్వవిద్యాలయాల మహిళల టేబుల్‌టెన్నిస్(టి.టి) పోటీలు మంగళవారం ప్రారంభం అయ్యాయి. మహిళల విభాగంలో నిర్వహిస్తున్న ఈ సౌత్ జోన్ టిటి పోటీలకు దక్షిణ భారత దేశంలోని 84 విశ్వవిద్యాలయాల నుంచి 400 మంది టిటి క్రీడాకారిణులు పాల్గొన్నారు. గీతం కేంపస్ ల్కెఫ్ అసోసియేట్ డీన్ అరుణ్‌కార్తీక్, గీతం సెక్యూరిటి విభాగం అధిపతి కె.మధు, సీనియర్ అధికారి హేమంత్‌బగ్గా, గీతం క్రీడా విభాగం డిప్యూటీ డ్కెరక్టర్ ఎన్. శ్రీనివాస్, గీతం క్రీడా విభాగం సీనియర్ మేనేజర్ కె.తపశ్వి హజరై క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. పోటీలలో కర్ణాటక నుంచి 28 జట్లు, తమిళనాడు నుంచి 22 జట్లు, ఆంధ్రప్రదేశ్ నుంచి 18 జట్లు, తెలంగాణా మరియు కేరళ నుంచి 7 జట్లు చొప్పున, పాండిచ్చేరి నుంచి 2 జట్లు పాల్గొన్నాయి. ఈ నెల 11వ తేదీ వరకు నాకౌట్ పద్ధతిలో జరిగే పోటీలలో విజేతలను తెలంగాణా లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగే ఫైనల్ పోటీలకు ఎంపిక చేస్తారు. విశాఖ పట్నం టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ సాంకేతిక సహకారంతో ఎఐయు నిబంధనలకు అనుగుణంగా పోటీలను నిర్వహిస్తున్నారు.

**జేఎన్‌టియు జట్టుపై గీతం జట్టు విజయం:** మొదటి రోజు జరిగిన పోటీలలో ఆతిథ్య గీతం మహిళా జట్టు జేఎన్‌టియు జట్టుపై 3–0 విజయం సాధించింది. అలాగే మరో 15 జట్లు 3–0 స్కోరుతో విజయం సాధించాయి. గీతం క్రీడాకారిణిలు పి.హసిని, మోహిత గాయత్రి, అనన్య పాండే, బి.హసిని అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. జట్టు కోచ్‌గా దినేష్ కుమార్ వ్యవహరించారు. కాగా కర్ణాటక కేంద్రీయ విశ్వవిద్యాలయం మరియు అన్నామల్కె విశ్వవిద్యాలయం మధ్య, విజ్ఞాన విశ్వవిద్యాలయం ఎమెట్ విశ్వవిద్యాలయం మధ్య జరిగిన పోటీలు ఏ విధమైన ఫలితం తేలకుండా 0–0 తో ముగిసాయి.




## దొంగతనం జరిగిన ఆలయం ఏరియాలో తీవ్రంగా గాలింపు

**- ప్రత్యేక బృందంతో దొంగల కోసం వేట**

**- సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర రావు, సబ్ ఇన్స్పెక్టర్ సుధాకర్**



**అచ్చుతాపురం, డీసంబర్ 9, మేజర్‌న్యూస్:** మండలంలో చోడపల్లి గ్రామంలో వెలిసియున్న చోడమాంబికా అమ్మవారి ఆలయంలో ఆదివారం రాత్రి బుట్టి తల్లిని వ్యక్తులు చోరీ చేశారు ఈ చోరీలో అమ్మవారు సంబంధించి కొన్ని వస్తువులు కనిపించడం లేదని ఆలయ కమిటీ చైర్మన్ వి, సన్యాసినాయుడు క్యాష్ యార్ జి. అప్పలరాజు ఫిర్యాదు చేశారు ఈ ఫిర్యాదులో అమ్మవారి చేతిలో ఉన్న రెండు కేజీలు వెండి కత్తి పది పట్టుచీరలో చోరీకి గురయ్యాని కంప్లీట్ లో రాశారని స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర రావు సబ్ ఇన్స్పెక్టర్ సుధాకర్ తెలిపారు అలాగే ఈ విషయంపై మంగళవారం సాయంత్రం కూడా తమ సిబ్బందితో వచ్చి మూడు ఆవరణ చుట్టూ సందర్శించారు అక్కడ ఉన్న వారిని అడిగి తెలుసుకున్నారు ఈ కేసును అతి త్వరలోనే సేదిస్తామని తెలిపారు

## అక్రమంగా తరలిస్తున్న మట్టిని ఆపండి

**- ప్రభుత్వ ఆస్తులును కాపాడండి రోడ్డు తవ్వుతున్న మట్టిని ఓ ప్రైవేట్ సైటు కప్పడానికి 70 లక్షల డీల్ చేసుకున్నట్లు**

**- స్థానిక ప్రజల ఆవేదన**



**అచ్చుతాపురం, డీసంబర్ 9, మేజర్‌న్యూస్:** అనకాపల్లి అచ్చుతాపురం రోడ్డు నిర్మాణంలో భాగంగా తీస్తున్న మట్టిని ప్రైవేట్ వ్యక్తులతో కాంట్రాక్టర్లు కుమ్మక్కై లక్షల్లో అమ్మకం జరుగుతుందని ప్రజల ఆవేదన చెందుతున్నారు. కాంట్రాక్టర్లు ఈ విధంగా అమ్మకాలు జరుపుకోని మా నాయకులకు చెడ్డపేరు తీసుకురావద్దు.. కూటమి నాయకులు ఈ మట్టి తోలక లు పై ప్రభుత్వ సంపదను అక్రమంగా తింటున్న వారితో చేతులు కలిపారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టంగా తీసుకుని రోడ్డు నిర్మాణ పనులు కాంట్రాక్టర్లు ఇస్తే వారు చేసే పని తక్కువ రోడ్డు పక్కన తీస్తున్న మట్టిని మాత్రం కాంట్రాక్టర్లు లక్షల్లో ప్రైవేట్ లే ఓట్లకు మట్టి తరలించి కాజేస్తున్నారని పలువురు మాట్లాడుతున్నారు. ఇది ఎంతవరకు నిజమా అని వెళ్లి చూడగా సోమవారం ఉదయం నుండి కొండకర్ల అవవద్దకు మరియు నూతనంగా నిర్మిస్తున్న నారాయణ స్కూలు చుట్టూ కప్పడానికి తరలిస్తున్నారు. ఎంత బరితెగించి కాంట్రాక్టర్లు ప్రభుత్వ సొమ్మును దర్జాగా అమ్ముకుంటున్న సంబంధించిన అధికారులు మాత్రం చూసి చూడనట్లుగా వదిలేయడం విడ్డూరం ఇకనైనా సంబంధించిన అధికారులు కళ్ళు తెరిచి రోడ్లపై తవ్వుతున్న మట్టిని బయటకు తరలిపోకుండా చర్యలు తీసుకుంటారని ప్రజలు కోరుకుంటున్నారు. కాంట్రాక్టర్లు మట్టి అమ్మకంపై ఉన్న శ్రద్ధను రోడ్డు విస్తరణ పనులు పై చూపిస్తే ఈ సరికి రోడ్డు నిర్మాణ పనులు చకచకా సాగేవని వాహన చోదకులు అంటున్నారు. ఇలాంటి కాంట్రాక్టర్లపై అధికారులు చర్యలు తీసుకొని ఆక్రమ తోలకాలను అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# బిసిటీ స్కూల్ లో అదృశ్యమైన 6 గురు విద్యార్థులు

**అనకాపల్లి ప్రతినిధి డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా, రాంబిల్లి మండలం లో బిసిటీ స్కూల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు మంగళవారం మధ్యాహ్నం నుండి కనిపించడం లేదని పాఠశాల ప్రిన్సిపాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు . రాంబిల్లి మండలం వెంకటాపురం వద్దనున్న బీసీటీ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు డి జస్వంత్, ఎం హిమతేజ, ఎస్ భరత్, బి లక్ష్మణరావు, పి వరుణ్, యు రాజారావు గా కనిపించని విద్యార్థులుగా గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేయగారాంబిల్లి సి.ఐ నరసింగరావు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జిల్లా ఎస్పీ తు షీర్ సిన్హా సూచనలతో ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి విద్యార్థుల రాజుకి తెలుసుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. విద్యార్థుల ఆచూకీ తెలిసినట్లయితే సమీపంలో ఉన్న పోలీస్ స్టేషన్కు గాని రాంబిల్లి పోలీస్ స్టేషన్కు గాని తెలియపరచారని ప్రజలను పోలీసులు కోరుతున్నారు. పొలసులు తెలిపారు.




# శంకుస్థాపన చేశారు... పనులు మరిచారు

**- తీరని ప్రయాణికుల కష్టాలు - ఎన్నాళ్లు ఈ అవస్థలంటూ రెండు జిల్లాల ప్రజలు ఆవేదన**

**దేవరాపల్లి, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** కృష్ణారాయుడు పేట జంక్షన్ వద్ద జీవీఎంసీ కాలువపై కుంగిన వంతెన పనులు పునర్నిర్మాణానికి శంకుస్థాపన చేసి నేటికీ 15 రోజులు గడుస్తున్న పనులు ప్రారంభం కాకపోవడం పట్ల అటు ప్రజలు, ఇటు ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. దేవరాపల్లి - కొత్తవలస రోడ్డులో జీవీఎంసీ కాలువపై కుంగిపోయిన కల్వర్టు పునర్నిర్మాణానికి జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి గత నెల 25న శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. ప్రయాణికుల ఇబ్బందుల దృష్ట్యా జీవీఎంసీ నిధులు రూ. 95 లక్షలు విడుదల చేసింది. ఈ కార్యక్రమంలో భాగంగా నెల రోజులలోగా కల్వర్టు పనులు పూర్తి చేస్తామని ప్రజా ప్రతినిధులు ప్రకటించిన నేటికీ పనులు ప్రారంభం కాలేదు. ఈ మార్గంలో ఆర్టీసీ బస్సులతో పాటు ఇతర వాహనాలు రాకపోకలు నిలిచిపోవడంతో రెండు జిల్లాల ప్రజలు, ప్రయాణికులు చాలా ఇక్కట్లకు గురవుతున్నారు. నెలలు తరబడిన సమస్య పరిష్కారం కాకపోవడం శోచనీయమని పలువురు అంటున్నారు. త్వరితగతిన పనులు చేపడతామని చెప్పిన పాలకులు సంబంధిత కాంట్రాక్టర్ తో ఎందుకు పనులు ప్రారంభించ



లేకపోతున్నారో అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రధాన రహదారైన దేవరాపల్లి- కొత్తవలస రోడ్డు పరిస్థితి ఇలా ఉంటే, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల పరిస్థితి ఏంటని స్థానికులు నిలదీస్తున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, జీవీఎంసీ అధికారులు స్పందించి కల్వర్టు నిర్మాణ పనులు తక్షణమే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని, ఈ రోడ్డులో రవాణా సౌకర్యం కల్పించాలని రెండు జిల్లాల ప్రజలు కోరుతున్నారు.

# దళారులు చేతికే ధాన్యం

**- అమ్మకాల్లో దిక్కుతోచని స్థితిలో రైతులు - రైతు సేవా కేంద్రాల్లో జరగని న్యాయం - ప్రకటనలకే పరిమితమైన ప్రభుత్వ సహకారం**



దేవరాపల్లి, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్: ఆరుగాలం శ్రమించి పంట పండించిన రైతులకు ధాన్యం అమ్మకాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రతి గింజకు కనీస మద్దతు ధర ఇచ్చి రైతు సేవా కేంద్రాల్లో కొనుగోలు చేస్తామని ప్రభుత్వం చెబుతున్న మాటలు కేవలం ప్రకటనలకు మాత్రమే పరిమితమయ్యాయి. రైతు సేవా కేంద్రాల్లో సరైన న్యాయం జరగడంలేదని రైతులు చెబుతున్నారు. ఇక గత్యంతరం లేక దళారులు చేతిలోనే పండించిన ధాన్యాన్ని పోస్తున్నారు. ఓవైపు నెలరోజులుగా వాతావరణం కూడా భయపెట్టడంతో ధర తక్కువైన దళారుల వెంటనే సొమ్ము చెల్లిస్తున్నారని నమ్మకంతో రైతులు అటువైపు ఆశ చూపుతున్నారు. ఒక్క దేవరాపల్లి మండలంలోని రైతులు పరిస్థితి కాదు మాడుగుల నియోజకవర్గంలో రైతులు తీవ్ర ఆవేదనలో ఉన్నారు.

### - నామమాత్రంగానే ధాన్యం కొనుగోళ్లు

దేవరాపల్లి మండలంలో 4288 హెక్టార్లు, చీడికాడ మండలంలో 3642 హెక్టార్లు సాగు చేశారు. కె. కోటపాడు మండలంలో 2900 హెక్టార్లు, మాడుగుల మండలంలో 5540 హెక్టార్లలో ఖరీఫ్ వరి పంట సాగు చేశారు. మొత్తంగా మాడుగుల నియోజకవర్గంలో16270 హెక్టార్లో ఖరీఫ్ సీజన్లో వరి పండించడం జరిగిందని అధికారులు ఘనంగా వెల్లడించారు. దాదాపు 80 శాతం వరకు వరి కోతలు పూర్తయ్యాయి. సాగిన పంటకు మొత్తంగా సుమారు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి ఉంటుంది. కానీ ఇప్పటివరకు రైతు సేవా కేంద్రాల ద్వారా కేవలం వందల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారు. ఇప్పటివరకు దేవరాపల్లి మండలంలో 200 మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేసినట్లు తెలిపారు. మిగిలిన ధాన్యం అమ్మకాలు దళారులు చేతిలోనే రైతులను పెట్టినట్టుగా అర్థమవుతుంది. ఇందులో కొంతమేర కోతలు పూర్తికాని ధాన్యాన్ని పక్కన పెడితే మిగిలిన ధాన్యం రైతులు కలాల్లో పురులు కట్టి నిల్వ పెట్టుకుని ఉన్నారు. గోను సంచులు లేక, ధాన్యం పోగులు పోసి కళలపై తార్పానులతో కప్పి ఉంచారు. ఈ పరిస్థితి దేవరాపల్లి మండలంలోని ధాన్యపు రాశులను చూస్తే అర్థమవుతుంది.

### - ప్రకటనలకే పరిమితం..

ఖరీఫ్ కోతల సమయం నుంచి రైతు సేవా కేంద్రాల ద్వారానే ధాన్యం అమ్మకాలు సాగించాలి అంటూ అధికారులు ప్రచారం ఊదరగొట్టారు. దళారులు ధాన్యం కొనుగోలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు కూడా. కానీ వాస్తవంలో అదేమీ ఎప్పటిలాగానే అమల్లోకి రాలేదు. రైతు సేవ కేంద్రం ద్వారా ధాన్యం అమ్మకాలు చేస్తే 24 గంటల్లోనే రైతు ఖాతాల్లో సొమ్ములు జమ చేస్తామని చెప్తున్నారు. అయితే ఇది పూర్తిస్థాయిలో అమలు కాకపోవడం, మరోవైపు తుఫాన్ అధిక వర్షాలు తరచూ భయపెట్టడం, పంట సాగుకు పెట్టుబడికి చేసిన అప్పులు వడ్డీల భారం తదితర కారణాలతో తక్కువ ధర వచ్చిన సరే గట్టెక్కితే సరిపోతుందనే కారణంతో రైతులు దళారుల్ని ఆశ్రయిస్తున్నట్టుగా చెబుతున్నారు.




## గరుగుబిల్లి పిఎసిఎస్‌లో నిధులు దుర్వినియోగంపై... రుణ గ్రహీతలు ఆధారాలతో హాజరు కావాలి



**గరుగుబిల్లి, డిసెంబర్ 9, మేజర్ న్యూస్ :** గరుగుబిల్లి మండల కేంద్రం లోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలో జరిగిన అవకతవకలు మరియు నిధులు దుర్వినియోగం వ్యవహారంపై రుణ గ్రహితలకు కేటాయించిన తేదీలలో విచారణకు హాజరు కావాల్సి ఉందని పార్వతిపురం మన్యం జిల్లా సహ కార శాఖ అసిస్టెంట్ రిజిస్టార్ ఆర్ రమణమూర్తి వెల్లడించారు.ప్రాథ మిక వ్యవసాయ పరపతి సంఘంలో జరిగిన అవకతవకలు మరియు నిధులు దుర్వినియోగంపై గడిచిన కొద్ది రోజుల నుంచి విచారణ చేయ డం జరుగుతుందన్నారు.ఇప్పటికే ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో రుణాలు తీసుకున్న సభ్యులు విచారణకు హాజరు కావాలని నోటీసులను అందజేయడం జరిగిందన్నారు.

## గర్భిణీలు విధిగా పౌష్టికాహారం తీసుకోవాలి

### వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్



**గరుగుబిల్లి, డిసెంబర్ 9, మేజర్ న్యూస్ :** గర్భిణీల ఆరోగ్యం పట్ల ఆశ వర్కర్లకు నిరంతర పర్యవేక్షణ ఉండా లని గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమల ప్రసాద్ వెల్లడించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు తనిఖీలు నిర్వహించడంతోపాటు వైద్య పరీక్షలు నిర్వహించా రు.అనంతరం డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ మాట్లాడుతూ గర్భిణీల ఆరోగ్య శ్రేయస్సుకై వైద్య సిబ్బంది అంకిత భావంతో వైద్యసేవలు అందించాలని పేర్కొన్నారు. అదేవిధంగా గర్భిణీల్లో రక్తహీనత, హైరిస్క్ సమస్యలు తలెత్తకుండా ఉండేలా వైద్య సిబ్బంది కృషి చేయాలని వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్ సిబ్బందికి దిశ నిర్దేశం చేశారు.మాతా శిశు సంరక్షణ కార్డుల్లో ఆరోగ్య తనిఖీలు, వైద్య పరీక్షల వివరాలు పరిశీలించి నివేదికలు హెచ్చు, తగ్గులు గుర్తించి గర్భిణీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.గర్భిణీల్లో జ్వర లక్షణాలు గుర్తిస్తే హైరిస్క్ గా పరిగణించి సత్వరమే సమాచారం ఇవ్వాల న్నారు.డీహైడ్రేషన్ కు గురికాకుండా ఎక్కువగా నీరు, ద్రవరూప ఆహారాన్ని తీసుకోవాలని గర్భిణీలకు సూచించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రస వాలు జరిగేలా వైద్య సిబ్బంది చర్య లు చేపట్టాలని డాక్టర్ తిరుమల ప్రసాద్ పేర్కొన్నారు.గర్భిణీలు రక్తహీనత, హైరిస్క్ సమస్యలకు గురికాకుండా వైద్య సిబ్బంది కృషి చేయాలన్నారు.ఈకార్యక్రమం లో పి హెచ్ ఎన్ ఎన్ జగదీశ్వరి, హెల్త్ విజిటర్ చింతాడ ఉదయకుమారి, ల్యాబ్ టెక్నీషియన్ పొన్నగంటి శ్రీనువాసరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సురక్షిత ప్రసవమే లక్ష్యం

### – జిల్లా ఎన్‌సిడి డాక్టర్ తెర్లి జగన్మోహనరావు



**గరుగుబిల్లి, డిసెంబర్ 9, మేజర్ న్యూస్ :** గర్భిణీల సంపూర్ణ ఆరోగ్యమే ధ్యేయంగా ప్రతీ నెలా నిర్వహిస్తున్న పిఎంఎస్ఎమ్ఎ కార్యక్రమం ద్వారా సురక్షిత ప్రసవమే లక్ష్యంగా గర్భిణీల కు మెరుగైన వైద్య సేవలు అందజే యాలని జిల్లా ఎన్.సి.డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ తెర్లి జగన్మోహనరావు పేర్కొన్నారు.కె.ఆర్.బిపురం, కొమ రాడ పి.హెచ్.సీ ల్లో పిఎంఎస్ఎంఎ కార్యక్రమాన్ని మంగళవారం ఆకస్మి కంగా తనిఖీ చేశారు.మాతా,శిశు సంరక్షణ కార్డుల్లో ఆరోగ్య తనిఖీలు, పరీక్షల వివరాలు,నివేదికలు క్షుణ్ణం గా పరిశీలించారు.గర్భిణీల ఆరోగ్య స్తితి, మెరుగు ప్రతీ నెలా ఏమేరకు ఉంటుందో గమనించి కాన్పు తేదీలు, ప్రస్తుత ఆరోగ్య స్తితి,క్షేత్ర స్థాయిలో, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై గర్భిణీలను అడిగి తెలుసు కున్నారు.ముఖ్యంగా గిరిశిఖర, మారుమూల నివాసిత గర్భిణీలకు వైద్య సేవలు అందజేయడంలో జాప్యం లేకుండా ప్రత్యేక శ్రద్ధ వహిం చాలని సిబ్బందిని ఆదేశించారు. గర్భిణీ నమోదు మొదలు ప్రసవానం తరం వరకు పూర్తిస్థాయిలో వైద్య పరీక్షలు,పర్యవేక్షణ తప్పనిసరి అని తెలిపారు.ఎంసిపి కార్డు నమోదుపై ఆరా తీసి సూచనలు చేశారు. ప్రతీ గర్భిణీ యొక్క హిమోగ్లోబిన్, బరువు సాదారణ స్థితిలో ఉండేలా మరియు ఐరన్ మాత్రలు, పౌష్టికాహా రం సక్రమంగా తీసుకునేలా పర్యవే క్షణ ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో వైద్యా ధికారులు డా శామ్యూల్ , డా జి. దేవేంద్ర, ఆరోగ్య పర్యవేక్షకులు బంగారుబాబు,కృష్ణ శారద పాల్గొన్నారు.

## ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం

### – ప్రతి గ్రామానికి రహదారి సౌకర్యం కల్పిస్తాం – పూర్తిస్థాయి మౌలిక వసతులు కల్పిస్తాం



**సీతానగరం డిసెంబర్ 9 మేజర్ న్యూస్ :** ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని పార్వతిపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. సీతానగరం మండలం బూర్జ పంచాయతీలో బూర్జ, కృష్ణరాయపురం, అంకలం గ్రామాలకు వెళ్లే రహదారి నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ముందుగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేను టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు ఈ గ్రామంలో పర్యటించిన సందర్భంగా రహదారి నిర్మాణానికి ఇచ్చిన హామీ మేరకు ఇప్పుడు రహదారిని నిర్మించడం జరుగుతుందన్నారు. బూర్జ నుంచి పెదఅంకలం వరకు 50 లక్షల రూపాయలతో ఈ రోడ్డు నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ పనులు మంగళవారం నుంచి జరుగుతాయని అన్నారు. గ్రామానికి సంబంధించి ప్రధాన సమస్య తాగునీటి సమస్యని, ఈ ప్రతిపాదనలు కూడా ఇటీవల ప్రభుత్వానికి పంపించడం జరిగిందని, త్వరలోనే తాగునీటి సమస్య కూడా పరిష్కరించడం జరుగుతుందని, ఈ పనులను ఆర్.బ్ల్యూ.ఎస్ ద్వారా నిర్వహించడం జరుగుతుందని, మంత్రి చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. గ్రామానికి ఇచ్చిన నాలుగు హామీల్లో బీటీ రోడ్డు, సిసి రోడ్డు, కాలువల పనులు ప్రారంభించడం జరిగిందని, త్వరలోనే తాగునీటి సమస్య పరిష్కరించడం జరుగుతుందని అన్నారు.

ఒక పారదర్శకతతో ప్రతి సమస్యను పురస్కరించడానికి కృషి చేస్తున్నానని అన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలన్నీ ప్రజలకు సక్రమంగా అందుతున్నాయని, ప్రజలు కూడా సంతోషంగా ఉండడం ఎంతో హర్షణీయమని అన్నారు. గ్రామాల్లో ఉన్న మౌలిక వసతులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరిగిందని వాటిని దశలవారీగా పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ప్రతి గ్రామానికి ఒక ప్రత్యేకత ఉంటుందని, అందులో భాగంగానే బూర్జ గ్రామానికి ఒక ప్రత్యేకత ఉందని, ఈ గ్రామం నుంచి గతంలో జడ్పీ చైర్మన్గా ఎన్నికైనప్పటికీ ఎటువంటి అభివృద్ధి జరగలేదని అన్నారు. గతంలో మీ అందరికీ ఇచ్చిన హామీలన్నీ దశలవారీగా పరిష్కరించడం జరుగుతుందని, ప్రతి గ్రామానికి సిసి రోడ్లు, కాలువలు, లింకు రోడ్లు, అలాగే తాగునీరు వంటి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. అలాగే మొదటి ఫేజ్ లో బగ్గందొరవలస, గెడ్డలుప్పి, తామరకండి గ్రామాలకు, రెండు ఫేజ్ లో సీతానగరం నుండి అజ్జాడ వరకు సంపూర్ణంగా రోడ్డు నిర్మాణం జరుగుతుందని అన్నారు. ఈ గ్రామానికి దీర్ఘకాల కలగా ఉన్న వంతెన నిర్మాణానికి ఏడు కోట్ల రూపాయలు నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే ఈ వంతెన నిర్మాణానికి మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ ప్రధాన కార్యదర్శి రౌతు వేణుగోపాల్ నాయుడుతో పాటు టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా సివిల్ సప్లై అధికారులు



**సీతానగరం డిసెంబర్ 9 మేజర్ న్యూస్ :** మండలంలోని అంటి పేట. రామవరం ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా వ్యవసాయ అధికారి రెడ్డి అన్నపూర్ణ.జిల్లా సివిల్ సప్లైస్ అధికారి కే శ్రీనివాసరావు కలిసి మండలంలో గల రైతు సేవ కేంద్రాలయిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అలానే రైస్ మిల్లులను ఆకస్మిక తనికి చేశారు. ఈ తనికిలో అంటిపెట, రామవరం ధ్యానం కొనుగోలు కేంద్రాల వద్ద అనుసరిస్తున్న నాణ్యత ప్రమాణాలకు పరీక్షించారు. ఈ క్రమంలో వ్యర్థ పదార్థాలు, మట్టి, రాళ్ళు మొదలగునవి 1.0%, చెత్త, తాలు 1.0%, చెడిపోయిన, రంగు మారిన, మొలకెత్తిన, పురుగు తిన్న ధాన్యం 5.0% , పరిపక్వం కాని, ముడుచుకుపోయిన, వంకర తిరిగిన ధాన్యం గింజలు 3.0%, అలానే ముఖ్యంగా తేమ శాతం 17% కన్నా తక్కువగా ఉండేలా చూసి అలా ఉన్న ధాన్యాన్ని మాత్రమే మిల్లులకు పంపించాలి అని ఆదేశించారు. అలానే కొనుగోలు సిబ్బంది ఎటువంటి అపోహలకు అవకాశం ఇవ్వకుండా తమ విధులను నిర్వహించాలని తెలిపారు. అదేవిధంగా రికార్డు లను పరిశీలించారు. అలానే రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం ఉచితంగా గోనె సంచులు సరఫరా చేస్తున్నట్టు తెలిపారు ఒకవేళ రైతు సొంతంగా గోనె సంచులు కొనుకుంటే 4.74 రూపాయలు రైతులు ఇవ్వడం జరుగుతుంది అని, హమాలీ చార్జీల భారం కూడా ప్రభుత్వం తీసుకుంటుంది అని అందు కోసం క్వింటాలుకు 22 రూపాయలు ప్రభుత్వం వేయవడం జరుగుతుంది అని, అలానే రవాణా ఖర్చులు 0-8 కి"మీ" లోపల అయితే టన్నుకు 295 రూపాయలు చొప్పున అలానే 8-20 కి"మీ" కి ప్రతి కి మీ కు టన్నుకు 7 రూపాయలు చొప్పున అలానే 20-40 కి"మీ" వరకు ప్రతి కి మీ కు 6.50 రూపాయలు చొప్పున అలానే 40-80 కి మీ వరకు ప్రతి కి మీ కు టన్నుకు 6 రూపాయలు చొప్పున అలానే 80 కి మీ పైన టన్నుకు 5.50 రూపాయలు చొప్పున రైతుకు వేయడం జరుగుతుంది అని తెలియచేశారు. తర్వాత మండలం లో గల శ్రీ వెంకటేశ్వర మినీ మోడర్న్ అండ్ ఫ్లోర్ మిల్లు, కాసపేట అలానే ఆద్య మోడర్న్ రైస్ మిల్లు లక్ష్మీపురం, శ్రీ వెంకటేశ్వర వెన్నెల ఆగ్రో ఇండస్ట్రీస్, చాకరాపల్లె మిల్లులకు తనికి చేశారు. మిల్లుల వద్ద ఎప్పటికప్పుడు వచ్చిన ధాన్యాన్ని వెంటనే అన్లోడ్ చేసుకొని కస్టడియన్ ఆఫీసర్ లాగిన్ లో క్లియర్ చేయాలి అని ఆదేశించారు. ఎక్కడ రైతులకు ఇబ్బంది కలగకూడదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి ఎస్ అవినాష్వారు, మండల ఎంపీడీవో ఎం ఎల్ ఎన్ ప్రసాద్ తాసిల్దార్ జై ప్రసన్న కుమార్ ఆర్ఐ ఎన్.శ్రీనివాసరావు, డిడి ఉమామహేశ్వర తోపాటు రెవెన్యూ సిబ్బంది వాసవి సిబ్బంది పాల్గొన్నారు.



# విజయవంతంగా ముగిసిన సాల్ట్ ద్వారా టూల్ రిఫ్రెస్ శిక్షణ కార్యక్రమం



**– శిక్షణలో పాల్గొన్న సమగ్ర శిక్ష ఏపీసి రామారావు**

**తెర్లాం, డిసెంబర్ 9 మేజర్ న్యూస్ :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనములో రెండు రోజులుగా జరుగుతున్న సాల్ట్ ప్రోగ్రాం ద్వారా టూల్ ఫ్రీ ప్రెస్ శిక్షణ కార్యక్రమం బుధవారం విజయవంతంగా ముగిసింది. ఈ శిక్షణా కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి సమగ్ర శిక్ష కార్యాలయ ఎడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఏ రామారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టూల్ రిఫ్రేస్ శిక్షణకు ఎంపిక చేయబడిన కొంతమంది ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమగ్రమైన శిక్షణ పొంది విద్యార్థులకు విద్యాసామర్థ్యాల పైన తగిన శిక్షణ పొంది బోధన చేయాలని పిలుపునిచ్చారు.. టీచ్ టూల్ శిక్షణ లో ఉపాధ్యాయులు తరగతి గదిలో బోధన తీరును పరిశీలించ వలసిఉందని పిల్లల అభ్యాసన స్థాయిలను ఏ విధంగా ఉన్నాయో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు వారికి కేటాయించిన ఉపాధ్యాయులు పాఠశాలల సందర్శించి బోధన అభ్యసన ప్రక్రియ ప్రారంభించాలన్నారు. అదేవిధంగా శిక్షణ తీరును పర్యవేక్షించిన ఆయన శిక్షణ నివేదికలను ఆన్లైన్ ద్వారా ఉన్న స్థాయి అధికారులకు నివేదించాలని సూచించారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థులకు వారి యొక్క స్థాయిలను తెలుసుకొని తదనుగుణంగా తగు చర్యలు తీసుకోవాలని విద్యాసామర్థ్యాల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా మండల విద్యాశాఖ అధికారి జే. త్రినాధ రావు శిక్షణ కార్యక్రమం ఉద్దేశించి పలు రకాల సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.ఎం.రమేష్, కోట శ్రీధర్ పి.శ్రీదేవి ఎస్.సంగమేశ్వర రావు సిఆర్పిలు గాడి నాగేశ్వరరావు పి.అప్పన్న సత్యనారాయణ శ్రీనివాసరావు లతో పాటు 23 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నగ కోర్స్ డైరెక్టర్ గాజె త్రినాధ రావు వ్యవహరించగా ఎంఈఓ 2 ఆర్ పాపారావు పర్యవేక్షణ చేశారు.

# కొవ్వాడ క్రిమిలేయర్ స్ట్రక్చర్ తొలగింపుపై డిఎల్‌పిఓ విచారణ

**– సర్పంచ్‌తో పాటు పిటిషనర్ వాంగ్మూలాలను వేర్వేరుగా తీసుకొని ప్రత్యేక విచారణ – స్మశాన స్థలాన్ని కూడా పరిశీలన**

**– మరోవైపు పిటిషనర్లపై గ్రామస్తుల ఆగ్రహం – అభివృద్ధిని అడ్డుకుంటున్నారంటూ మండిపాటు**





**పూసపాటిరేగ, డిసెంబర్ 09, మేజర్ న్యూస్ :** కొవ్వాడ స్మశాన వాటికలో గ్రామస్తులు తొలగించిన క్రిమిలేయర్ స్ట్రక్చర్ పై జిల్లా డివిజనల్ పంచాయతీ అధికారిని శిరీష రాణి విచారణ ఉత్కంఠకు దారితీసింది. పిటిషనర్ చందక హరిబాబు స్ట్రక్చర్ తొలగింపు నిబంధనలకు విరుద్ధమని, అదే స్థలంలో భవనాన్ని నిర్మించాలంటూ గ్రీవెన్స్ లో గతంలో ఫిర్యాదు చేశారు. ఇదే ఫిర్యాదును ఆధారంగా గత మూడు పర్యాయాలుగా కొవ్వాడ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభలను నిర్వహించగా ఆ గ్రామ సభలకు పిటిషనర్ హాజరుకాకపోగా గ్రామ సభలకు హాజరైన పెద్దలంతా వాస్తు విరుద్ధం గా ఉండడం వలన స్ట్రక్చర్ను తొలగించామని, గ్రామస్తులుమంతా మరోచోట నిర్మించుకుంటామంటూ ఆ గ్రామసభల్లో విచారణకు విచ్చేసిన ఎంపీడీవో రాధికాకు గ్రామస్తులు గోడు వెల్లబోసుకున్నారు. తాజాగా జిల్లా డివిజనల్ పంచాయతీ అధికారిని శిరీష రాణి పంచాయతీ కార్యాలయంలో మంగళవారం మరోసారి విచారణ చేపట్టారు. ముందుగా పిటిషనర్ చంద్ర హరిబాబును విచారించగా ఉపాధి హామీ నిధులతో నిర్మించిన భవంతిని ఎటువంటి అనుమతులు లేకుండా తొలగించారని, అదే స్థలంలో తిరిగి నిర్మాణాలు చేపట్టాలని డిఎల్‌పిఓ శిరీష రాణి వద్ద తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆ భగవంతుని ఇప్పుడు తొలగించారు, పిటిషనర్ ఎప్పుడు ఫిర్యాదు చేశారన్న దానిపై దస్త్రాలను పరిశీలించిన డీఎల్పీవో తొలగించిన మూడు నెలల వ్యవధి తర్వాత అంత ఆలస్యంగా ఎందుకు ఫిర్యాదు చేశారని డిఎల్పిఓ పిటీషనర్ను ప్రశ్నించారు. అనంతరం సర్పంచ్ కోట్ల రఘును డీఎల్పిఓ శిరీష రాణి విచారించగా ఈ స్ట్రక్చర్ తొలగింపులో తన ప్రమేయం ఏమీ లేదని, ఈశాన్య భాగంలో బరువు అధికంగా ఉండడం వలన మృత్యు ఘంటికలు అధికం కావడంతో గ్రామానికి అరిష్టంగా భావించి గ్రామస్థులే తనకు తెలియకుండా స్ట్రక్చర్ను తొలగించారని సర్పంచు రఘు వివరించారు. గ్రామస్తులు తొలగించిన స్ట్రక్చర్ స్థానోలో మరొకటి నిర్మించుకునేందుకు చందాల రూపేనా మరోచోట ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నారంటూ డిఎల్‌పిఓకు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఇరువురి నుంచి వేర్వేరుగా వాంగ్మూలాలను రాతపూర్వకంగా తీసుకున్నారు. అనంతరం తొలగించిన స్మశాన వాటికలో తొలగించిన క్రిమిలేయర్ స్ట్రక్చర్ ప్రాంతాన్ని అధికారులతో కలిసి డి ఎల్ పి ఓ స్వరూపారాణి పరిశీలించారు. మరోవైపు గ్రామస్తులు ప్రత్యర్థి వర్గానికి చెందిన సోంబాబు పై గ్రామస్తులు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. పంచాయతీ అభివృద్ధిని ఓర్వలేక ఇటువంటి ఫిర్యాదులు ఇవ్వడం సరికాదని, నీవు అభివృద్ధి చేయు మేము సహకరిస్తాం అంతేగాని సర్పంచ్ సొంత సొమ్ముతో అభివృద్ధి చేస్తే నీకెందుకు అంత కంటగింపు అంటూ సోంబాబుపై గ్రామస్తులు మండిపడగా ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. దీనితో పోలీసులు రంగంలోకి దిగి వారిని నిలువరించే ప్రయత్నం చేయడంతో సమస్త సర్దుమనిగింది.

# పేదవారికి మెడికల్ కళాశాలను దూరం చేయడమే కూటమి లక్ష్యం : మాజీ ఎమ్మెల్యే శంభంగి



**బొబ్బిలి, డిసెంబర్ 09: మేజర్ న్యూస్ :** పేద విద్యార్థులకు ప్రభుత్వ మెడికల్ కళాశాల ను దూరం చేయడమే కూటమి ప్రభుత్వం ఉద్దేశం అని వైఎస్సార్ సీపీ బొబ్బిలి నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు తెలిపారు. ఈ మేరకు మంగళవారం వైఎస్సార్ సీపీ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా, బొబ్బిలి నియోజకవర్గంలో సేకరించిన 60 వేలకు పైగా సంతకాల పేపర్లను, బుధవారం శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం ఆవరణంలో పూజలు జరిపించి,ప్రత్యేక వాహనంలో విజయనగరం పంపించడం జరుగుతుందని చెప్పారు. అలాగే పేదవారికి మెడికల్ విద్యను దూరం చేయకుండా, ప్రభుత్వమే వాటిని నడిపించాలని, శ్రీ వేణుగోపాల స్వామి వారిని వేడుకోవడం జరుగుతుందని తెలిపారు. రేపటి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శంభంగి లక్ష్మి, జిల్లా అధికార ప్రతినిధి శంభంగి వేణుగోపాల్ నాయుడు, బాడంగి జెడ్పీటీసీ రామారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ, బుడా చైర్మన్ ఇంటి గోపాలరావు, లోక్ బంద్ విద్యాసంస్థలు అధినేత తూముల భాస్కరరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు చోడిగంజి రమేష్ నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు దామోదర్, కౌన్సిలర్ లు గొలగాని రమాదేవి,పాలవలస ఉమా, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ ఉత్సవ్ స్టాల్స్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా సిరమ్మ



**విజయనగరం టౌన్, డిసెంబర్ 9, మేజర్ న్యూస్ :** విజయనగరం పట్టణంలోని ఎన్.సీ.ఎస్. రోడ్డులో తోష్నివాల్ భవన్‌లో శ్రీ జైన్ శ్వేతాంబర్ తెరాపంత్ మహిళా మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'శ్రీ ఉత్సవ్' స్టాల్స్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, వైయస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె అయిన సిరమ్మ పాల్గొనడంతో కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణ నెలకొంది. ఈ సందర్భంగా సిరమ్మ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో మహిళల ఆర్థిక స్వావలంబనకు దోహదపడేలా ఇలాంటి స్టాల్స్ ప్రారంభించడం ఆనందదాయకమన్నారు. ఇలాంటి అవకాశాలు మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంపొందిస్తాయని, భవిష్యత్తులో మరిన్ని స్టాల్స్, మరిన్ని మహిళా వ్యాపార వేత్తలు ముందుకు రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమం ముగిసిన అనంతరం సిరమ్మ స్టాల్స్‌లో ఉన్న కొన్ని వస్తువులను స్వయంగా కొనుగోలు చేసి మహిళలకు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఉత్సవ్ అధ్యక్షురాలు అనితా బోత్రా, కార్యదర్శి క్రాంతి ఖతేర్, చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు, సంస్థ సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగపూర్ సత్యన్నారాయణను సన్మానించిన కలెక్టర్



**లక్కవరపుకోట (మేజర్ న్యూస్) :** మండంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కోరాడ శ్రీనివాస రావు కార్యాలయ అభివృద్ధి దేశశ నాయకులు విగ్రహాలు ఏర్పాటుకై చేసిన అభ్యర్ధన మేరకు తన వంతుగా 2.7 లక్షలు ఖర్చుతో వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడి సత్యన్నారాయణ (సింగపూర్) స్వతంత్ర సమర యోధుడు తెలుగు వాడు అయిన అల్లూరి సీతారామరాజు విగ్రహం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణను కలెక్టర్, ఎమ్మెల్యే కోళ్ల, ఆర్‌డిలు దుస్సాలువతో ఘనంగా సత్కరించి, అభినందించారు. ఇటువంటి కార్యక్రమానికి ఎవరు సహాయం అడిగినా కాదనకుండా సత్యనారాయణ తనకు తోచిన సహాయం చేశారని, చిన్న వయసు నుంచే దేశ భక్తి కలిగి సమాజ సేవలో భాగంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సత్యనారాయణకి మంచి దాతగా గుర్తింపు వుందన్నారు.

# బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలు



**లక్కవరపుకోట (మేజర్ న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పీ-4లో బంగారు కుటుంబా కు మెరుగైన జీవన ప్రమా ణాలు పెంచడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యం అని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. మంగళవారం ఎల్.కోటలోని క్యాంప్ క్యాలయంలో లక్కవరపుకోట మండలం కళ్లేపల్లి, లచ్చంపేట గ్రామాలకు చెందిన రెండు పేద కుటుంబాల వివాహాలకు మండల అంజలి, చప్ప సౌజన్యకి చెరో రూ.25000 చొప్పున మొత్తం రూ.5000 ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించడమే పి.4 యొక్క ప్రధాన లక్ష్యమని తెలిపారు.

# నియోజకవర్గ స్థాయి కోటి సంతకాల కార్యక్రమం విజయవంతం చేస్తూ రేపు భారీ బైక్ ర్యాలీ

## క్యాంప్ కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించిన నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు





**పార్వతీపురం, డిసెంబర్ 9, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేస్తున్న కూటమి ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న కోటి సంతకాలు సేకరణ ప్రజా ఉద్యమం కార్యక్రమంలో భాగంగా పార్వతీపురం నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు కార్యాలయంలో నియోజవర్గ ముఖ్య నాయకులతో కలిసి పత్రికా సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత 2019 - 24 వైసిపి ప్రభుత్వ పరిపాలనా కాలంలో దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సారాధ్యంలో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను తీసుకురావడంతో పాటుగా 2023- 25 కాలంలో 5 మెడికల్ కాలేజీలు ప్రారంభం కావడం కూడా జరిగింది. ఐతే మిగతా కళాశాలలను అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పూర్తి చేయకుండా వాటిని ప్రైవేటుపరం చేయడాన్ని వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల పక్షాన నిలిచి తీవ్రంగా వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం గత అక్టోబర్ 10 తేదీన రాష్ట్ర వ్యాప్తంగా గల 175 నియోజకవర్గాల్లో వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో ప్రారంభించి ఇటీవల డిసెంబర్ 3వ తేదీ వరకు ఒక్కో నియోజకవర్గానికి 60 వేల పైచిలుకు సంతకాలు సేకరణ కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి చేయడ జరిగింది అని అందులో భాగంగానే ఈ నెల 10వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో కోటి సంతకాల సేకరణ పత్రాలు జిల్లా కేంద్రాలకు ప్రత్యేక వాహనాల ద్వారా తరలింపు జరుగుతుందని అన్నారు. అనంతరం 15వ తేదీన జిల్లా కేంద్రాలు నుంచి పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలిస్తామని, అక్కడి నుంచి ఈనెల 17న గవర్నర్ వద్దకు ఈ సంతకాల పత్రాలు చేరవేసే కార్యక్రమం పార్టీ చేపట్టిందని అని అన్నారు.అందులో భాగంగా మన పార్వతీపురం నియోజకవర్గంలో సేకరించిన 65 వేల సంతకాలు పత్రాలను రేపు 10వ తేదీ అనగ బుధవారం నాడు ఉదయం 10:30 గంటలకు పార్వతీపురం నియోజకవర్గం కేంద్రంలో వైయస్సార్ విగ్రహం వద్ద నుంచి జిల్లా పార్టీ కేంద్ర కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి జిల్లా పార్టీ కార్యాలయానికి సంతకాల పత్రాలను ప్రత్యేక వాహనం ద్వారా చేరవేసే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ పరిధిలోని ఉన్న జిల్లా పార్టీ ప్రతినిధులు, అన్ని మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మున్సిపల్ చైర్ పర్సన్, వైఎస్ చైర్మన్లు, జిల్లా, రాష్ట్ర, నియోజకవర్గ స్థాయి వివిధ పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, కౌన్సిలర్ సభ్యులు, సోషల్ మీడియా కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళా ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలుతో పాటు పెద్ద ఎత్తున మద్దతు తెలిపిన ప్రజాసంఘాలు, విద్యార్థులు, వామపక్షాలు అందరూ కలిసి పాల్గొని విజయవంతం చేయాలని మీడియా ద్వారా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు బలగ శ్రీరాములు నాయుడు, ప్రధాన కార్యదర్శి పోల సత్యనారాయణ, పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ యిండుపూరు గుణ్ణేశ్వరరావు, వైఎస్ ఎంపీపీ సిద్దా జగన్నాధం, బి రవికుమార్, ఎంపీపీ ప్రతినిధి మజ్జి శేఖర్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సర్వీశెట్టి శ్రీనివాసరావు, కౌన్సిలర్ సభ్యులు నిమ్మకాయల సుధీర్ కుమార్, సువ్వాడ లావణ్య, రాష్ట్ర ఆర్టీఐ ప్రధాన కార్యదర్శి దేవుపల్లి నాగరాజు, భూతల వెంకటరమణ, సర్పంచ్ పెంద రమణ, జిల్లా పార్టీ ప్రతినిధులు పాత గౌరీశంకరరావు, హరికృష్ణ రాజు, గోగు గాయత్రి, సువ్వాడ శ్రీనివాసరావు, అలజంగి జితేంద్ర, చింతాడ శైలజ, చంటి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ పేపర్స్ ఉపయోగించుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలి

**- ఎంఈవో తిరుమల ప్రసాదరావు**



**రామభద్రపురం, డిసెంబరు 9, మేజర్ న్యూస్ :** పదో తరగతి విద్యార్థులు మోడల్ పేపర్స్ ఉపయోగించుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని మండల విద్యా శాఖాధికారి అమిటి తిరుమల ప్రసాదరావు కోరారు. మండల విద్యాశాఖ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ఎస్ఎస్సీ మోడల్ పేపర్ను విడుదల చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా ఈ పేపర్ను ఉపయోగించుకొని అధిక మార్కులు సాధించాలని సూచించారు. విద్యారంగానికి యుటీఎఫ్ చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు. యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిష్ణాతులైన విషయ నిపుణులతో తయారు చేయబడ్డ ఈ ఎస్ఎస్సీ మోడల్ పేపర్లు ఎంతగానో విద్యార్థులకు ఉపయోగ పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో యుటీఎఫ్ జిల్లా సహాయ అధ్యక్షులు ప్రసన్నకుమార్, రామభద్రపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంగపండు గోపాలనాయుడు, ఉపాధ్యాయులు క ృష?వేణి, వెంకట రావు, ధనంజయరాజు, ప్రసాదరావు, శంకరరావు, సత్యారావు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# జేసీ నాయకత్వంలో రెవిన్యూ సమస్యలన్నీ పరిష్కారం

**- గ్రామస్థాయిలో సమస్యలకు కూడా సమ ప్రాధాన్యత - సమస్యలున్నవాళ్ళు రెవెన్యూ క్లినిక్‌ని సద్వినియోగం చేసుకోవాలి**

**- ఒక రోజు ఒక ప్రయత్నం.. రెవెన్యూ క్లినిక్ పేరుతో రెవిన్యూ సమస్యలకు చెక్ - రెవిన్యూ సేవలపై అర్జీదారులు శత శాతం సంతృప్తి**

**- రెవెన్యూ సమస్యల శాశ్వత పరిష్కారానికి బీజం - ఇది రెవెన్యూ క్లినిక్ యొక్క అతిపెద్ద విజయం - జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి**




**పార్వతీపురం, డిసెంబర్ 9 : మేజర్ న్యూస్ :** ఒక రోజు ఒక ప్రయత్నం.. రెవెన్యూ క్లినిక్ పేరుతో జేసీ నాయకత్వంలో రెవిన్యూ సమస్యలకు చెక్ పెట్టినట్లు జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి పేర్కొన్నారు. జిల్లాలో రెవెన్యూ సమస్యలపై శాశ్వత పరిష్కారానికి బీజం వేసామని, తమ సమస్యలు పరిష్కారం కావడం పట్ల అర్జీదారులు శత శాతం సంతృప్తి చెందినట్లు ఫోన్ కాల్ ద్వారా తెలుసుకున్నట్లు చెప్పారు. ఇది రెవెన్యూ క్లినిక్ యొక్క అతిపెద్ద విజయమని, ఎవరికైనా రెవిన్యూ సమస్యలు ఉంటే రెవెన్యూ క్లినిక్‌ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 29వ తారీఖున రెవెన్యూ క్లినిక్ ని ప్రారంభించుకోవడం జరిగిందని, నాటి నుంచి నేటివరకు 9 రెవిన్యూ క్లినిక్ లు జరిగాయని తెలిపారు. ఈ తొమ్మిది వారాల్లో వచ్చిన అన్ని రెవెన్యూ సమస్యలన్నిటిని కూడా రెవెన్యూ శాఖ జేసీ నాయకత్వంలో మొత్తం తహసీల్దార్లందరూ వాటిని పరిశీలించడానికి కృషి చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ఈ రెవెన్యూ క్లినిక్ ద్వారా వీలైనన్ని ఇక్కడికి ఇక్కడే పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. దీర్ఘకాలిక సమస్యలు ఉన్నప్పుడు వాటిని ప్రాథమికంగా విచారణ చేయడానికి ఇక్కడే తహసీల్దార్స్‌ని, సబ్ కలెక్టర్లను, జేసీని ఇక్కడే ఉంచి పూర్తి రెవెన్యూ శాఖ ఇక్కడే కూర్చొని ఒక రోజు ఒక ప్రయత్నం.. రెవెన్యూ క్లినిక్ పేరుతో రెవెన్యూ సమస్యలను పరిష్కరించడానికి ఒక వినూత్నమైన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. వీటిలో మొదటి 6 వారాలకు సంబంధించిన అన్ని సమస్యల్ని కూడా పరిష్కరించడం జరిగిందన్నారు. తదుపరి మూడు వారాల గ్రీవెన్సెస్‌లో కూడా 30 తప్ప మిగతావన్నీ పరిష్కరించినట్లు చెప్పారు. నిన్నటి రోజున వచ్చినవి ఇప్పుడు ఎంక్వైరీకి వెళ్లినట్లు స్పష్టం చేశారు. రెవెన్యూలో సహజంగా అందరికీ నోటీసు ఇచ్చి రెండు వర్గాల వైపు నుంచి సమాధానం తీసుకొని వాళ్ళ యొక్క వివరణ తీసుకున్న తర్వాత తీర్పు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. అదే విధంగా అనేక రికార్డులు పరిశీలించాల్సి ఉంటుందని, అందువల్ల సహజంగా వారం నుంచి నెల రోజుల వరకు రెవెన్యూ సమస్యల పరిష్కారానికి గడువు తీసుకుంటుందని పేర్కొన్నారు. అక్కడికక్కడే పరిష్కారమయ్యే అవకాశం రెవెన్యూలో చాలా తక్కువ ఉంటుందని,సీనియర్ సిటిజన్ యాక్ట్, సర్టిఫికేట్లు, సర్వీస్ రిక్వెస్ట్ రేజింగ్‌లో ఇష్యూస్, టెక్నికల్ ఇష్యూస్ వంటివి అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. మొదటి ఆరు వారాలకు సంబంధించి వచ్చినటువన్ని గ్రీవెన్స్‌ను కూడా మనం పరిష్కరించడంతో పాటు ఆడిట్ కూడా జరిగిందని అన్నారు. జేసీ స్థాయి అధికారి పర్సనల్‌గా ప్రతి పిటిషన్‌ని కూడా ఆడిట్ చేయడం జరిగిందని తెలిపారు. ఆడిట్ పూర్తయిన తర్వాత ఫిర్యాదుదారు సంతృప్తి చెందారా లేదా కాల్స్ కూడా మన ఆఫీస్ నుంచి చేయించడం జరిగిందని చెప్పారు. ఆరు వారాల పరిష్కారంలో మనకు 227 ఫిర్యాదులు అందగా, అవన్నీ పూర్తిగా పరిష్కరించబడటమే కాకుండా వారికి కాల్స్ చేయగా 173 మంది ఫోన్ లిఫ్ట్ చేసి, రెవిన్యూ సేవలపై సంతృప్తిగా ఉందని 100% అటెండ్ అయిన 100% కూడా సంతృప్తిని వ్యక్తం చేశారన్నారు. ఇది రెవెన్యూ క్లినిక్ యొక్క అతిపెద్ద విజయంగా చెప్పుకోవచ్చని భావిస్తున్నట్లు తెలిపారు. మన్యం జిల్లాలో రెవెన్యూ శాఖ రెవెన్యూ సమస్యలపైన ఒక శాశ్వత పరిష్కారానికి బీజం వేసిందని, వచ్చినటువంటి సమస్యని, మళ్ళీ రిపీట్ కాకుండా దాన్ని పరిష్కరించడం చాలా గొప్ప విషయమన్నారు. ఈ విషయంలో జేసీ, డీఆర్ఓ, సబ్ కలెక్టర్లు, కలెక్టరేట్ సిబ్బంది, తహసీల్దార్లు చాలా బాగా కృషి చేశారని, వారందరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. సుమారుగా 16 రకాల రెవెన్యూ సమస్యల్ని గుర్తించడం జరిగిందని, ఈ సమస్యలన్నిటిని పరిష్కరించడం చాలా గొప్ప విషయమని అన్నారు. దీంతో పాటు అవసరమైతే ఇక్కడే సర్వీస్ రిక్వెస్ట్ రైజ్ చేయడానికి వీలుగా ఒక ప్రత్యేకమైన సర్వీస్ సెంటర్‌ని కూడా రెవెన్యూ క్లినిక్‌లోనే ఏర్పాటు చేశామన్నారు. ప్రతి సోమవారం ఈ రెవెన్యూ క్లినిక్‌లోనే సర్వీస్ సెంటర్ ఉంటుందని, వచ్చిన ఫిర్యాదుదారులకు సర్వీస్ రిక్వెస్ట్ రిలేటెడ్ అయితే ఇక్కడికి ఇక్కడే వాటిని నమోదు చేయడం జరుగుతుందన్నారు. అదనంగా మనకు రెవెన్యూ సంబంధించి ఆర్ అండ్ ఆర్ కోర్టు కేసులు సంబంధించి కూడా ఇక్కడే నమోదు చేసుకొని ఇక్కడే విచారణ కూడా చేయడం జరుగుతుందని తెలిపారు.వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించారని, ఎవరైనా రెవెన్యూ సంబంధించినటువంటి సమస్యలు ఉన్నటువంటి వాళ్ళు ఈ రెవెన్యూ క్లినిక్‌ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అదే విధంగా గ్రామస్థాయిలో నమోదైన వాటికి కూడా అంతే ప్రాధాన్యత తీసుకోవడం జరుగుతుందని, ఇక్కడి వరకు రాకుండా గ్రామస్థాయిలో రెవెన్యూ సమస్యని ఆయా సచివాలయాల్లో పీజీఆర్ఎస్ పోర్టల్‌లో ఎంటర్ చేస్తే, వాటిని కూడా త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందని స్పష్టం చేశారు. అంతకుముందు రెవిన్యూ సమస్యల పరిష్కార విధానాన్ని వివరంగా తెలియజేసారు. జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గతంలో గ్రీవెన్స్ తీసుకొని సబ్ కలెక్టర్ లేదా తహసీల్దార్‌కి ఎండార్స్ చేసేవాళ్ళమని, తర్వాత అది పరిష్కారం అయిందా, లేదా అని సమాచారం ఉండేదికాదని అన్నారు. ఒక్కోసారి గడువు కూడా దాటిపోయేదని, ప్రస్తుతం వాటికి చెక్ పెట్టి అక్కడికక్కడే పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రెవెన్యూ క్లినిక్ ను సబ్ కలెక్టర్లు, తహసీల్దార్లు విజయవంతం చేశారని, ఇదే పద్ధతిలో అధికంగా వినతులు ఉండే మిగతా శాఖల్లో ఇలాంటి విధానాన్ని తీసుకురాబోతున్నట్లు చెప్పారు. వచ్చే వారానికి ఒక్కో శాఖలో ప్రారంభించి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఈ ఫిర్యాదులు కచ్చితంగా తగ్గి తీరాలనే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం మొత్తం కూడా పనిచేస్తుందని తెలిపారు. అంతకుముందు రెవిన్యూ సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను జేసీ వివరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత, సబ్ కలెక్టర్లు ఆర్.వైశాలి, పవార్ స్వప్నిల్ జగన్నాథ్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా

# 61 వేల సంతకాల సేకరణ

**పూసపాటిరేగ పార్టీ కార్యాలయంలో స్పష్టం చేసిన బడ్డుకొండ**



**పూసపాటిరేగ, డిసెంబరు 09, మేజర్ న్యూస్ :** వైకాపా అధిష్టానం ఆదేశాల మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేట్ పరం చేయడం ను నిరసిస్తూ నెల్లిమర్ల నియోజకవర్గం లో 61 వేల సంతకాలను సేకరించినట్లు నెల్లిమర్ల నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. పూసపాటిరేగ వైకాపా ప్రధాన కార్యాలయానికి విచ్చేసిన బడ్డుకొండ అప్పలనాయుడు పార్టీ కార్యాలయంలో సేకరించిన సంతకాల పుస్తకాలను ఈ సందరరేగా ప్రదర్శించారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి బడ్డు కొండ మాట్లాడుతూ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు నెల్లిమర్ల నియోజకవర్గం లో ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేటుపరం చేయడం ప్రస్తుత ప్రభుత్వ దుర్మార్గమని, అందుకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో సంతకాల సేకరణ చేపట్టిన విషయాన్ని బడ్డు కొండ వివరించారు. నియోజకవర్గంలో మొత్తం 61 వేల సంతకాలను సేకరించడం జరిగిందని, ఇందుకుగాను ప్రతి ఒక్కరి నుంచి అనూహ్య స్పందన లభించిందని బడ్డు కొండ స్పష్టం చేశారు. సేకరించిన సంతకాల ప్రతులను రామతీర్థం రాములోడి పాదాల వద్ద ఉంచి అక్కడ నుంచి పార్టీ నాయకులు కార్యకర్తలతో ర్యాలీగా వెళ్లి, జిల్లా వైకాపా సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావుకు అందజేయనున్నట్లు ఈ సందరరేగా బడ్డుకొండ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షులు పతివాడ అప్పలనాయుడు, మండల యువజన నాయకుడు మహంతి శ్రీనివాసరావు, జిల్లా వైకాపా బీసీ విభాగం అధ్యక్షుడు మహంతి జనార్ధన రావు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవగాహనతో స్క్రబ్ టైఫస్ వ్యాధికి దూరం



**రామభద్రపురం మేజర్ న్యూస్ 9. డిసెంబర్ :** నల్లి లాంటి పురుగు కొట్టటం ద్వారా వచ్చే స్కబ్ టైఫస్ వ్యాధి పై అవగాహన కలిగి ఉండటం ద్వారా ఆవ్యాది బారిన పడకుండా ఉండవచ్చని నాయుడువలస సబ్ సెంటర్ వైద్య ఆరోగ్య సిబ్బంది భావాని అన్నారు.నాయుడు వలస పాఠశాలలో స్క్రబ్ టైఫస్ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు జెసి రాజు నిర్వహించారు. ఈ సందరరేగా ఏఎన్ఎమ్ భవాని అవగాహ కల్పిస్తూ పాత మంచాలు,దిండ్లు, పరుపులు, బొంతలు, చీకటి ప్రదేశాలు, చెత్త నిండిన ప్రాంతాల్లో ,చెట్ల పొదల వద్ద ఈ పురుగు జీవిస్తుందని వాటికి దూరంగా ఉండాలన్నారు. కుట్టినప్పుడు నల్లని మచ్చ ఏర్పడుతుందని 10 రోజుల తర్వాత లక్షణాలు కనిపిస్తాయన్నారు. ఇంఛార్చ్ హెచ్ ఎమ్ జెసి రాజు మాట్లాడుతూ ఈ వ్యాధి లక్షణాలు అధిక జ్వరం,తలనొప్పి,కండరాల నొప్పులు,వంటిపై దద్దుర్లు,మెడ వద్ద నాళాలు వాపులు పొడి దగ్గు,కడుపునొప్పి ,వాంతులు,వికారం వంటి లక్షణాలు కనిపిస్తాయని వెంటనే సమీపంలో ఉన్న వైద్య ఆరోగ్య సిబ్బందిని, ప్రభుత్వ వైద్యుని సంప్రదిస్తే చికిత్స ద్వారా త్వరగా కొలుకుంటారని ,అశ్రద్ధ చేస్తే ప్రాణాలకు ప్రమాదం ఏర్పడుతుందని అన్నారు. పిల్లలు,పెద్దలు శరీరాన్ని పూర్తిగా కప్పివుంచే దుస్తులు ధరించాలని అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు రాజమ్మ, జగదీశ్వరి, కృష్ణం నాయుడు, ఎన్వి రమణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# దాత సహకారంతో గర్భిణీలకు అన్నప్రసాద వితరణ

**– బొత్స శ్రీహరిరావు,ఇంద్రాణి దంపతులు సహకారంతో... శ్రీషిరిడిసాయి దేవసంస్థానం ఆధ్వర్యంలో కార్యక్రమం**



గరుగుబిల్లి, డిసెంబర్ 9, మేజర్ న్యూస్ : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు ప్రతినెల తనిఖీలు నిమిత్తం ఆయా గ్రామాల నుంచి వచ్చే గర్భిణీలకు బురదవెంకటాపురం (బివిపురం) గ్రామానికి చెందిన బొత్స శ్రీహరి రావు ,ఇంద్రాణి దంపతులు సహకారంతో సోమవారం అన్న ప్రసాదమును ఏర్పాటు చేశారు. పిఎంఎస్ఎంఎ పథకం కింద ప్రతినెల మండల కేంద్రంలోని ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన గర్భిణీ స్త్రీలకు తనిఖీలు నిర్వహిస్తున్నారు. అయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని దాదాపు అన్ని గ్రామాల నుంచి తనిఖీలు నిమిత్తం ఆశ వర్కర్లు, గర్భిణీలను తీసుకు వస్తుంటా రు.తనిఖీలు నిమిత్తం వచ్చిన గర్భిణీలు తిరిగి ఇంటికి వెళ్ళేందుకు సుమారు మధ్యాహ్నం మూడు గంటలు అవుతోంది.ఈ విషయం తెలుసుకున్న మండల పరిధిలోని బురదవెంకటాపురం గ్రామానికి చెందిన బొత్స శివున్నాయుడు, గౌరమ్మ మరియు బొత్స శ్రీహరి రావు,ఇంద్రాణి దంపతులు ఆయా గ్రామాలనుంచి తనిఖీలు నిమిత్తం వచ్చే గర్భిణీలకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమంను నిర్వహిం చేందుకు ముందుకు వచ్చారు. ఈమేరకు మండల కేంద్రం లోని శ్రీషిరిడి సాయి దేవసంస్థానం ఆధ్వ ర్యంలో అన్నప్రసాద వితరణ కార్య క్రమం నిర్వహించారు.ప్రతి నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు తనిఖీలు నిమిత్తం పలు గ్రామాల నుంచి వస్తు న్న గర్భిణీలకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించేందుకు దాత బొత్స శ్రీహరిరావు,ఇంద్రాణి దంప తులు ముందుకు రావడం అభినంద నీయమని వైద్య సిబ్బంది పేర్కొ న్నారు.అదే విధంగా దాత బొత్స శ్రీహరిరావు,ఇంద్రాణి దంపతుల సహకారంతో శ్రీషిరిడి సాయిదేవ సంస్థానం ఆధ్వర్యంలో ఈకార్య క్రమం నిర్వహించడం పట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్ అభినందించారు.

# పాలకొండలో వైయస్సార్‌సీపీ పార్టీ కోటి సంతకాల సేకరణ ప్రదర్శన





**పాలకొండ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా పాలకొండ నియోజకవర్గం నుంచి సేకరించిన సంతకాల పత్రాలను మంగళవారం ప్రదర్శించారు.పాలకొండ నగర పంచాయతీ, పాలకొండ, వీరఘట్టం, సీతంపేట, భామిని మండలాలకు సంబంధించిన భారీ సంఖ్యలో సేకరించిన ఈ పత్రాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి సభ్యులు మరియు పాలకొండ నియోజకవర్గ పరిశీలకులు పాలవలస విక్రాంత్ , మరియు పాలకొండ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, వైయస్సార్ సీపీ పార్టీ సమన్వయకర్త విశ్వాసరాయి కళావతి ఆధ్వర్యంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ముందు ఉంచారు.సంతకాల సేకరణ ప్రక్రియ దిగ్విజయంగా పూర్తయిందని వెల్లడించిన ఎమ్మెల్సీ విక్రాంత్, మాజీ ఎమ్మెల్యే కళావతి ఈ సంతకాల పత్రాలను నేడు (డిసెంబర్ 10, 2025) పార్వతీపురం మన్యం జిల్లా వైయస్సార్ సీపీ పార్టీ కార్యాలయానికి పంపించడం జరుగుతుందని తెలిపారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, ఈ సంతకాల సేకరణే దానికి నిదర్శనమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వెలమల మన్మధ రావు, కౌన్సిలర్లు కోడెం విజయకుమార్, దుప్పాడ పాపినాయుడు, భాసురు కాంతా రావు, కడగల రమణ, అయ్యప్ప శంకర్, లిల్లీ పుష్పనాదం, పాలకొండ నియోజకవర్గానికి చెందిన నాలుగు మండలాల వైయస్సార్ సీపీ పార్టీ అధ్యక్షులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# సంస్థాగత నిర్మాణంపై వెలుగు ఆధ్వర్యంలో ప్రారంభమైన శిక్షణ

**– సిసి చందాన తిరుపతిరావు ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం – డ్వాక్రా మహిళలను లక్షాధికారులను చేయడమే ప్రభుత్వ ధ్యేయం**



**గరుగుబిల్లి, డిసెంబర్ 9, మేజర్ న్యూస్ :** డ్వాక్రా మహిళలను లక్షాధి కారులను చేయడమే లక్ష్యంగా వెలుగు సిబ్బంది, వివోఏలు, గ్రామైక్య సంఘాలకు సంస్థాగత నిర్మా ణంపై శిక్షణా కార్యక్రమంను నిర్వహిస్తున్నా మని మండల వెలుగు కార్యాలయం క్లస్టర్ కోఆర్డినేటర్ చందాన తిరుపతి రావు అన్నారు.మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం పలు పథకాలు అమలు చేయడం జరుగుతోంది.ఈ నేపథ్యంలో డ్వాక్రా మహిళలు మరింత ఆర్థికంగా అభివృద్ధి చెందితే తద్వారా కుటుంబ పరంగానే కాకుం డా, గ్రామము అభివృద్ధి చెందుతుం దన్న ఉద్దేశంతో సంస్థాగత నిర్మాణం పై నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్న పార్వతీపురం మన్యం జిల్లా గ్రామీణా భివృద్ధి(డి ఆర్ డి ఏ) ప్రాజెక్టు డైరెక్టర్ ఎం సుధారాణి ఆధ్వర్యంలో నాలు గు రోజులు పాటు నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమం మంగళవారం మండల వెలుగు కార్యాలయంలో ప్రారంభమైంది.వెలుగు సిబ్బందితో పాటు వివోఏలు, గ్రామైక్య సంఘాల కు సంస్థాగత నిర్మాణముపై నాలుగు రోజులపాటు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో చందాన తిరుపతి రావు మాట్లాడారు.రాబోయే ఐదు సంవత్సరాలలో వ్యక్తిగతంగా, కుటుంబపరంగా, గ్రామం పరంగా అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం సంస్థాగత నిర్మాణముపై తొలత వెలుగు అధికా రులకు శిక్షణ కార్యక్రమము నిర్వహించాలని ప్రభు త్వం ఆదేశించడం జరిగిందన్నారు. దీంతో మొదటి విడతగా సంస్థాగత నిర్మాణంపై వెలుగు అధికారులకు వీరఘట్టంలో శిక్షణ కార్యక్రమము పూర్తయిందన్నారు.డ్వాక్రా మహిళల ను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేం దుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతోందని జీవనోపాధి యూనిట్లు ఏర్పాటుకు బ్యాంకు లింకేజీతో జిల్లా అధికారులు సూచనలు సలహాలు మేరక వెలుగు అధికారులు రుణాలు మంజూరు అయ్యేలా అవసరమైన చర్యలు చేపడుతున్నామన్నారు.డ్వాక్రా మహిళలను కేవ లం పొదుపు సంఘాల సభ్యులుగానే పరిమితం చేయకుండా వారిని విజయవంతమైన వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రస్తుతం సంస్థాగత నిర్మాణముపై గరుగుబిల్లి మండల వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పెదిరెడ్ల అప్పలనాయుడు సంస్థాగత నిర్మా ణంపై శిక్షణా కార్యక్రమం విజయ వంతం అయ్యేలా తగు చర్యలు చేపడుతున్నారు.ఈశిక్షణా కార్యక్ర మంలో బొంగు రామినాయుడు, వడిశాపు లక్ష్మణరావు, తోయక చంద్రమోహన్, కోటిపల్లి మరియ దాసు,ఉడమల శాంతికుమారి, వివోఏలు వావిలిపల్లి స్వాతి, బొబ్బిలి జ్యోతి, పిల్లి విజయ, చదురు వరలక్ష్మి, బంటు రాజేశ్వరి, గులిపల్లి అనురాధ, వెలగాడ శ్రీదేవి, గంట జయలక్ష్మి, గుంట కల్పన తది తరులు పాల్గొన్నారు.

# ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేత

## – బహుమతులు అందజేసిన ఎల్విన్ పేట సిఐ బి.హరి – మెగా మోడల్ టెస్ట్‌ను నిర్వహించడం అభినందనీయం




**గరుగుబిల్లి, డిసెంబర్ 9, మేజర్ న్యూస్ :** ప్రతి విద్యార్థి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఎల్విన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ బి హరి అన్నారు.జియ్యమ్మవలస మండలం పెదమేరంగి జంక్షన్ లోని శ్రీతిరుమల సాయి విద్యానికేతన్ మరియు హైస్కూల్లో గడిచిన రెండు రోజుల క్రితం విద్యార్థులకు పరీక్షలు అంటే భయం పోగొట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో నిర్వహిస్తున్న నవోదయ ప్రవేశ పరీక్షకు సంబంధించి నిర్వహించిన మెగా మోడల్ టెస్ట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మంగళవారం ఎల్విన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ బి హరి, కురుపాం సబ్ ఇన్స్పెక్టర్ పి.నారాయణ రావు తదితరులు శ్రీతిరుమల సాయి హైస్కూల్ ఆవరణలో విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎల్విన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ బి హరి మాట్లాడుతూ పరీక్షలు అంటే విద్యార్థులు కంగారు పడుతుంటార ని అయితే నిజానికి పరీక్షలు ఏమీ కొత్త విషయం కాదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో నిర్వ హిస్తున్న జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షకు సంబంధించి విద్యార్థులకు భయం పోగొట్టేందుకు ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి మెగా మోడల్ టెస్టును నిర్వహించడం పట్ల శ్రీ తిరుమల సాయి విద్యానికేతన్ మరియు హైస్కూల్ డైరెక్టర్ రౌతు వెంకటరమణను సిఐ బి.హరి అభినందించారు. కురుపాం సబ్ ఇన్స్పెక్టర్ పి నారాయణరావు మాట్లాడుతూ ఉమ్మడి విజయ నగరం, పార్వతీపురం మన్యం జిల్లాల పరిధిలో నవోదయ ప్రవేశ పరీక్షలో సీట్లు సాధించడంలో శ్రీ తిరుమల సాయి హైస్కూల్ ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. ఈ కార్యక్ర మంలో శ్రీతిరుమలసాయి హైస్కూల్ అకడమిక్ డైరెక్టర్ రౌతు వెంకట రమణ మాస్టారు, ప్రధానోపాధ్యాయులు సతివాడ శంకర్రావు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మిలర్ల దోపిడీపై రైతుల ఆందోళన



**పాలకొండ, మేజర్ న్యూస్ :** మండలంలో భాసూరు గ్రామానికి సంబంధించిన రైతు పాలకొండలో స్థానిక ఎన్ఎస్ఎన్ రైస్ మిల్లులకు తీసుకువెళ్లగ 84 కేజీల ధాన్యం ఇస్తే గాని అన్లోడ్ చేయను అని మిల్లరు అనడంతో రైతు లు ఆందోళన చేశారు. ఈ విషయం పాలకొండ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ముంజేటి త్రినాధ రావు తో చెప్పగా వారు రైతు సంఘం దృష్టికి తీసుకురావడం జరిగింది. అందులో భాగంగా రైతుకు మద్దతుగా ఆ గ్రామ నుంచి పెద్ద ఎత్తున రైతులంతా పాలకొండ తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకొని ఆందోళన చేయడంతో పాటు మిల్లు వద్దకు వచ్చి ఆందోళన చేపట్టిన చేపట్టిన రైతులకు మద్దతుగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మద్దతు తెలిపింది. స్థానిక మండల సివిల్ సప్లై అధికారి, వ్యవసాయ శాఖ అధికారి తోపాటు రైసు మిల్లు వద్ద ఉన్న కస్టోడియన్ అధికారి, మరియు పాలకొండ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ముంజేటి త్రినాధ రావు తో కలసి వాస్తవ స్థితిని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మిల్లుకు రైతుకు ఎటువంటి సంబంధం లేదని ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆయా ఆర్ఎస్కేలు ద్వారా నిర్ధారించిన ప్రామాణికానికి ధాన్యం మిల్లులకు ఇవ్వాలనే విషయాన్ని ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు గుర్తు చేయటం జరిగింది.మిల్లర్లకు రైతులకు మధ్య జరిగిన వాగ్వాదంతో పాటు రైతులు తమ ధాన్యాన్ని రోడ్డు మీద పారబోసి నిరసన తెలుపుటకు వెళుతున్న ట్రాక్టర్ను ట్రైన్ ఎస్ఐ అడ్డుకోవడం తోపాటు ఎస్సై ప్రయోగమూర్తి కలుగ జేసు కోవడంతో యాజమాన్యం దిగివచ్చి ట్రాక్టర్ లో ఉన్న ధాన్యాన్ని మిల్లు గోడాన్ ల్లో దింపి వేశారు.అప్పటికి సమస్య సానుకూలంగా పరిష్కారం అయ్యింది.బాసూరు నీటి సంఘం అధ్యక్షులు కిమిడి రామకృష్ణ, గ్రామ సర్పంచ్ సిర్లాపు గురువు నాయుడు,ఆ గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున రైతులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వావిలపల్లి రమణమూర్తి, కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు కిమిడి రామ్మూర్తి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తహసీల్దార్ కార్యాలయంలో దేశ నాయకుల విగ్రహావిష్కరణ



**లక్కవరపుకోట, డిసెంబర్ 9 (మేజర్ న్యూస్) :** లక్క వరపు కోట మండల కేంద్రం లో గల తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ కోరాడ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఉద్యోగులు దాతలు సహాయం తో ఏర్పాటు చేసిన దేశ నాయకుల విగ్రహావిష్కరణ ఉత్సవం లా మంగళవారం ఘనంగా నిర్వహించగా ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ రాం సుందర్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు అలాగే ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో కీర్తిప్రతిష్టలను ప్రపంచానికి చాటిచెప్పిన స్వాతంత్ర్య సమరయోధులు, దేశ నాయకులైన మహనీయుల్ని నిత్యం స్మరించుకోవడం అందరి బాధ్యత అని కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి,అన్నారు ముందుగా కార్యాలయ ప్రాంగణంలో దాతల సహకారంతో ఏర్పాటుచేసిన అల్లూరి సీతారామరాజు, మహాత్మా గాంధీ, బి.ఆర్.అంబేద్కర్, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, పొట్టి శ్రీరాములు, స్వామి వివేకానంద, గిడుగు రామ్మూర్తి, గురజాడ అప్పారావు, మదర్ థెరిసా, సావిత్రిబాయి పూలే, మహాత్మ జ్యోతిరావుపూలే, ఏపీజే అబ్దుల్ కలాం వంటి 13మంది మహనీయుల విగ్రహాలను కలెక్టర్ చేతులమీదుగా ఆవిష్కరించారు. విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా విగ్రహ దాతలను, కార్యాలయ అభివ ృద్ధిలో భాగంగా ఏర్పాటు చేసిన టైల్స్, హైమాస్ట్ లైట్లు ఏర్పాటుకు అవసరమైన మెటీరియల్ అందజేసిన 20 మంది దాతలను కలెక్టర్ రామసుందర్ రెడ్డి అభినందించారు.

తహసీల్దార్ కార్యాలయాన్ని సర్వంగసుందరంగా తీర్చిదిద్దేందుకు కృషిచేసిన తహసీల్దార్ కోరాడ శ్రీనివాసరావును కలెక్టర్ రామసుందర్ రెడ్డి, ఆర్డీఓ డి.కీర్తి, ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, మండలంలోని ప్రజలు అభినందించి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మాట్లాడుతున తహసీల్దార్ కోరాడ శ్రీనివాసరావు ఎక్కడ పని చేసినా తన ప్రత్యేకతను చాటు కుంటూ ఇటు నిజాయితీగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించడం తో పాటు కార్యాలయ అభివ ృద్ధికి కృషి చేస్తూ వున్నారు అని ఇటువంటి అధికారి మండలం లో మరి కొంత కాలం ఉంటే బాగుండేది అని ప్రమోషన్ పై డిప్యూటీ కలెక్టర్ గా వెళ్లి పోతున్నారు అని ఇటువంటి అధికారి ఏ ప్రాంతం లో పని చేస్తే ఆ ప్రాంతం ప్రజలకు తప్పక న్యాయం జరుగుతుంది అని అన్నారు ఇతను చేసిన ఈ కార్యాలయం మార్పు చరిత్ర లో మిగిలి పోవడమే కాకుండా రానున్న అధికారులకు మార్గదర్శిగా ఉంటుంది అని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో స్టీల్ ఎక్స్చేంజ్ ఇండియా లిమిటెడ్ పరిశ్రమ యాజమాన్య ప్రతినిధి పి.బాలక ృష?, మహామాయ కర్మగార యాజమాన్య ప్రతినిధి కమలాకర్ రెడ్డి, రాష్ట్ర దాసరి కార్పొరేషన్ చైర్మన్ పి.వి.రత్నాజీ, కొత్తవలస ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లునాయుడు, మాజీ జెడ్పిటీసి కరెడ్ల ఈశ్వరరావు, వైసీపి మండల అధ్యక్షుడు సింగపూర్ సత్యనారాయణ, మండలంలోని వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు నాయకులు, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మోడల్ పేపర్స్ ఉపయోగించుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలి

## – ఎంఈవో తిరుమల ప్రసాదరావు



**రామభద్రపురం, డిసెంబరు 9, మేజర్ న్యూస్ :** పదో తరగతి విద్యార్థులు మోడల్ పేపర్స్ ఉపయోగించుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని మండల విద్యాశాఖాధికారి అమిటి తిరుమల ప్రసాదరావు కోరారు. మండల విద్యాశాఖ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ఎస్ఎస్సీ మోడల్ పేపర్ను విడుదల చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా ఈ పేపర్ను ఉపయోగించుకొని అధిక మార్కులు సాధించాలని సూచించారు. విద్యారంగానికి యుటీఎఫ్ చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు. యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిషా?తులైన విషయ నిపుణులతో తయారు చేయబడ్డ ఈ ఎస్ఎస్సీ మోడల్ పేపర్లు ఎంతగానో విద్యార్థులకు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో యుటీఎఫ్ జిల్లా సహాయ అధ్యక్షులు ప్రసన్నకుమార్, రామభద్రపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంగపండు గోపాలనాయుడు, ఉపాధ్యాయులు కృష్ణవేణి, వెంకటరావు, ధనంజయరాజు, ప్రసాదరావు, శంకరరావు, సత్యారావు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# జాతీయ గ్రామీణ జీవనోపాదుల సంఘాలకు శిక్షణ



**కొత్తవలస (మేజర్ న్యూస్) :** స్థానిక వెలుగు8 మండల కార్యాలయంలో ఎపిఎం ఎ.వెంకటరమణ ఆధ్వర్యంలో మండల సమాఖ్య కార్యవర్గ సభ్యులకు విజన్ బిల్డింగ్‌పై మండల స్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వెలుగు–జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అదనపు సంచాలకులు కెఎఓ.సావిత్రి సంస్థాగత నిర్మాణం ఎపిఎం వి.విశస్వశరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎపిడి మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడత కింద 10 మండల సమాఖ్యలను రెండవ విడత క్రింద 4 మండల సమాఖ్య లు మూడవ విడత క్రింద 3 మండల సమాఖ్యలు మోడల్ గా తయారు చేయడానికి జాతీయ గ్రామీణ జీవనోపాధుల మిషన్ కు ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. 2 వ విడత క్రింద కొత్తవలస మండలాన్ని మోడల్ గా తయారు చేయడడానికి తీసుకోవడం జరిగింద న్నారు.రాబోయే 5 సంవత్సరాలలో సంస్థలను బలోపేతం చేయాడానికి, వారు అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించాలి, నాయకత్వ బలోపేతం, మహిళా నాయకుల సామర్థ్యలు పెంపు మొదలగు విషయాలపై చర్చించారు అదేవిధంగా సమాఖ్య స్థాయిలో ప్రాధాన్యతలను గుర్తించి, సమగ్ర కార్యాచరణ ప్రణాళిక తయారు చేసి, దీని ద్వారా బిజినెస్ డెవలప్మెంట్ ప్లాన్ తయారు చేసుకొని వాటిని అమలు చేయడం ద్వారా భవిష్యత్ లో సంస్థలు బలోపేతం చేయడానికి అవకాశం ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు సి ఎచ్ లక్ష్మి ప్రసన్న, ఎల్.సి.అబద్దం, సిసి లు అప్పలస్వామి, అప్పలనాయుడు, భారతి, మండల సమాఖ్య మెంబర్లు, విఓఏలు తదితరులు పాల్గొన్నారు.

# చదువుకున్న పాఠశాలకు మైక్ సెట్ వితరణ



**కొత్తవలస, డిసెంబర్ 8 (మేజర్ న్యూస్) :** తను విద్య అభ్యసించిన పాఠశాలకు ఎంతో కొంత సహాయం చేయాలని ఉద్దేశంతో పూర్వపు విద్యార్థి ఆ పాఠశాలకు మైక్ సెట్ ను వితరణ చేశారు. వివరాలు ఎలా ఉన్నాయి కొత్తవలస పట్టణానికి చెందిన డాక్టర్ బెల్లాన రవిశంకర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తవలస లో 1977 --1982లో 6 నుండి10 వరకు విద్యా సంవత్సరంలో ఈ పాఠశాలలో చదివి ఉన్నత స్థాయికి వచ్చినందుకు పాఠశాలకు కొంతైనా ఉపయోగపడాలనే లక్ష్యంతో అలాగే పాఠశాలకు మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈశ్వరరావు. మరి కొంతమంది అధ్యాపకుల సమక్షంలో మైక్ సెట్‌ను అందజేశారు. అలాగే గతంలో కూడా ఇదే విద్యార్థి పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు దాహం తీర్చేందుకు ఆర్వో వాటర్ ప్లాంట్ ను కూడా పాఠశాలకు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు ఈశ్వరరావు మాట్లాడుతూ చదువుకున్న పాఠశాలలో మరువకుండా ఇలాంటి సహాయ సహకారాలు అందించడం ఆనందంగా ఉందని అన్నారు.

# ఉత్సాహంగా గీతంలో "స్మార్ట్ ఇండియా హ్యాకథాన్"

● పర్యవేక్షణకు ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎఐసిటిఇ అధికారులు





**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** దేశంలోని యువతలో వినూత్న ఆలోచనలను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఇన్నోవేషన్ సెల్ మరియు అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఎఐసిటిఇ) జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న "స్మార్ట్ ఇండియా హ్యాకథాన్" ఫైనల్ పోటీలు గీతంలో ఉత్సాహ పూరిత వాతావరణంలో కొనసాగుతున్నాయి. కాగా పోటీలను పర్యవేక్షించడానికి ఎఐసిటిఇ అధికారులు, సిద్దార్థ శర్మ, రంగనాథ్‌ఓజా పాటు ఎన్‌డిఆర్‌ఎఫ్ అధికారులు సుకేందు దత్తా, రిషిమహజన్, రంజిత్ కుమార్ మిశ్ర, అరవిందు కుమార్, ఇండోటిబిటెన్ బోర్డర్ పోలీస్ డిఐజి పవన్ మాలిక్, డిప్యూటీ కమాండెంట్ గౌతమ్‌కుమార్, ట్రైనీటెక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటీవ్ డైరక్టర్ వి.సత్యేంద్ర, కృత్రిమ మేధ నిపుణుడు సూరజ్ వంక, గీతం ప్రొఫెసర్‌లు ఆర్.రాజేశ్వరరెడ్డి, క్రాంతికిరణ్ మంగళవారం హాజరయ్యారు. స్మార్ట్‌ఇండియా హ్యాకథాన్ పోటీలకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి 25 విద్యార్థి బృందాలు, 171 యువతీ యువకులు పాల్గొన్నారు. విశాఖ పర్యవేక్షకుడిగా వ్యవహరిస్తున్న గీతం విడిసి కోచ్ బి.రాజ్‌కుమార్ మాట్లాడుతూ గీతం పోటీలలో పాల్గొనే జట్లు నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్‌డిఆర్‌ఎఫ్) మరియు ఇండోటిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటిబిపి) కి సంబంధించిన 5 అంశాలపై పరిష్కార మార్గాలు తెలసాల్సిందిగా కోరామన్నారు. దేశ వ్యాప్తంగా 60 విద్యాలయాలలో జరుగుతున్న స్మార్ట్‌ఇండియా హ్యాకథాన్ పోటీలలో పాల్గొంటున్న యవతను ఉద్దేశించి కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి డాక్టర్ సుకంతా మజుందర్ మంగళవారం విద్యార్థులతో వర్చ్యువల్‌గా ప్రసంగించారు. న్యాయ నిర్ణేతల సమక్షంలో స్మార్ట్‌ఇండియా హ్యాకథాన్ జట్ల ఆలోచనలను పరిశీలించి ఈ నెల 12వ తేదీన విజేతలను ప్రకటిస్తారు.

# జీవీఎంసీ 8వ వార్డు లో ఎస్ ఐ ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

**సాగర్ నగర్, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 8వ వార్డు పరిధిలో గొల్లలఎండాడ లో మంగళవారం ఎస్ ఐ ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం – 2వ రోజు శ్రీనివాస ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ యొక్క ఎన్ఎస్ఎస్ యూనిట్ యెండాడ పార్క్ మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో "క్లీన్.. గ్రీన్" అనే థీమ్తో దాని ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం యొక్క 2వ రోజును నిర్వహించారు. ఈ రోజు కార్యక్రమంలో భాగంగా, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గొల్లల యెండాడ పార్క్లో విస్తృతమైన శుభ్రతా డ్రైవ్ను నిర్వహించారు, వ్యర్థ పదార్థాలను తొలగించడం, కలుపు మొక్కలను తొలగించడం మరియు సహజ వాతావరణాన్ని పునరుద్ధరించడం జరిగింది. ఒక ప్లాంటేషన్ డ్రైవ్ కూడా నిర్వహించబడింది, ఈ సమయంలో స్వచ్ఛంద సేవకులు పచ్చదనం మరియు పర్యావరణ స్థిరత్వాన్ని ప్రోత్సహించడానికి వివిధ మొక్కలను నాటారు. తరువాత మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఈ బృందం కార్యకలాపాలను కొనసాగించింది, అక్కడ స్వచ్ఛంద సేవకులు పాఠశాల పిల్లలతో నిమగ్నమై వారిని మొక్కల పెంపకం కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. చిన్న వయస్సులోనే పర్యావరణ బాధ్యతను పెంపొందించడానికి, మొక్కలను సంరక్షించడానికి మరియు పర్యావరణ అనుకూల పద్ధతులను అనుసరించడానికి విద్యార్థులను ప్రోత్సహించారు. సిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వి. సాయి ప్రశాంత్ క్లీన్.. గ్రీన్ చొరవలో చురుకుగా పాల్గొన్నారు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సమాజ సంక్షేమానికి తోడ్పడటం కొనసాగించాలని ప్రేరేపించారు. పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాముఖ్యతను మరియు పరిశుభ్రమైన, పచ్చని భవిష్యత్తును




రూపొందించడంలో విద్యార్థుల పాత్రను ఆయన హైలైట్ చేశారు. సిమ్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ యు. లారెన్స్ కూడా స్వచ్ఛంద సేవకుల ప్రయత్నాలను ప్రశంసించారు మరియు సామాజికంగా బాధ్యతాయుతమైన పౌరులను నిర్మించడంలో ఇటువంటి చొరవల ప్రభావాన్ని నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జి. సుధాకర్ నాయకత్వంలో విజయవంతంగా సమన్వయం చేయబడింది, ఆయన కార్యకలాపాల అంతటా స్వచ్ఛంద సేవకులకు మార్గనిర్దేశం చేశారు, సజావుగా అమలు మరియు అర్థవంతమైన భాగస్వామ్యాన్ని నిర్ధారించారు.అధ్యాపక సభ్యులు, పాఠశాల సిబ్బంది మరియు స్థానిక సమాజ ప్రతినిధులు తమ మద్దతును అందించారు, ఈ కార్యక్రమం ప్రభావవంతంగా మరియు స్ఫూర్తిదాయకంగా మారింది.సిమ్స్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఇటువంటి పరివర్తనాత్మక కార్యక్రమాల ద్వారా సమాజ సేవ, పర్యావరణ పరిరక్షణ మరియు సామాజిక బాధ్యత పట్ల తన నిబద్ధతను కొనసాగిస్తోంది.

# ఈ నెల 10 నుంచి 21వరకు టెట్ పరీక్షలు

**విశాఖసిటీ, డిసెంబర్ 09, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఉపాధ్యాయ అర్హత పరిక్ష (ఎపి టెట్)– అక్టోబర్ 2025 నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. ప్రేమ్ కుమార్ తెలిపారు.విశాఖపట్టణం జిల్లాలో 11 కేంద్రాలుండగా, అనకాపల్లి జిల్లా మాకవరపాలెంలో ఒక కేంద్రం ఉందని పేర్కొన్నారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులతో కలిసి మొత్తం 26,248 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు వివరించారు.పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై వివిధ విభాగాల అధికారులతో మంగళవారం కలెక్టరేట్ వీసీ హాలులో సమీక్షించిన ఆయన పలు వివరాలను వెల్లడించారు. పరీక్ష నిర్వహణలో అందరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.కేంద్రాల్లో కలిపి మొత్తం 121 మంది స్రైబ్స్ ఉన్నారని, దానికి తగ్గట్లు ఏర్పాటు చేసుకోవాలని ఆయా కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. పర్యవేక్షణ కొరకు అధికారులను నియమించామని, డీఈవో కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్ డెస్కు కూడా ఏర్పాటు చేశామని డీఈవో వెల్లడించారు. అధికారులు గానీ, పరీక్ష రాసే అభ్యర్థులు గానీ సహాయం కోసం 9177292969,9618584051,8328524861 ఫోన్ చెయ్యాలి. ఈ నెల 10 నుండి 21 వరకు ఈ దిగువన తెలిపిన 12కేంద్రాలలో ఉదయం 9.30 నుండి 12.00 వరకు మధ్యాహ్నం 2.30 నుండి 5.00 గంటల వరకు కంప్యూటర్ టెస్ట్ ద్వారా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ప్రకటనలో తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులందరూ ఈ దిగువ తెలిపిన విషయాలు గమనించాలని డి ఇ ఒ కోరారు.

1. అందరూ వారి యొక్క హాల్ టికెట్ తో పాటు ఏదైనా ఒరిజినల్ ఐ డి ప్రూఫ్ (ఆధార్, పాన్, ఓటర్ కార్డ్)ను తప్పని సరిగా తీసుకొని రావాలి.

2. పరీక్ష ఆన్లైన్ (కంప్యూటర్) ద్వారా జరగడం వల్ల అభ్యర్థులు తప్పనిసరిగా 30 నిమషాల ముందుగా కేంద్రానికి చేరుకోవాలి. ఒక్క నిమషం అలస్యమయిన అనుమతించబడదు. 3. విహెచ్/పిహెచ్ అభ్యర్థులకు సహాయకులను సెంటర్ వద్ద ఏర్పాటు చేయడం జరుగుతుంది. 4. విహెచ్/పిహెచ్ అభ్యర్థులకు 50 నిమషాలు అదనపు సమయం ఇవ్వబడును. 5. స్మార్ట్ వాచ్, సెల్ఫోన్, కాల్యులేటర్ పరికరాలు అనుమతించబడవు. 6. పరీక్షకు సంబంధించి ఏదైనా సందేహాలు మరియు సమస్యలు నివృత్తి కొరకు ఈ క్రింది ఫోన్ నంబర్లకు మరియు అభ్యర్థికి సంబంధించి హాల్ టికెట్ / నామినల్ రోల్ నందు జరిగిన తప్పుల సవరణకై ఈ క్రింది పేర్కొన్న డాక్యుమెంట్ నకలు సంబంధిత పరీక్ష కేంద్రాల డిపార్టుమెంట్ అధికార్లకు సమర్పించవలసినదిగా కోరడమైనది.

1. పేరు, ఇంటి పేరు మరియు పుట్టిన తేదీ కొరకు ఎస్ ఎస్ సి తత్సమాన పరీక్షకు సంబంధించిన మార్కుల జాబితా.

2. కుల మార్పు నకు సంబంధించి సంబంధిత అధికారి వారు జారీ చేసిన కుల దృవీకరణ పత్రం

3. స్త్రీ/పురుష సవరణకై ఏదైనా ఫోటో గుర్తింపు కార్డు (అభ్యర్థి పేరుతో).సమావేశంలో ఏడీ జి. గోపీ కృష్ణ, ఆర్ఐవో చంద్రశేఖర్, డిప్యూటీ డీఈవో సోమేశ్వరరావు, ఐ..పీఆర్, విద్యుత్, పోలీసు, వైద్యారోగ్య, ఆర్టీసీ, జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి విద్యార్థి కృషి చేయాలి




**విశాఖఎడ్యుకేషన్, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** పర్యావరణ పరిరక్షణకు ప్రతి విద్యార్థి మొక్కలు నాటి పెంచాలి ని ఋషికొండ ఎంపీపీ స్కూల్ హెచ్ఎం డి. పుణ్యవతి తెలిపారు. మంగళవారం ఎన్ఎస్ఎస్ కార్యకర్తలు గాయత్రి విద్యాపరిషత్ యుజీ, పీజీ అటానమస్ విద్యార్థులు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిభిరం ఏడవ రోజు ముగింపు సందర్భంగా ప్రధానోపాధ్యాయులు డి. పుణ్యవతి ముఖ్యఅతిథిగా హాజరై సామాజిక కార్యక్రమాలపై వివరించారు. విద్యార్థులు సెల్ ఫోన్ వాడకం తగ్గించాలని, అవసరమైనప్పుడు మాత్రమే సెల్ ఫోను వాడకం చేయాలన్నారు.మరో ముఖ్యవక్తగా డాక్టర్ డి. సంతోష్ కుమార్ మాట్లాడుతూ పాఠశాలలు, ఇంటి పరిసర నీయకుండా ఉండాలన్నారు. డెంగ్యూ ప్రాంతాల్లో వక్కరూ బాధ్యత తీసుకోవాలన్నారు. కొబ్బరి పెంకులు, ప్లాస్టిక్ బాటిల్స్ వంటి వాటిలో నీరు నిలువ ఉండకూండా చూడాలన్నారు. విద్యార్థులుకు డెంగ్యూ పై వివరించారు. ఈ ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిభిరం పురస్కరించుకుని గాయత్రి కళాశాల విద్యార్థులు డెగ్యూ నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్. రాజేష్ తదితరులు ఎన్ఎస్ఎస్ శిబిరంలో పాల్గొన్న వారికి సర్టిఫికేట్లు మెమోంటోలు అందజేసారు. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎఎంసీ లో లక్ష్యా 2025 క్రీడలు నిర్వహణ




**విశాఖఎడ్యుకేషన్, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:**ఆంధ్రామెడికల్ కళాశాల వార్షిక క్రీడలు క్రీడోత్సవం లక్ష్య 2025 ఘనంగా ముగిసింది. క్రీడా ముగింపు వేడుకకు ముఖ్యఅతిథిగాఎంఎస్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి. సతీష్ కుమార్, కిమ్స్ ఐకాన్ హాస్పిటల్స్ డాక్టరెకె.వి.ఎస్. ఎం సంధ్యాదేవి పాల్గొని క్రీడల్లో పాల్గొని విజేతలు అయిన వారికి బహుమతి ప్రధానం చేసారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు క్రీడా సదుపాయాలు వినియోగించుకుని వ్యాయామంతో పాటు క్రీడాకారులు గా రాణించాలన్నారు. అథ్లెటిక్స్ వ్యక్తిగతఛాంపియన్ పురుషులు విభాగంలో 19 పాయింట్లు సాదించి 2021 బ్యాచ్ మెడికల్ విద్యార్థి బి. కిరణ్ కుమార్, మహిళలు విభాగంలో బి. సంజనా 2022 అథ్లెటిక్స్ వ్యక్తిగత ఛాంపియన్ సాదించారు. పురుషులు, మహిళల విభాగంలో ఛాంపియన్గా 83 పాయింట్లుతో 2021 బ్యాచ్ నిల్చింది. సమగ్ర గేమ్స్, స్పోర్ట్స్ ఓవరాల్ ఛాంపియన్ షిప్ 2021 బ్యాచ్ 198 పాయింట్లు సాదించి విజేతగా నిల్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆంధ్రామెడికల్ కళాశాల అదనపు డిఎంఈ డాక్టర్ ఐ వాణీ, సూపరిండెంట్ అదనపు డిఎంఈ కేజీహెచ్ డాక్టర్ ఏ కృష్ణవేణి, వైస్ ప్రిన్సిపల్ జనరల్ డాక్టర్ వి. మన్మధూవు, వైస్ ప్రిన్సిపల్ అకాడమిక్ డాక్టర్ ఆర్. సునీల్ కుమార్, స్పోర్ట్స్ వైస్ ప్రెసిడెంట్తోపాటు స్పోర్ట్స్ సెక్రటరీ 2021 బ్యాచ్ ఎన్ భానుసతీష్, ఎఎంసీ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఎంఎస్ఎస్ పాత్రుడు పిహెచ్డ్, అసోసియేట్ స్పోర్ట్స్ సెక్రటరీ 2021 బ్యాచ్ ఐ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# మహిళా పోలీసుల పట్ల సిపి ప్రత్యేక దృష్టి..

- పోలీసు మైదానం లో నగర మహిళా పోలీసులతో సమావేశం
- మహిళా పోలీస్ యొక్క విధులకు ఆకాశమే హద్దు..సీపీ
- ప్రతి మహిళ పోలీసు భద్రత.. నాది బాధ్యత..

- సీపీ శంఖబత్రబాగ్చి



(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

మహిళా పోలీసుల పట్ల విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ప్రత్యేక ద ృష్టి సారించారు.మంగళవారం నగర పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి ఆధ్వర్యంలో నగర ఆర్మ్డ్ రిజర్వ్ మైదానం లో నగర మహిళా పోలీసులతో సమావేశం నిర్వహించడం జరిగింది.పోలీసులతో కలిసి మహిళా పోలీసులు విధులు నిర్వహించడం, మహిళా పోలీసులకు ఏఏ విధులు కేటాయించాలో నిర?యించి తగు కార్యాచరణ ప్రణాళికను రూపొందించుటకు ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో సీపీ తో పాటుగా నగర పోలీసు ఉన్నతాధికారులు, జీవీఎంసీ అధికారులు, సుమారుగా 430 మంది మహిళా పోలీసులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ మాట్లాడుతూ తాను ఇచ్చిన నెంబర్ 7995095799 కు మహిళా పోలీసులు చాలా మంది ఫోన్ చేసి వారితో ఒక మీటింగ్ పెట్టమని వారు కూడా పోలీసులతో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేయగా సదరు విషయం డీజీపి ఆఫీస్ నందు అడిగి, డీజీపి ఆఫీస్ వారి ఆదేశాల మేరకు ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. పోలీసులతో కలిసి మహిళా పోలీసులు కూడా పని చేయాలని తెలుపుతూ మహిళా పోలీసులకు క్రింది 10 ప్రతిపాదిత విధులు తెలియజేశారు. మహిళా పోలీస్ యొక్క విధులకు ఆకాశమే హద్దు అని పేర్కొన్న వైజాగ్ సిటీ పోలీస్ కి మంచి పేరు ఉందన్నారు. ఇంకా మంచి పేరు తీసుకురావడానికి మనం కలిసి ప్రయత్నం చేద్దామని చెప్పారు. అందరం కలిసి పని చేద్దాం అని, పగలు రాత్రి క ృషి చేద్దాం అని తెలుపుతూ వైజాగ్ నగరంలో పనిచేస్తున్న ప్రతి మహిళా పోలీస్‌కి హ ృదయపూర్వకంగా, మనసూర్తిగా అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని తెలిపారు. అనంతరం మహిళా పోలీసులలో కొందరు తమ సమస్యలను ( ట్రాన్స్ఫర్లు, ఐ.డి కార్డు, డ్యూటీలు) సీపీ ద ృష్టి కి తీసుకు రాగా, వాటిని సీపీ పరిశీలించి, సంబంధిత అధికారులతో చర్చించి వాటి పై త్వరలో ఒక పరిష్కారం చూపుతామని తెలియజేయడం జరిగింది. మహిళా పోలీసుల పట్ల ప్రత్యేక ద ృష్టి సారించి, తమతో సమావేశం ఏర్పాటు చేయడం పట్ల మహిళా పోలీసులు సీపీ కి తమ హ ృదయ పూర్వక క ృతజ్ఞతలు తెలియ జేశారు.




## మహిళలకు డివిజనల్ రైల్వే హాస్పిటల్ ఫ్రీ క్యాన్సర్ స్క్రీనింగ్,హెల్త్ అవేర్నెస్ ప్రోగ్రామ్



**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** ఈస్ట్ కోస్ట్ రైల్వే డి ఆర్ ఏం లలిత్ బోహ్రా మాట్లాడుతూ వాల్టేర్ డివిజన్ మెడికల్ డిపార్ట్‌మెంట్ లో మంగళవారం ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ హెల్త్ అవేర్నెస్ ప్రోగ్రామ్‌ను నిర్వహించిందని, మెడికోవర్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ సహకారంతో నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమం ఈస్ట్ కోస్ట్ రైల్వే మహిళా సంక్షేమ సంస్థ వాల్టేర్ డివిజన్ సభ్యులు ఫ్యామిలీ కోసం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించబడింది. ఈ అవగాహన కార్యక్రమం క్యాన్సర్, న్యూరోలాజికల్, కార్డియోలాజికల్ ఎండోక్రైన్ ఆరోగ్య సమస్యలను పరిష్కరించింది. దీనిని డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా ఈస్ట్ కోస్ట్ విమెన్ సొసైటీ అధ్యక్షురాలు జ్యోత్స్నా బోహ్రా ప్రారంభించారు. మెడికోవర్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ సహకారంతో చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ డి శరత్ బాబు మార్గదర్శకత్వంలో రైల్వే డాక్టర్ల బృందం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఎ డి ఆర్ ఏం ఆపరేషన్స్ కె రామ రావు ఈ కార్యక్రమంలో హాజరయ్యారు. క్లిటికల్ హెల్త్ ఇష్యూల గురించి సభ్యులకు అవగాహన కల్పించడం మరియు నాణ్యమైన వైద్య సలహా చికిత్సా ఎంపికలకు కల్పించడం ఈ కార్యక్రమం లక్ష్యం. మహిళా పాల్గొనేవారి మొత్తం ఆరోగ్యాన్ని అంచనా వేయడానికి ఎక్సిక్యూటివ్ ఆరోగ్య తనిఖీ కూడా నిర్వహించబడింది, .

## విజన్ బిల్డింగ్‌లో మహిళా సంఘాలకు శిక్షణ ప్రారంభం

### మహిళల అభివృద్ధికి స్పష్టమైన ప్రణాళిక అవసరం డిపిఎం : వైదేహి



**ఆనందపురం, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండల మహిళా సమాఖ్య భవనంలో మహిళా సంఘాల సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకొని విజన్ బిల్డింగ్‌పై శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ (డిపిఎం) వైదేహి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక తప్పనిసరి అని ఆమె అన్నారు.నాలుగు రోజుల పాటు కొనసాగనున్న ఈ శిక్షణా కార్యక్రమంలో భాగంగా తొలి రోజు ప్రధాన వక్తగా పాల్గొన్న వైదేహి, రానున్న ఐదేళ్లలో గ్రామ సమాఖ్యలు, మండల సమాఖ్యలు వ్యాపారాభివృద్ధిలో అగ్రగాములుగా నిలవాలంటే వ్యక్తిగత కల, కుటుంబ కల, గ్రామ కలలను సమన్వయం చేసే విధంగా స్పష్టమైన విజన్ ప్లాన్ రూపొందించుకోవాలని సూచించారు. ఆర్థిక స్వావలంబన దిశగా మహిళా సంఘాలు చురుకుగా పని చేయాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ శిక్షణా కార్యక్రమం మండల ఏపిఎం ఎస్తేరు రాణి పర్యవేక్షణలో జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎల్‌సీసీ కృష్ణమూర్తి నాయుడు, మండల సీసీలు అప్పలనాయుడు, జానకీ, రమణమ్మ, మణి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించండి

### జీవీఎంసీ సీఎంఎచ్ఓ డాక్టర్ నరేష్ కుమార్



**విశాఖపట్నం, డిసెంబర్ 09, మేజర్‌న్యూస్:** ప్రజా ఆరోగ్యపు అధికారులు పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి నరేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో




జీవీఎంసీ సహాయ వైద్యాధికారులు, శానిటరీ సూపర్వైజర్లు, పలువురు శానిటరీ ఇన్స్పెక్టర్, తో సమీక్ష నిర్వహించగా జూమ్ యాప్ ద్వారా పలువురు శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయం వార్డు శానిటేషన్ ,ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి మాట్లాడుతూ నగరంలో పారిశుధ్యంలో ఎటువంటి అలసత్వం వహించరాదని, ప్రతిరోజు డోర్ టు డోర్ చెత్త సేకరణ క్లాప్ వాహనాల ద్వారా చేపట్టాలని, అధికారులు సిబ్బంది నిర్ణీత సమయానికే విధుల్లో ఉండి పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. అధికారులు ముందుగా సిబ్బంది హాజరును పరిశీలించి వారికి కేటాయించిన ప్రాంతాల్లో విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డుపై పశు సంచారం లేకుండా చూడాలని, పందులు, కుక్కల నియంత్రణకు తగు చర్యలు తీసుకోవాలని వెటర్నరి అధికారులను ఆదేశించారు. నగరంలో దోమలు వృద్ధి చెందకుండా ఎప్పటికప్పుడు ఫాగింగ్, స్ప్రేయింగ్ చేపట్టాలని అలాగే ప్రతి శుక్రవారం డ్రైడే పాటించే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. పురమిత్ర యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, పౌర సేవలు పొందేందుకు పురమిత్ర యాప్ పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. నగరంలో ఉన్న పలు దుకాణాలకు ట్రేడ్ లైసెన్సులు వసూలు చేయాలని, కొత్తగా ఏర్పాటుచేసిన దుకాణాలను గుర్తించి వాటికి ట్రేడ్ లైసెన్స్ లను విధించి వాటిని వసూలు చేయాలని ఆదేశించారు.

## కణమాం లో అకస్మాత్తుగా పర్యటించిన డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ నిర్మలాదేవి



**ఆనందపురం, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండల పరిధిలో డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ నిర్మల దేవి మంగళవారం గండిగుండం,కణమాం. ముచ్చర్ల పంచాయతీలను ఆకస్మిక తనిఖీ చేశారు. కణమాం సచివాలయం లో సచివాలయం స్టాఫ్ తో రివ్యూ మీటింగ్ జరిపి టైమ్ కి అందరూ సచివాలయం రావాలని . అలాగే వివిధ సర్వే లపై రివ్యూ ఆడికి తెలుసుకున్నారు .తర్వాత పంచాయతీ యొక్క హౌస్ టాక్స్. స్వామిత్వ సర్వే గురించి వివరాలు కణమాం పంచాయతీ డెవలప్మెంట్ అధికారి కుమార్ నీ అడిగారు.కణమాం పంచాయతీ లో ఉన్న యాత కణమాం లో డోర్ టు డోర్ కలెక్షన్ దగ్గర ఉండి పర్వేక్షించారు.కొంత మంది కుక్కల బెడద గురించి నిర్మాదేవి గారికి చెప్పగా, కణమాం పంచాయతీ డెవలప్మెంట్ అధికారి కుమార్ కి ఈ సమస్య ను పరిష్కరించమని ఆదేశించారు. తర్వాత గోరింట లో గల చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలన చేసి తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో గ్రామ సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

# హెల్త్ డొమైన్,లీ ఫార్మా అధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం

- పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలి
- ఎముకలు బలంగా ఉండే విధంగా జాగ్రత్తలు వహించాలి

: ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి

**విశాఖపట్నం, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** ప్రతి వ్యక్తి రోజు ఆహారం పట్ల శ్రద్ధ వహించాలని, పోషకాలు కలిగి ఆహారం తీసుకునేందుకు దృష్టి పెట్టాలని, ఎముకల గట్టి పడేందుకు డాక్టర్ల సూచనల తీసుకోవాలని లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి పేర్కొన్నారు. లీ హెల్త్ డొమైన్, లీ ఫార్మా లిమిటెడ్ సహకారంతో ఎస్,ఎస్,ఎస్,ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించింది. ఈ శిబిరంలో, ఆంత్రోపోమెట్రిక్ కొలతలు, చేతి పట్టు బలం, శరీర కూర్పు, ఎముకల ఖనిజ సాంద్రత, డాక్టర్ కన్సల్టేషన్ మరియు పోషకాహార నిపుణుల కన్సల్టేషన్ వంటివి నిర్వహించారు. డాక్టర్లు మరియు పోషకాహార నిపుణులు నివేదికలను పరిశీలించి, ఆరోగ్యకరమైన జీవనశైలిని నిర్వహించడానికి వైద్య సలహాలు మరియు పోషకాహార మార్గదర్శకాలను అందించారు. ఈ కార్యక్రమంలో




లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలా రాణి మాట్లాడుతూ ప్రస్తుతం అందరు నాణ్యమైన,ఆరోగ్యవంతమైన జీవన సరళిని అలవర్చుకునేందుకు శ్రద్ధ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ కోఆర్డినేటర్లు సరోజిని, జయలక్ష్మి, డాక్టర్ రాధిక కిరణ్, పోషకాహార నిపుణురాలు మాధురి, జి. ఎన్. ఎం భాగ్యలత మరియు లీ ఫార్మా బృందం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి




- ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బెండి నర్సింగరావు

**టెక్కలి, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** ప్రెస్ క్లబ్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బెండి నర్సింగరావు పేర్కొన్నారు. మండలంలోని స్థానిక తొలిసురిపల్లి తోటలో ప్రెస్ క్లబ్ ( ఏపీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో మంగళవారం వనభోజన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీయూడబ్ల్యూజే మరియు ఐజేయు కార్యవర్గ నల్లి ధర్మారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రెస్ క్లబ్ మరియు యూనియన్ బోలోపేతానికి ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని అన్నారు. జిల్లాలో యూనియన్ కి ప్రధానమైన మండలం టెక్కలి మండలం అని అన్నారు. జిల్లా నాయకులకు ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం నూతన కార్యవర్గ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా బెండి నర్సింగరావు, ఉపాధ్యక్షులు గుంట చంద్రశేఖర రావు, నర్సిపురం శేఖర్, కార్యదర్శిగా జర్జాన రాంజీ, సహాయ కార్యదర్శులుగా చంద్ర, బగాది రామకృష్ణ, పోలాకి తేజేశ్వరరావు, కోశాధికారిగా కూన.రమేష్, ఆర్గనైజేషన్ కార్యదర్శులుగా తుప్పల శ్రీనివాసరావు, అట్టాడ శ్రీధర్, కార్యవర్గ సభ్యులు దుర్యోధన, పాపారావు, దవల వెంకటేష్, సంజయ్, టోంపల భాస్కర్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులుగా రాజేష్, కార్యదర్శిగా ఉదయ్ కుమార్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యన్ ఈశ్వరరావు, ఎంవి మల్లేశ్వరరావు, సనపల రమేష్, చైతన్య, కుంచు చిన్నారావు, చౌదరి సత్యనారాయణ, ఆర్టివి నాయుడు, బాలు, వాసు, సీనియర్ పాత్రికేయులు ఎస్ విశ్వనాథం, సుంకు గోపీనాథ్, హనుమంతు రామరాజు, మరియు యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఓబీసీ మోర్చా రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్

: సింగపూర్ వెంకటరమణ

**శ్రీకాకుళం, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ గా సింగపూర్ వెంకటరమణను నియమించారు. ఆయన మాట్లాడుతు నాపై నమ్మకముంచి నాకు ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్ కి,జాతీయ ఓబిసి మోర్చా అధ్యక్షులు డా.కె.లక్ష్మణ్, రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జి కి, రాష్ట్ర ఓబిసి మోర్చా అధ్యక్షులు గోపిశ్రీనివాస్ రొంగలకి, రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు పైడా వేణుగోపాలంకి, రాష్ట్ర పదాధికారులకు, జిల్లా అధ్యక్షులకు,కార్యకర్తలకు నాయొక్క హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



## కోటి సంతకాల సేకరణలో ధర్మాన రామ్ మనోహర్



**శ్రీకాకుళం, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం కార్పొరేషన్ పరిధి 20వ డివిజన్ రెల్ల వీధిలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం లో యువనాయకులు ధర్మాన రామ్ మనోహర్ నాయుడు పాల్గొన్నారు. వారితో పాటు పట్టణ అధ్యక్షులు సాధు వైకుంఠం, స్టేట్ SEC మెంబర్ చల్ల శ్రీనివాస్ , వార్డు ఇంచార్జి వానపల్లి రమేష్, బుంగ గంగాధర్, జయంత్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ బగ్గు అసిరి నాయుడు, బీసీ సెల్ అధ్యక్షులు గద్దిబోయిన కృష్ణ, మున్సిపల్ వింగ్ అధ్యక్షులు కింజరాపు రమేష్, టౌన్ యువజన అధ్యక్షులు మేడిపల్లి భారత్వాజ్, తారక్ స్వామి, జాలగడుగుల శ్రీను, యెంద రమేష్, అర్జీ ఈశ్వర్, గుడ్ల దామోదర్, కరమ్ చందు, కళ్యాణచక్రవర్తి, సంతోష్, వాసు, ఈశ్వర్ స్వామి, అప్పు యాదవ్, కిల్లి నాగు, వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు ,మహిళలు యువత అందరూ పాల్గొన్నారు.

## బాల్యం నుండే పుస్తకాలు అలవాటు చేసుకోవాలి

- టెక్కలి సర్కులర్ ఇన్స్పెక్టర్ అంబటి విజయ్ కుమార్



**టెక్కలి, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** బాల్యం నుండే పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని సీఐ అంబటి విజయ్ కుమార్ అన్నారు. మండలంలోని స్థానిక అంబేద్కర్ కూడలి సమీపంలో ఏర్పాటుచేసిన విశాలాంధ్ర పుస్తక ప్రదర్శన ఆయన చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పుస్తకాలు చదవడం మరిచిపోతున్నారని, ఎక్కువ శాతం మొబైల్ ఫోన్ లో గడుపుతున్నారని అన్నారు. పుస్తకాలు చదవడం వలన మరింత విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని తెలిపారు. ఈ పుస్తక ప్రదర్శనను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు బిజెపి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ, విశాలాంధ్ర బ్యూరో సనపల రమేష్, విశాలాంధ్ర బుక్ హౌస్ మేనేజర్ రవి, విశాలాంధ్ర రిపోర్టర్ కూన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కోటి సంతకాలు

**సాగర్ నగర్, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** వైయస్సార్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కోటి సంతకాలు 8వ వార్డు అధ్యక్షుడు ఆధ్వర్యంలో జరిగిన సంతకాలను భీమిలి నియోజకవర్గం(చిన్న శీను) కుమార్తె .షోల్డర్స్ అధ్యక్షులు సిరమ్మకు భీమిలి నియోజకవర్గం కార్యాలయంలో పోల్ రెడ్డి సంతకాలు సేకరించి ఆమెకు అందజేశారు ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్.పవన్.గుంట బాలకృష్ణ. తదితరులు పాల్గొన్నారు



## నాగబాబు ఆధ్వర్యంలో జనసేన క్రియాశీలక సమావేశం



**నరసన్నపేట, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ ముఖ్య నాయకులు, ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు ఈనెల 13వ తేదీన శ్రీకాకుళం జిల్లా పర్యటన సందర్భంగా లావేరు మండల కేంద్రంలోని జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించే క్రియాశీలక కార్యకర్తలు నాయకుల సమావేశానికి నరసన్నపేట నియోజకవర్గ జనసేన కార్యకర్తలు నాయకులు, క్రియాశీలక సభ్యులు, మండల అధ్యక్షులు తప్పనిసరిగా హాజరవ్వాలని నరసన్నపేట నియోజకవర్గ ఇన్చార్జ్ బలగ ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. జనసేన శక్తిని గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు మరింత బలపరచే దిశగా ఈ సమావేశం కీలకంగా ఉంటుంది. అందరూ సమగ్రంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## ఎ్రవరంలో తాగునీటి సమస్య పరిష్కరించిన ఐద్వా సంఘం మహిళలు

**అచ్చుతాపురం, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** మండలంలో యర్రవరం గ్రామంలో వాటర్ సమస్య పరిష్కరించిన అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంగం ఐద్వా ఆధ్వర్యంలో ఈరోజు.



అచ్చుతాపురం మండలం ఎ్రవరం గ్రామంలో కొల్లాటి వారి వీధి లో 10 సంవత్సరా నుండి మూత పడిపోయిన బోర్ ని. మహిళా సంఘం పోరాటం చేసి ఐద్వా అనకాపల్లి జిల్లా అధ్యక్షులు పి మాణిక్యం. జాయింట్ సెక్రెటరీ ఆర్ లక్ష్మి. జాయింట్ సెక్రెటరీ గంగిరెడ్డి నారాయణమ్మ. పోరాటం చేసి మూత పడిపోయిన బోర్ ని. తెరిపించడం జరిగింది. గంగిరెడ్ల సత్యనారాయణ ఇంటి పక్కనే ప్రహరీ గోడకి హానికరం లేకుండా గోడ పక్కనే కొత్త బోరు వేయించి జిల్లా అధ్యక్షులు చేతుల మీద బోరు ఓపెనింగ్ చేయడం జరిగింది. ఎ్రవరం కొలనాటి వీధిలో ఇంటి కొళాయిలు వీధి కొళాయిలు లేక స్థానికంగా బోరు లేక ఆ స్థానిక మహిళలు చాలా ఇబ్బంది గురయ్యేవారు మహిళా సంఘం దృష్టికి తీసుకువచ్చి స్థానికంగా మంచిద సమస్య తీవ్రంగా ఉందని.. ఆ గ్రామ ప్రెసిడెంట్ రాము గారు పంచాయితీ సెక్రటరీ గారు ఆధ్వర్యంలో వాళ్ల పరిధిలో మహిళా సంఘం కూర్చొని మాట్లాడుకుని స్థానిక మహిళలతో. ఐద్వా స్థానిక కమిటీలో పోరాటం జరిగింది బోర్ వేయించి సమస్య పరిష్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటలక్ష్మి భవాని నూక రత్ కన్నయ్య అమ్మ లక్ష్మి అమ్మాజీ భవాని దేవి తదితరులు పాల్గొన్నారు.

## స్క్రబ్ టైపాస్ వ్యాధి పై ప్రజలకు అవగాహన కల్పించండి

**: ఎండిఓ మహేష్**



**రావికమతం, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** స్క్రబ్ టైపాస్ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎండిఓ మహేష్ కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఆరోగ్యశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, వెలుగు, విద్యాశాఖ అధికారులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాధి ఒరియాంటియా సుట్స్ గముషి అనే బ్యాక్టీరియా కొట్టడం వల్ల మానవులకు ఈ వ్యాధి సోకుతుందన్నారు. దీనికి చికిత్స అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలోని అందుబాటులో ఉందని తెలిపారు. అధికంగా తలనొప్పి, ఒంటిపై దద్దుర్లు, తీవ్రమైన జ్వరం ఉన్నవారు సమీప ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి తనిఖీ చేసుకోవాలని కోరారు. ఈ విషయాలను గ్రామాలలో అవగాహన సదస్సులు, ర్యాలీలు, దండోరా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ వ్యాధి సోకినవారు ఆందోళన చెందవద్దన్న భరోసా వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రజలకు కలుగజేయాలని ఆయన కోరారు.

## ఘనంగా నీలకంఠ స్వామి వార్షికోత్సవం



**మునగపాక, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** మండలం లో వెంకటాపురం గ్రామంలో గల శ్రీ నీలకంఠేశ్వర స్వామి సన్నిధిలో మూడవ వార్షికోత్సవం సందర్భంగా గ్రామ సర్పంచ్ సుందరపు తాతాజీ ఆధ్వర్యంలో చాలా ఘనంగా జరిగినది ఈ సందర్భంగా తాతాజీ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర కే ప్రసిద్ధి చెందిన నీలకంఠ స్వామి దర్శించుకుంటే కోరిన కోరికలుతీరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం అని అన్నారుఈ వార్షికోత్సవ సందర్భంగా సుందరపు కొండబ్బాయి కుటుంబ సభ్యులు సుందరపు వెంకట కాసుల బాబు లక్ష్మి దంపతులు మరియు సుందరపు మహాలక్ష్మి అమ్మ వారి ఆర్థిక సహాయంతో స్వామివారి సన్నిధిలో భారీ అన్న అన్న సంతర్పణ కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుందరపు వెంకట కనక అప్పారావు, సర్పంచ్ సుందరపు తాతాజీ, రాష్ట్ర విఆర్ఓ సంఘం నాయకులు బొమ్మరెడ్డిపల్లి శ్రీనివాసరావు,బుద్ధరాజు మాధవ వర్మ,కరణం రమేషు, పందూరు కనక అప్పారావు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితున్ని పరామర్శించిన రాష్ట్ర కాపు కార్పోరేషన్ డైరక్టర్ చిట్టిబాబు



**పాయకరావుపేట, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** అరట్లకోట గ్రామంలో సోమవారం జరిగిన అగ్ని ప్రమాదంలో మలకా నూకయ్య పూరిళ్లు దగ్ధమైయింది. ఈ విషయాన్ని టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు కట్టా శ్రీను ద్వారా తెలుసుకున్న రాష్ట్ర కాపు కార్పోరేషన్ డైరక్టర్ చిట్టిబాబు నూకయ్యను పరామర్శించి 25 కేజీల బియ్యం బస్తా,నగదు అందజేసారు. ఈ కార్యక్రమంలో మజ్జురి నారాయణరావు,తెలుగు యువత అధ్యక్షుడు గొల్లపల్లి నాగు,చింతకాయల రాంబాబు,టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షులు కట్టా శ్రీను, వేములపూడి అప్పారావు,జనసేన అధ్యక్షులు తుమ్మల గణేష్, కుందూరు కుమార్,నడిగట్ల వరప్రసాద్,తుమ్మల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## 11.016 కోట్లతో 56 ఆరోగ్య వసతుల అభివృద్ధి కేంద్రాల పనులు ప్రారంభం

**: హెూం మంత్రి అనిత**




**నక్కపల్లి, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో వైద్య సేవలను మరింత మెరుగుపరిచే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఆరోగ్య మౌలిక వసతుల బలోపేతంపై దృష్టి సారించింద నిహెూం మంత్రి అనిత అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమగ్ర ఆరోగ్య దృష్టితో దేశవ్యాప్తంగా అమలు అవుతున్న ఆరోగ్య వసతుల అభివృద్ధి కార్యక్రమాలకు అనుగుణంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో రాష్ట్రంలో పలు కీలక చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలో, పాయకరావుపేట నియోజకవర్గానికి కొత్తగా ఆరోగ్య వసతుల అభివృద్ధి కోసం రూ. 11.016 కోట్ల నిధులతో 56 కొత్త ఆరోగ్య కేంద్రాల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. వీటిలో 54 విలేజ్ హెల్త్ క్లినిక్స్, 2 బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్లు మరియు ఇతర వైద్య సదుపాయాలు ఉన్నాయి. ఈ నిర్మాణాలు పూర్తికాగానే నియోజకవర్గ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు మరింత చేరువలోకి రానున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పాయకరావుపేట నియోజకవర్గంలో ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేస్తాయని, స్థానికుల అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తాయని హెూం మంత్రి అనిత అన్నారు.

## రెడ్ మీ 15 సీ 5జీని విడుదల చేసిన షవోమీ ఇండియా




**విశాఖపట్నం, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** షవోమీ ఇండియా నేడు రెడ్ మీ 15 సీ 5 జీ ని విడుదల చేశామని ప్రకటించింది. ఇది పని, వినోదాన్ని అందుకోవాలని కోరుకునే వినియోగదారులకు సొగసైన సౌందర్యాన్ని, విశాలమైన 17.53 సెం.మీ. ఇమ్మర్సివ్ డిస్ప్లేతో, రోజంతా నమ్మదగిన పనితీరును అందించేందుకు రూపొందించిన స్మార్ట్‌ఫోన్ అని విడుదల సందర్భంలో షవోమీ ఇండియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ అనుజ్ శర్మ తెలిపారు. మాట్లాడుతూ, రెడ్ మీ 15 సీ 5 జీతో, రోజువారీ వినియోగానికి వినియోగదారుల చేతిలో సులభంగా అనిపించే ఫోన్‌ను తయారు చేసే మా లక్ష్యాన్ని చేరుకున్నాము. లీనమయ్యేలా చేసే పెద్ద డిస్ప్లే, రోజంతా నమ్మదగిన బ్యాటరీ, రీఫైన్ చేసిన రాయల్ డిజైన్ కలయికతో ప్రజలు ఇప్పుడు వారి ఫోన్‌లను ఎలా చూస్తారు, నేర్చుకుంటారు మరియు పని చేస్తారు అనేదాన్ని ప్రతిబింబిస్తుంది.

## 4 లక్షలు రూపాయలుతో పదవతరగతి స్టడీమెటీరియల్ పంపిణీ "హెటిరో"

**- హెటిరో సేవలు ఎనలేనివి - మండలవిద్యాశాఖాధికారి. కే. నరేష్**

నక్కపల్లి:హెటిరో సంస్థ చేస్తున్న సేవలు ఎనలేనివని స్థానిక మండలవిద్యాశాఖాధికారి కే.నరేష్ అన్నారు. మంగళవారం మండలంలో వేంపాడు ఉన్నతపాఠశాలలో హెటిరో సంస్థ చైర్మన్ బండి పార్ధసారధి రెడ్డి, ఆదేశాలమేరకు కుళ్ళాయిరెడ్డి,సుబ్బారెడ్డి ల ఆధ్వర్యంలో మండల స్థాయిలో వారి ఆర్థికసహకారంతో నిర్వహించిన పదవతరగతి విద్యార్థుల స్టడీమెటీరియల్ ను పంపిణీచేసే కార్యక్రమం చేపట్టారు. ముఖ్య అతిథులుగా హెట్రో సంస్థ ప్రతినిధులు ఎన్. సుధాకర్, (సి. ఎస్. ఆర్. హెడ్), సి.హెచ్. అరుణ్ కుమార్ రెడ్డిలు హాజరై, మండలం లో ఉన్నతపాఠశాలల్లో పదవతరగతిచదువుతున్న 1200 మందికి నాలుగు లక్షల రూపాయలు విలువచేసే మెటీరియల్ ను పంపిణీచేశారు. మండలంలో విద్యాభివృద్ధికి, పేద పిల్లల ఉజ్జ్వల భవిష్యత్తుకు తమ సంస్థ అన్నిరకాలు గా సేవలందించడానికి ముందుంటుందని వారు పేర్కొన్నారు.

**- షైనింగ్ స్టార్ లకు ఆర్థిక సహకారం**

ప్రతీ ఏటా పదవతరగతిలో ప్రతీపాఠశాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేస్తున్న విధంగానే మంగళవారం వేంపాడు హైస్కూల్ లో నిర్వహించిన మండల స్థాయిలో అన్ని ఉన్నతపాఠశాలల్లో 2024-25 విద్యాసంవత్సరంలో ఉన్నతపాఠశాలల విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ తృతీయ స్థానాలను సాధించినవారికి మొత్తం 41 మందికి నాలుగు లక్షలు విలువచేసే నగదు ప్రోత్సాహాన్ని కూడా అందజేశారు.మండలంలో సీనియర్ ప్రధానోపాధ్యాయులు వేమగిరి నూకరాజు మాట్లాడుతూ గతకొంతకాలంగా హెటిరో యాజమాన్యం విద్యాభివృద్ధికి ఎంతగానో సేవలందించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.ఆ సంస్థ ప్రతినిధులకు మండల




విద్యావిభాగం తరపున ఆయన కృతజ్ఞతలను తెలియజేశారు .ఈ కార్యక్రమంలో మండలవిద్యాశాఖాధికారి2 ఆర్.నాగన్నదొర, వేంపాడు హైస్కూల్ హెచ్. ఎమ్. వరలక్ష్మి,హెట్రో సిబ్బంది శ్రీనివాసరావు తధితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలు నివారణే లక్ష్యంగా



**పాడేరు, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ గారు మరియు జిల్లా రవాణాశాఖ అధికారి కే.వి.ప్రకాష్ రావు ఆదేశాలు మేరకు ప్రమాదాలు నివారణే లక్ష్యంగా గత వారం రోజుల నుంచి విస్తృత తనిఖీలు చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా 12 వాహనాలకు 80,330/- చలానా విధించడమైనది. నిబంధనలకు విరుద్ధంగా చోడవరం పాడేరు మధ్య తిరుగుతున్న జీపులుకు చలానాలు విధించడమైనది. అధిక ధరలు మరియు అధిక ప్రయాణికులను తరలిస్తున్న ఫిట్నెస్ లేని 3 జీప్లను సీజ్ చేసి పాడేరు APSRTC డిపోకు తరలించడం జరిగింది. సి.హెచ్.సాయి రమేష్ AMVI, జిల్లా రవాణా శాఖ కార్యాలయం అల్లూరి సీతారామరాజు జిల్లా

# ప్రతినెలా జీతాలు ఇవ్వటంలో కూటమి ప్రభుత్వం విఫలం

**- సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేయని ఈ ప్రభుత్వం మాకొద్దు**

**- వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిజన విభాగం**

**: జల్లి సుధాకర్**

**పాడేరు, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు ఇవ్వడంలో ఈ కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిజన విభాగం జల్లి సుధాకర్ తీవ్రంగా విమర్శించారు జల్లి సుధాకర్ మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ గతంలో వైయస్సార్ సిపి గవర్నమెంట్ సంవత్సర కాలంలో ఎప్పుడో బడ్జెట్ వచ్చే టైంలో ఒకటవ తేదీన ఇవ్వలేకపోయాము తప్ప ఐదు సంవత్సరాలు కాలంలో ఉద్యోగులకు ఇబ్బంది పెట్టలేదని ఆయన అల్లూరి



జిల్లా ఐడిఏ పరిధిలో ట్రైబల్ వెల్ఫేర్ కు సంబంధించి ఇప్పటివరకు రెగ్యులర్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని ఆయన అన్నారు డయల్ వేజి ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు అయితే రెండు మూడు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడం చాలా ఇబ్బందికరమని ఇడిసెంబర్ నెల జనవరి నెలలో పండగలు చేసుకునే కార్యక్రమం కూడా ఉంటుందని ఈ కుటుంబ ప్రభుత్వం అది కూడా ఆలోచన లేదని ఆయన ప్రశ్నించారు రెండు లక్షల 37 వేల కోట్లు అప్పులు తెచ్చి ఏం చేశారని ఆయన అన్నారు సంక్షేమ పథకాలు సక్రమంగా ఇవ్వట్లేదని కనీసం ఉద్యోగుల జీతాలు అయినా ఇవ్వలేని అసమర్ధ పాలన జరుగుతుందని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు.

# మ్యుటేషన్, రీ సర్వే ప్రక్రియ పూర్తి చేయాలి

**- ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలి - నాలా పన్నుల ప్రక్రియ పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్**



**పాడేరు, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** రీసర్వే, మ్యూటేషన్, ప్రక్రియలో అలసత్వం చేయకుండా చూడాలని, డి పట్టా భూమి, ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూమి, జిరాయితీ భూమి లో పంట పండించే ప్రతి రైతుకి అన్నదాత సుఖీభవ పథకం అందేలాగా చూడాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నుండి ఆర్డీవోస్, అన్ని మండలాల తహసిల్దార్, మండల సర్వే అధికారుల, గ్రామ రెవెన్యూ, సర్వే, పౌర సరఫరాల శాఖ అధికారులతో రెవెన్యూ సమస్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే చేసినప్పుడు ప్రభుత్వ భూములు, D పట్టా ల్యాండ్స్ పూర్తిగా పరిశీలించి వెబ్ల్యాండ్ సబ్ డివిజన్ చేయాలని, వాటిపై తిరిగి కంప్లైంట్ రాకుండా చూడాలని, పట్టా చేసేటప్పుడు 1,2 సార్లు పరిశీలించి తర్వాత మాత్రమే పట్టాలు చేయాలన్నారు. అలాగే ప్రభుత్వ పథకాలద్వారా లబ్ధి పొందడానికి సంబంధిత పత్రాలు లబ్దిదారులకు అందజేయడంలో ఆలస్యం కాకూడదని అధికారులకు ఆదేశించారు. పి జి ఆర్ ఎస్ కు వచ్చిన ఫిర్యాదులు వెనువంటనే పరిష్కరించాలని దీనిపై తాసిల్దార్ శ్రద్ధ చూపాలని, ఎస్ ఎల్ ఎ పీరియడ్ దాటకుండా చూడాలని పేర్కొన్నారు. పిటిషన్ దారితో మాట్లాడి పదే పదే పిటిషన్ రిపీట్ కాకుండా చూడాలని సమస్యను పరిష్కరించాలని అన్నారు. రీ సర్వే ప్రక్రియలో గ్రామం యొక్క సరిహద్దుల లో ఉన్న సంబంధిత శాఖ భూములకు నోటీసులు ఇవ్వాలని తెలిపారు. అటవీ, రెవెన్యూ సమస్యలు ఉన్న గ్రామాలలో సమస్యలు సంబంధిత ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించాలన్నారు. ఆన్లైన్ పద్ధతిలో టెక్నికల్ సమస్యలు ఉంటే కలెక్టరేట్ ఈడీఎం కు ఫిర్యాదు తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులు ఈ ఆఫీస్ ద్వారా డాక్యుమెంట్ అప్లోడ్, డిజిటల్ ప్రక్రియను వేగవంతం చేసి అప్లికేషన్లు క్లియర్ చేయాలని తాసిల్దారులకు ఆదేశించారు. నాలా పన్నుల వసూలు (వాటర్ టాక్స్ )ప్రక్రియ వేగవంతం చేయాలని, ఇంతవరకు మొదలు పెట్టని తహసీల్దార్లు వెంటనే నాలా పన్నుల కలెక్షన్ ప్రారంభించాలని, అలసత్వం వహించకుండా పన్నుల వసూలు చేయాలన్నారు. ఓటర్ల జాబితా మ్యాపింగ్ కానీ నియోజకవర్గాలలో త్వరగా బిఎల్వోలు, సూపర్వైజర్లు పూర్తిచేయాలని, అలసత్వం వహిస్తే అందుకు తగిన చర్యలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్,చింతూ రు ఇంచార్జి ప్రాజెక్ట్ అధికారి శు భమ్ నొక్వాల్,సహాయ కలెక్టర్ కె సాహిత్, ఇంచార్జి జిల్లా రెవెన్యూఅధికారి అంబేద్కర్, ఇంచార్జి ఆర్డీఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఏం వి ఎస్ లోకృశ్వరరావు,ఏడి రీ సర్వే కే దేవేంద్రుడు, తాసిల్దార్లు, జిల్లా పౌర సరఫరాల అధికారి తదితరులు పాల్గొన్నారు .

# పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 2

**- జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం వంజంగిలో**

**- ప్లాస్టిక్ నివారణపై అవగాహన ర్యాలీ**




**పాడేరు, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాడేరు జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ప్రత్యేక శిబిరంలో భాగంగా ఈరోజు 7వ రోజు ప్రత్యేక శిబిరంలో ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. టూరిస్ట్ ప్రదేశాలలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని వంజంగి పలు రిసార్ట్ లో పాల్గొని, ప్లాస్టిక్ నివారణపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. రోడ్డు కిరువైపులా ఉన్న సింగల్ యూస్ ప్లాస్టిక్ ని సేకరించి క్లీన్ అండ్ గ్రీన్ లో పాల్గొన్నారు. సచివాలయ ప్రాంగణంలో మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని, గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ ముగింపు సమావేశంలో పాల్గొన్న ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ టి ఎన్ రసూల్ మాట్లాడుతూ ప్రతి ఒక్క వలంటీరు ఈ వారం రోజులు ప్రత్యేక శిబిరములో పాల్గొనడం వలన వివిధ రకాల నైపుణ్యాల పై అవగాహన పెరుగుతోందని తెలియజేశారు. గ్రామ సర్పంచ్ ఎల్ పార్వతమ్మ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సమాజంలో అనేక రంగాలలో సేవలు చేయడానికి ముందుకు రావాలని, మరియు సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకునేటట్లు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలియజేశారు. ఎంపీటీసీ ఎల్ రామకృష్ణ పాత్రుడు మాట్లాడుతూ వలంటీర్లు అందరూ జాతీయ నాయకులను ప్రేరణగా తీసుకొని, ఉన్నత శిఖరాలకు ఎదగాలని తెలియజేశారు. సీనియర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వి రమేష్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్క వాలంటీరు అంకితభావంతో పనిచేసి జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకురావాలని తెలియజేశారు. ఈ ఏడు రోజులు వివిధ పోటీలలో ప్రతిభ కనపరిచిన వారికి ఎంపీటీసీ చేతులు మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ ఆఫీసర్ జి గౌరీ శంకర్రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ డి సునీత, ఏం రాధాకుమారి ఈవి జయలక్ష్మి యు వారిజ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సచివాలయ సెక్రటరీ విజయ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రేవు పోలవరం హైస్కూల్ కు ఇనుప బీరువా, కుర్చీలు వితరణ



**నక్కపల్లి, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రేవు పోలవరంనకు గ్రామ మాజీ సర్పంచ్ చోడిపిల్లి బంగారి ఇనుప బీరువాను, కుర్చీలను ఉచితంగా అందించారు. బంగారి కొద్ది రోజుల క్రితం పాఠశాల విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందించారు. ప్రభుత్వ పాఠశాలకు, పేద విద్యార్థులకు సహాయం చేయడం వలన సమాజంలో మార్పుసృష్టించబడుతుందని,సామూహిక ప్రయోజనం చేకూరుతుందని దాత బంగారి తెలియజేశారు.విద్యాలయం దేవాలయం కంటే గొప్పదని అటువంటి పాఠశాల కు సహాయం చేయడం దైవత్వంతో సమానమని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు క్రమశిక్షణ తో కూడిన విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని టిడిపి సీనియర్ నాయకులు వెంకటరాజు సూచించారు. విశాల దాతృత్వ హృదయంతో ముందుకు వచ్చిన బంగారిని,గ్రామ పెద్దలు పలు వర్గాల ప్రజలు అభినందించి ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం అరుణ, కొవిరి బంగారి, పాఠశాల చైర్మన్ ఎర్రయ్య, మాధవ్ కోటయ్య, మాధవ్ , ధనరాజు,యువత పాల్గొన్నారు

# గొలుగొండ డిప్యూటీ ఇంచార్జి ఎంపీడీవో శ్రీనివాస్ నియామకం



**నర్సీపట్నం, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** గొలుగొండ మండలం ఏ ఎల్ పురం గ్రామపంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తు ప్రజల అధికారులు మన్ననలు పొంది గోలుగొండ మండలం ఇన్చార్జి డిప్యూటీ ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన కొరుప్రోలు శ్రీనివాసుకు ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నర్సీపట్నం తాలూకా జాయింట్ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించడం పట్ల ప్రజా సంకల్ప వేదిక హ్యూమన్ రైట్స్ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ఎల్ ఎల్లాజీ అభినందనలు తెలిపారు.

# విధ్యుత్ సరఫరాకు అంతరాయం



**అచ్యుతాపురం, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** బుదవారం పలు గ్రామాల్లో విధ్యుత్ సరఫరాకు అంతరాయం కలగనున్నట్లు అనకాపల్లి జిల్లా ఏపీఈపీడీసీఎల్ ఆపరేషన్స్ ఈఈ కె. రాజశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పూడిమడక, జాలారిపాలెం, కొండపాలెం, కడపాలెం, సీతపాలెం గ్రామాల్లో ఉదయం 9 గంటల నుండి మద్యాహ్నం 3 గంటల వరకూ విధ్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు.ఎ

## విశాఖపట్నం బీచ్ లో సందడి చేసిన సావిత్రిబాయి పూలే మహిళా సంక్షేమ భరోసా సంఘం కుటుంబ సభ్యులు



**అచ్చుతాపురం, డీసంబర్ 9, మేజర్‌న్యూస్:** ఈ సందర్భంగా మహిళా సంక్షేమ భరోసా సంఘం అధ్యక్షురాలు కేశవభట్ల వాణిశ్రీ మాట్లాడుతూ ముందుగా ఈ మహిళా సంక్షేమ భరోసా సంఘం లో నన్ను అధ్యక్షురాలుగా నియమించిన శ్రీకృష్ణదేవరాయ సంక్షేమ భరోసా కేంద్రాల చైర్మన్ బలిరెడ్డి అప్పారావుకి, వ్యవస్థాపకులు కర్రి వెంకట రమణకి ధన్యవాదాలు తెలుపారు, వారు రాజకీయాలకతీతంగా బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సమాజానికి నీతి, నిజాయితీగా మంచి చేయాలని ప్రతి గ్రామానికి శ్రీ కృష్ణ దేవరాయ భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి ఆయా గ్రామాల్లో ఉన్న బడుగు, బలహీన వర్గాల వారిని సమీకరించి వారికి ఐక్యత ,అభివృద్ధి, సంక్షేమం, భద్రత పై అవగాహన కల్పించి వారికి సంక్షేమ ఫలాలు అందించడం జరుగుతుందని వారు సమాజానికి, పేద, బడుగు , వర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి చేస్తున్న కృషికి అభినందనలు తెలుపుచున్నాను అలాగే శ్రీకృష్ణదేవరాయ భరోసా కేంద్రాలకు అనుబంధంగా సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా, సంక్షేమంలో వెనుకబడి ఉన్న మహిళల సంక్షేమమే ధ్యేయంగా మహిళల అవసరాలకు ఉపయోగపడే కార్యక్రమాలు కొరకు ప్రణాళికలు తయారు చేస్తూ మహిళల సంక్షేమమే ధ్యేయంగా ప్రతి గ్రామానికి సావిత్రిబాయి పూలే మహిళా సంక్షేమ భరోసా సంఘాలు ఏర్పాటు చేసి మహిళలకు ఆరోగ్యం ,ఐక్యత , అభివృద్ధి, సంక్షేమం, స్వయం ఉపాధి, భద్రత తదితర అంశాలపై అవగాహన కల్పిస్తూ వారి సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందని కావున ప్రతి మహిళ ఈ సావిత్రిబాయి పూలే మహిళా సంక్షేమ భరోసా సంఘంలో స్వచ్ఛందంగా సభ్యత్వం తీసుకుని మీరు ప్రస్తుతం ఉన్న రంగాలలో మీరు చేస్తున్న వృత్తి, సేవలు మన సంఘం సభ్యులకు పరిచయం చేసుకుంటూ మన అభివృద్ధికి మనమే బాటలు వేసుకుంటూ అవసరమైనప్పుడు ఒకరికొకరు సహాయం చేసుకుంటూ ఐక్యతతో ఉండాలని తెలిపారు మహిళా సంక్షేమ భరోసా సంఘంలో సభ్యత్వం కోసం 9110356182/ 98486853 95 కాల్ సంప్రదించాలని తెలిపారులి

## కోతులు కు భయపడి హాస్టల్ ఖాళీ చేస్తున్న విద్యార్థినిలు




రావికమతం డిసెంబర్ 9 మేజర్ న్యూస్: మండల కేంద్రం సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహ విద్యార్థినిలు మంగళవారం హాస్టల్ ఖాళీ చేసి ఇళ్లకు తరలి వెళ్లారు. ఈ వసతి గృహనికి చెందిన స్నేహ,మంగ అనే విద్యార్థినిలను ఆదివారం కోతి కరిచిన విషయం తెలిసిందే. దీనికి భయపడి ఇళ్లకు తరలి వెళుతున్నట్టు విద్యార్థినిలు వారి తల్లిదండ్రులు తెలిపారు. వసతిగృహ విద్యార్థినిలను కోతులు కరుస్తున్నాయని మెట్రిన్ లలిత అటవీశాఖ, పోలీస్ పంచాయతీ సాంఘిక సంక్షేమ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు రాత్రి 9 గంటల వరకు కోతులను తెరవడానికి మేల్ వాచర్ ను నియమించారు. అయినప్పటికీ విద్యార్థినిలు కోతులకు భయపడి ఇళ్ళకు వెళ్ళిపోతామని మెట్రిన్ ఒప్పించి వారి తల్లిదండ్రులను ఇక్కడ కు రప్పించారు మంగళవారం సాయంత్రానికి 15 మంది విద్యార్థినిలు సెలవు చీటీ ఇచ్చి ఇళ్లకు వెళ్లినట్టు వసతి గృహ సిబ్బంది తెలిపారు.

## కూటమి ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ మార్పుపై 2 వ రోజు రిలే నిరాహార దీక్ష




**మునగపాక, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక లో మునగపాక మండలాన్ని నక్కపల్లి రెవెన్యూ డివిజన్ ఆఫీసులో చేర్చవద్దని చేపట్ట నిరాహార దీక్షలో మూలపేట, పాటిపల్లి, మంగళవరపు పేట గ్రామాల ప్రజలు మంగళవారం రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు, అనకాపల్లి పార్లమెంట్ వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అనాలోచిత నిర్ణయం పట్ల భవిష్యత్తులో విద్యార్థులు చాలా కష్టాలు పడతారని, ప్రజా ఉపయోగకరమైన నిర్ణయాలు తీసుకునే ముందు గ్రామపంచాయతీలో గ్రామసభలు ఏర్పాటు చేసి ప్రజాభిప్రాయ సేకరణ తీసుకొని నిర్ణయం తీసుకోవాలని, ఆ మాతృజ్ఞానం లేకుండా రెవెన్యూ డివిజన్ పై అవస్థలు పడతారని అన్నారు, ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలు అనుకూలంగా, వైయస్ జగన్ హాయంలో అనకాపల్లి జిల్లా ఏర్పాటు చేసి, ప్రజలకు అనుకూలంగా వైసిపి ప్రభుత్వం హాయంలో నిర్ణయం తీసుకునే వారమని అన్నారు, ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న అనకాపల్లి రెవెన్యూ డివిజన్ మార్చి , ఎక్కడో ఉన్న సుమారు 60 కిలోమీటర్ల పైగా ఉన్న నక్కపల్లి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కూటమి ప్రభుత్వం వారికి లాభదాయకంగా ఉండడం కోసమే ఏర్పాటు చేస్తున్నారని, అన్నారు, ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, మండల వైసీపీ కన్వీనర్ ఆడారి గణపతి అచ్చం నాయుడు, సర్పంచులు ఆడారి కృష్ణవేణి త్రిమూర్తులు, బి శెట్టి గంగ అప్పలనాయుడు, బొడ్డేడ శ్రీనివాసరావు, కాండ్రేగుల నూకరాజు,దాసరి అప్పారావు, బీసెట్టి ధన శ్రీను, ఎల్లపు వెంకటి, బొడ్డేటి ఆదికుమార్, కాండ్రేగుల నాగేశ్వరరావు, రాపేటి పరమేష్, అధిక సంఖ్యలో కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

## నకిలీ డాక్యుమెంట్లు కేసులో ఇద్దరూ అరెస్టు

: ఎస్సై పి. ప్రసాద్ రావు



**మునగపాక, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక పోలీస్ స్టేషన్లో పి ప్రసాదరావు నకిలీ డాక్యుమెంట్లు వ్యవహారంలో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు, వివరాల్లోనికి వెళ్తే పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 162/2025, %ఖ/రా 319(2), 318(4), 336(2), 337, 338, 336(3), 340(2) తీ/ష 3(5) దీచీూ% కేసులో నకిలీ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్, తప్పుడు మరణ ధృవీకరణ పత్రాలు, మరియు భూ రిజిస్ట్రేషన్‌ల కోసం నకిలీ డాక్యుమెంట్లు తయారు చేసిన వ్యవహారంలో బుధవారం ఇద్దరు నిందితులను రిమాండ్‌కు తరలించడం జరిగింది.దౌర్ల అనురాధ, భర్త శ్రీనివాసరావు ,తూము రాజా, ధర్మరాజు,పై ఇద్దరు సహా మొత్తం 11 మందితో కలిసి, నకిలీ %ఖీవీజ%లు మరియు తప్పుడు మరణ ధృవీకరణ పత్రాలు తయారు చేసి, వాటి ఆధారంగా మధురవాడ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌లో రెండు జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ డాక్యుమెంట్లు రిజిస్టర్ చేసినట్లు ఇచ్చిన పిర్యాదు పై కేసు నమోదు చేసి విచారించడం అయినది . సదరు వ్యక్తులకు ఎటువంటి సంబంధం లేని ఒక ఆస్తిని అక్రమంగా స్వాధీనం చేసుకునేందుకు ముందస్తు కుట్రతో ఈ నకిలీ పత్రాలు రూపొందించినట్లు ఈ కేసులో మొత్తం 11 మందిపై కేసు నమోదు చేసి, ఈ రోజు పై ఇద్దరు నిందితులను రిమాండ్‌కు పంపించామని ఎస్ఐ పీ ప్రసాదరావు తెలిపారు

## గౌరీ పరమేశ్వరుల గోడ పత్రిక ఆవిష్కరణ

: ఎమ్మెల్యే సుందరపు



**మునగపాక, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** మండలంలో నాగులపల్లి గ్రామంలో ఈనెల 13 శనివారం నిర్వహించబోయే శ్రీ గౌరీ పరమేశ్వర మహోత్సవం గోడ పత్రిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సమక్షంలో ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో గౌరీ పరమేశ్వర మహోత్సవాలు పార్టీలకతీతంగా అందరూ ఐక్యమత్యంగా నిర్వహించుకోవాలని, ఎటువంటి వివాదాలకు తావు లేకుండా కమిటీ వారు చూసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో బ్యాంకు చైర్మన్ ఎల్లపు వెంకట భాస్కర్ రావు, భీమరసెట్టి భాస్కరరావు, సరగడం సత్యనారాయణ, పి రాజు నాయుడు, మోది నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ కొలనీ కు అర్హులకు అవకాశం

: ఎంపీడీవో ఉషారాణి



**మునగపాక, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** మండలంలోని గల గ్రామాలలో సొంత ఇంటి స్థలం, ఇప్పటివరకు హౌసింగ్ కాలనీకి అర్హత ఉండి, లబ్ధిదారులను గుర్తించాలని ఎంపీడీవో ఎం ఉషారాణి అన్నారు, సచివాలయంలో ఉన్న ఇంజనీరింగ్ అసిస్టెంట్లను కలిసి తమ దరఖాస్తులను అందజేయాలని, అన్నారు, ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి హౌసింగ్ స్కీముకు ఇల్లు నిర్మించకుండా ఉండే వారి అర్హులని, సొంత స్థలం ఉండాలని, ప్రభుత్వ నిబంధన ప్రకారమే నిర్మించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో ఈఓఆర్డిఎం సోమరాజు, జేఈఎంఎన్ గులాబ్, ఆర్డబ్ల్యూజేఈ మానస, సూపర్‌ండెంట్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

## ఎంఎస్ఈడీసీఎల్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సృష్టించింది

**విశాఖపట్నం, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** భారతదేశ పునరుత్పాదక ఇంధన రంగంలో ఒక గొప్ప విజయం గా, మహారాష్ట్ర స్టేట్ ఎలక్ట్రిసిటీ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఎంఎస్ఈడీసీఎల్) కేవలం ఒక నెలలోనే 45,911 సౌర పంపింగ్ సిస్టమ్‌లను ఏర్పాటు చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించింది. ఈ అసాధారణ సాధన ఎంఎస్ఈడీసీఎల్ యొక్క దూరదృష్టి నాయకత్వానికి, శక్తివంతమైన కార్యనిర్వహణ సామర్థ్యానికి మరియు భారత రైతు సముదాయాన్ని శక్తివంతం చేయాలనే వారి అచంచల నిబద్ధతకు ప్రతీకగా నిలుస్తుంది.సి.ఆర్.ఐ. పంప్స్ సోలార్ విభాగం ఈ మార్గదర్శక సోలార్ కార్యక్రమానికి ప్రధాన భాగస్వాములలో ఒకటిగా నిలిచినందుకు గర్విస్తున్నది.



మహారాష్ట్రలోని 1,686 గ్రామాల్లో సోలార్ పంపులను ఏర్పాటు చేయడం ద్వారా, సి.ఆర్.ఐ. సోలార్ వేలాది మంది రైతులకు స్థిరమైన నీటి పరిష్కారాలను అందించింది. ప్రతి ఇన్‌స్టాలేషన్‌ను అత్యుత్తమ ఖచ్చితత్వం, క్రమశిక్షణతో కూడిన అమలు, మరియు సమన్వయంతో కూడిన జట్టు పనితో పూర్తి చేయడం జరిగింది ఇవన్నీ సి.ఆర్.ఐ. సంస్థ యొక్క ప్రత్యేకతలను ప్రతిబింబిస్తాయని సి.ఆర్.ఐ. గ్రూప్ చైర్మన్ జి. సౌందరరాజన్ అన్నారు.

## ఎమ్మెల్యే దృష్టికి మెట్టూరు బిట్ 2 సమస్యలు



**కొత్తూరు, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు దృష్టికి కొత్తూరు మండలం మెట్టూరు బిట్ 2 పంచాయతీ సమస్యలు గ్రామానికి చెందిన నేతలు పెదకోట ఆదినారాయణ, ఇప్పి ప్రశాంత్ తన క్యాంపు కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలసి పంచాయతీ లో గల సమస్యలు ఆయన దృష్టికి తీసుకొని వెళ్లారు. పంచాయతీ లో గల యువత కు గ్రంధాలయం ఏర్పాటు చేయాలని, గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని వారు ఎమ్మెల్యే ను కోరారు. గ్రామస్తులు విజ్ఞాపన మేరకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని వారు వెల్లడించారు.

## కోటదుర్గమ్మను దర్శించుకున్న అయ్యప్ప దీక్ష విరమణ స్వాములు



**ఆమదాలవలస, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస పట్టణానికి చెందిన అయ్యప్ప దీక్ష వెరమణ చేసిన స్వాముల బృందం పాలకొండలో గల శ్రీ కోట దుర్గమ్మ అమ్మవారిని మంగళవారం దర్శించుకున్నారు. గురు స్వామి తన్నినేని విద్యాసాగర్ ( తంబి) ఆధ్వర్యంలో అయ్యప్ప దీక్ష చేసిన స్వాములంతా వివిధ పుణ్యక్షేత్రాలను దర్శించుకుంటున్నారు. అందులో భాగంగా ఈరోజు దీక్ష విరమణ చేసిన స్వాములంతా తమ కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు దేవస్థానం అర్చకులు ఆశీర్వచనాలు అందజేసి అమ్మవారిది తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ పూజా కార్యక్రమంలో కె.వి రమణమూర్తి, అన్నెపు సురేష్, గొండు రమణమూర్తి, శిల్లా మల్లికార్జునరావు, సత్య తదితరులు ఉన్నారు.

## అంతర పంట ద్వారా కత్తెర పురుగు నివారణ



**కోటబొమ్మాళి, డిసెంబరు 9, మేజర్‌న్యూస్:** మొక్కజొన్న పంటలో అంతర పంటగా పెసర పంటను వేయడం ద్వారా కత్తెర పురుగు ఉధృతిని తగ్గించవచ్చుని టెక్కలి వ్యవసాయ సహాయ సంచాలకులు కే జగన్ మోహన్ రావు అన్నారు. ఆయన మంగళవారం మండలంలోని కన్నెవలస గ్రామంలో పొలం పిలిస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు ఉధృతంగా ఉంటుందని, దీనిని నివారించేందుకు వేప నూనె, ఎమామెక్టిన్ బెంజోటి అనే మందును కలుపుకొని పిచికారి చేయాలని రైతులకు సూచించారు. అలాగే మొక్కజొన్న పంటపై రైతులకు పలు సూచనలను సలహాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్. గోవిందరావు, విఏఏ సుప్రియ, రైతులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియంత్రణకు చిరు వ్యాపారులు సహకరించాలి

**: కాశీబుగ్గ సీఐ రామకృష్ణ**



**పలాస, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ జంట పట్టణాలకు సంబంధించి ట్రాఫిక్ నియంత్రణకు చిరు వ్యాపారులు పోలీసులకు సహకరించాలని కాశీబుగ్గ సీఐ వై రామకృష్ణ కోరారు.కాశీబుగ్గ కేటి రోడ్డుపై, చిరు వ్యాపారులు రోడ్డును ఆక్రమించి, వివిధ రకాల ప్రమాదాలకు కారణం అవుతున్నందున వాటిని నివారించే క్రమంలో సిఐ రామకృష్ణ మంగళవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.తమ సిబ్బందితో ఆయన రోడ్డు వెంబడి నడుచుకుంటూ వ్యాపారులకు తగు సూచనలు జారీ చేశారు.వారం రోజుల్లో ట్రాఫిక్ సమస్య పరిష్కారం అయ్యేందుకు వ్యాపారాలు సహకరించాలని కోరారు. అదే విధంగా పరిమితికి మించిన స్పీడ్ డ్రైవింగ్,పబ్లిక్ ప్రదేశాలలో మద్యం, గంజాయి సేవించడం,ఈవ్ టిజింగ్ తదితర నేర ప్రవృత్తులపై తమ సిబ్బందిని మఫ్టీలో నిఘా పెట్టడం జరుగుతుందని అన్నారు.కళాశాలలు విడిచిపెట్టిన సమయాల్లో కొంతమంది విద్యార్థులు ఆకతాయిగా ప్రవర్తిస్తున్నారని,దీనిని సరిదిద్దుకోకపోతే శాఖ పరంగా చర్యలు తీసుకోవడం తప్పదని సిఐ రామకృష్ణ హెచ్చరించారు.

## కుశలపురం, తోట పాలెంలను పంచాయతీలుగా మార్చాలి

**– మున్సిపల్ శాఖ మంత్రి ని కలిసిన ఎమ్మెల్యే ఎన్ఈఆర్**



**రణస్థలం, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం లో మున్సిపల్ శాఖ మంత్రి వర్యులు నారాయణని ఎచ్చర్ల నియోజకవర్గం శాసనసభ్యులు నడు కుదుటి ఈశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి శ్రీకాకుళం నగరపాలక సంస్థ లో విలీన మైన ఎచ్చెర్ల మండలానికి చెందిన కుశాల పురం, తోటపాలెం గ్రామాలను పంచాయతీ లు గా మరలా మార్చమని ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు మరొకసారి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన మంత్రివర్యులు స్థానిక సంస్థల ఎన్నికల నాటికీ ప్రక్రియ ను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అయన వెంట మండల టీడీపీ అధ్యక్షులు బెండు మల్లేశ్వరరావు, కుశలాపురం పైడి అన్నం నాయుడు ఉన్నారు.

## ఎమ్మెల్యే డైరీ – పలాస



**పలాస, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** పలాస శాసనసభ్యులు గౌతు శిరీష బుధవారం కార్యక్రమాల వివరాలు.ఉదయం 10.00 గంటలకు పలాస మండలం రామకృష్ణాపురం వద్ద ఆర్. ఆర్ కాలనీ రోడ్స్ మరియు డ్రైన్స్ కి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు.ఉదయం 11.00 గంటలకు పలాస కాశీబుగ్గ మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో జరిగే టిఎల్ఎఫ్ జనరల్ బాడీ సమావేశంలో పాల్గొంటారు.సాయంత్రం 3.30 గంటలకు మందస మండలం చీపి బీటీ రోడ్డు నుండి బుడంబో బ్రిడ్జి కు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు.సాయంత్రం 4.00 గంటలకు మందస మండలం దలసరి బీటీ రోడ్డు నుండి బుడంబో బ్రిడ్జి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు.సాయంత్రం 4.30 గంటల నుండి మందస మండలం మధ్య,పిడి మందస, వీరబద్ర గ్రామాలలో పలు పరామర్శ కార్యక్రమాల్లో పాల్గొంటారు.

## రహదారి అభివృద్ధికి నిధులు మంజూరు

**– ముఖ్యమంత్రికి ధన్యవాదములు తెలిపిన ఎమ్మెల్యే ఎన్ఈఆర్**



**రణస్థలం, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** ఎచ్చెర్ల నియోజకవర్గం లో ఉన్న ఆర్ అండ్ బి మరియు పంచాయతీ రాజ్ రహదారుల కోసం పంపించిన ప్రతిపాదనలను ఆమోదిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందని ఎచ్చర్ల నియోజక వర్గం ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వరరావు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకి నియోజకవర్గం ప్రజల తరఫున ధన్యవాదములు తెలియజేసుకుంటున్నాను అని అన్నారు. పొడవు 52.54 కి.మీ అంచనా వ్యయం 17కోట్లు 1) ఎన్‌హెచ్–16 నుండి పాతర్లపల్లి పోతయ్యపేట రహదారి వరకు చిల్లపేట – రాజాం రోడ్ 7.73 కి.మీ, రూ. 2.77 కోట్లు 2) ఎన్‌హెచ్–16 నుండి కృష్ణాపురం రోడ్ జంక్షన్ వరకు బొంతుపేట, గుమడం & మెట్టవలస రోడ్ 7.05 కి.మీ, రూ.1.43 కోట్లు 3) పోగిరి – ఆర్ అండ్ బీ రోడ్ జంక్షన్ నుండి వి. పి. రోడ్ వరకు జాడ మీదుగా జి సిగడాం మండలం లిమిట్స్ వరకు 14.30 కి. మీ రూ.1.58 కోట్లు 4) సి.హెచ్.ఆర్ రోడ్డు నుండి టి.డి.వలస – రెల్లిగెడ్డ మార్గంగా గేదలపేట వరకు 2.83 కి.మీ రూ.1.74 కోట్లు 5) వి. పి. రోడ్డులో నుండి DR వలస వరకు 1.27 కి.మీ రూ. 0.84 లక్షలు 6) తోటపాలెం నుండి మత్స్యలేశం రహదారి వరకు ముద్దాడ – రామ జోగిపేట – ఓ.ఏ. అగ్రహారం మార్గంగా 9.84 కి.మీ, రూ. 3.10 కోట్లు 7) ఆర్ఎన్‌డిబి రోడ్ వద్ద పొన్నాడ నుండి ఆర్ఎన్‌డిబి రోడ్ వద్ద కమ్మపేట మార్గంగా కోంగరాం వరకు 3.61 కి.మీ రూ 2.13 కోట్లు 8) కొయ్యం నుండి బడివాని పేట వరకు నిమ్మన అవనిపేట మార్గంగా 3.14 కి.మీ రూ 1.77 కోట్లు 9) 11/5 కిమీ ఆర్ఎన్‌డిబి రోడ్ వద్ద భగీరధిపురం నుండి మూసవానిపేట వరకు కొయ్యం మార్గంగా 2.77కి. మీ రూ. 1.83 కోట్లు కూటమి ప్రభుత్వం రహదారులకి ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.

## వెనకబడిన బూతులకు తెదేపా పార్టీ పరిశీలకులుగా నియమాకం

**– పెదబయలు, ముంచంగిపుట్టి మండలాల్లో బూతులపై విస్తృతంగా పరిశీలన**



**పాడేరు, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** పాడేరు అరకు నియోజకవర్గంలో గత సార్వత్రిక ఎన్నికల్లో అతి తక్కువగా పోలైన ఓట్ల బూతులపై తెలుగుదేశం పార్టీ అధిష్టానం బూతుల పరిశీలకులుగా కొంతమందిని నియమించింది. అందులో భాగంగా పెదబయలు ముంచంగిపుట్టు మండలాల్లో పాడేరు నియోజకవర్గం నుండి కోడ వెంకట సురేష్ కుమార్, బుక్క జగదీష్, ప్రసాద్, మూర్తి, చంటి తదితరులను పార్టీ అధిష్టానం నియమించింది. దీంతో విస్తృతంగా ఆయాబూతులపై సర్వే పరిశీలన చేసి అధిష్టానానికి అందించనున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిష్టానం మమ్మల్ని నమ్మి ఇచ్చిన ఈ బాధ్యతని ఎంతో నమ్మకంగా మా బాధ్యతను నిర్వహించి అధిష్టానం ఇచ్చిన సమయానికి మేము నిర్వహించిన పరిశీలన నివేదికను అందజేస్తామని వారన్నారు. పార్టీ బలోపేతానికై ప్రతిక్షణం అహర్నిసాలు కృషి చేస్తామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెదేపా బూత్ ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాలు విజన్ కలిగి ఉండాలి

**: ఎంపీడీవో బి చిన్నారావు**




అచ్యుతాపురం, డీసంబర్ 9, మేజర్‌న్యూస్: మంగళవారం అచ్యుతాపురం మండల మహిళా సమాఖ్య కార్యాలయం లో విజన్ బిల్డింగ్ 1 (ఎం సి ఎల్ ఎఫ్) మాడ్యూవల్ పై మండల మహిళా సమాఖ్య కార్యవర్గ సభ్యులు కి 9/12/25 నుండి 12)12/25.జరుగుతుంది వరకు నాలుగు రోజులు పాటు శిక్షణ నిర్వహించటం జరుగుతుంది ముఖ్య అతిథిగా స్థానిక ఏం పి డి ఓ బి. చిన్నారావు హాజరు అయ్యారు విజన్ అనేది ఒక కళ ముందుచూపు దూరదృష్టి రానున్న 5 సం లో పేదరికం లేని సమాజం కోసంలిఅచ్యుతాపురం మండలం లో ఉన్న ప్రతీ స్వయం సహాయక సంఘాలు లో ఉన్న సభ్యులు విజన్ కలిగి ఉండాలి అని ఆ విజన్ అమలు చెయ్యటానికి అన్నీ గ్రామ సంఘాలు లో ప్రణాళికలు సిద్ధం చెయ్యాలి సుస్థిర జీవనోపాధిలు విద్య ఆరోగ్యం ప్రకృతి వ్యవసాయం లింగ వివక్షత సామాజిక భద్రత మొదలగు అంశాలు పై సభ్యులు కి శిక్షణ ఇవ్వడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో ఏపిఎం ఎస్ శ్రీనివాసరావు శ్రీ నిధి మేనేజర్ సుశీల గ్రేస్ సీసీలు కె పద్మావతి రాజరమేష్ నాగరాజు సరోజినీ రాంబాబు దేముడు అకౌంటెంట్ మహేష్ హాజరు కావడం జరిగింది

## స్టేజి ప్రోగ్రాములకు అనుమతులు తప్పనిసరి

**: డీఎస్పీ శ్రావణి**

**అనకాపల్లి, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** గ్రామ, పట్టణాల పరిధిలో ఉత్సవాలు, పండుగల సందర్భంగా ఏర్పాటు చేసే స్టేజ్ ప్రోగ్రామ్స్ లకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని తెలియజేస్తూ స్థానిక సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ ఎం.శ్రావణి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అనకాపల్లి సబ్ డివిజన్ పరిధిలో స్టేజ్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేసే నిర్వాహకులు కొన్ని నియమములు పాటించవలసి



ఉంటుందన్నారు. నిర్వాహకులు తమ కార్యక్రమాలను రాత్రి 10:30 గంటలకు ముగించాలని, ప్రతి స్టేజ్ దగ్గర కూడా సీసీటీవీ ఏర్పాటు చేసుకోవాలని, స్టేజ్ కి ముందు వీక్షకులు ఎవరూ కూడా స్టేజ మీదకి రాకుండా డీ-రింగ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. స్టేజికి సంబంధించి దయాస్ ఫిట్నెస్ సర్టిఫికెట్ తీసుకోవాలని, ఆర్ అండ్ బి, ఎలక్ట్రికల్, ఫైర్ సర్వీసెస్ యొక్క డిపార్ట్మెంట్స్ దగ్గర నుండి అనుమతులు తీసుకొనవలసి ఉంటుందన్నారు. ఈ నియమములు పాటించే నిర్వాహకులకు మాత్రమే స్టేజ్ ప్రోగ్రామ్ కు అనుమతి ఇస్తారని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు.

## గ్రామ వార్డు సచివాలియ డిప్యూటీ ఎండిఓగా వర్మ

**రావికమతం, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** రావికమతం మండలం గ్రామ వార్డు సచివాలయ డిప్యూటీ ఎండిఓ గా పి వి వర్మ మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. సచివాలయాల పనితీరు పర్యవేక్షించేందుకు . మొట్టమొదటిసారిగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండలానికి డిప్యూటీ ఎండిఓ స్థాయి అధికారులు నియమించింది. దీనిలో భాగంగా మండలానికి కేటాయించిన వర్మ పదవి బాధ్యతలు



స్వీకరించారు. సచివాలయాల్లో ప్రభుత్వం నిర్దేశించిన సేవలు నూరు శాతం ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని వర్మ తెలిపారు. సిబ్బంది పనితీరు మెరుగుపరుస్తామని, నిర్దేశించిన సమయానికి సిబ్బంది సచివాలయాల్లో హాజరయ్యేందుకు చర్యలు తీసుకుంటారని ఆయన తెలిపారు

## ఆటో డ్రైవర్లు భద్రతా నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

**– పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ షేక్ గఫూర్**

**– ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం**



**నర్సీపట్నం, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** నర్సీపట్నంలో ఆటో డ్రైవర్లు భద్రత నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని నర్సీపట్నం పట్టణ సీఐ షేక్ గఫూర్ . ఉన్నతాధికారుల ఆదేశాలతో స్థానిక వాసవి కళ్యాణ మండపంలో మంగళవారం ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ గఫూర్ మాట్లాడుతూ, ఆటో ప్రయాణికుల రాకపోకలు సాఫీగా సాగేందుకు ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలన్నారు. నిర్దేశించిన ఆటో స్టాండ్ లోనే ఆటోలు పార్కింగ్ చేయాలని, ట్రాఫిక్ కు అంతరాయం కలిగించేలా ఆటోలు నిలపరాదన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలని, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని, ముఖ్యంగా ఫ్రంట్ సీట్లో ప్రయాణికులను కూర్చోబెట్టరాదన్నారు. ప్రయాణికుల పట్ల ఆటో డ్రైవర్లు అమర్యాదగా ప్రవర్తించకూడదన్నారు. ఆటోకు అవసరమైన రికార్డులతోపాటు, ఆటో డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. ఆటో స్టాండ్లలో సీరియల్ విషయంలో ఎటువంటి తగవులు పెట్టుకోరాదని, విభేదాలు ఉంటే యూనియన్ సమక్షంలో చర్చించుకుని పరిష్కరించుకోవాలన్నారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ పోలీసు అధికారుల సూచనలను పాటించాలన్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఆటో డ్రైవర్లు ఈ నిబంధనలను తప్పకుండా పాటించాలని, అదేవిధంగా పట్టణ ప్రజలు ట్రాఫిక్ నియమాలను పాటించి పోలీసు శాఖకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై జే రమేష్, ట్రాఫిక్ ఎస్ఐలు, సిబ్బంది, భారీ సంఖ్యలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## జాతీయ అవార్డు అందుకున్న ఏటికొప్పాక కళాకారుడు సంతోష్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపిన

**- ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్**

**అచ్యుతాపురం, డీసంబర్ 9, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లాలో 582 ఎకరాల్లో గ్లోబల్ టాయ్ పార్క్ ఏర్పాటు తో ఏటికొప్పాక కళకు మరిన్ని కొత్త ఆర్థిక అవకాశాలు ఏటికొప్పాక లక్కబొమ్మల కళను దేశవ్యాప్తంగా గర్వకారణంగా నిలబెట్టిన సంతోష్ కుమార్ జాతీయ అవార్డు అందుకోవడం పట్ల.హృదయపూర్వక అభినందనలు ఎమ్మెల్యే తెలిపారు.న్యూ ఢిల్లీలోని



విజ్ఞాన్ భవన్‌లో జరిగిన నేషనల్ హ్యాండీక్రాఫ్ట్ అవార్డ్స్ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా సంతోష్ ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం అందుకోవడం అనేది అనకాపల్లి జిల్లా ప్రతిభకు ముఖ్యంగా మన ఏటికొప్పాక లక్కబొమ్మల కళారూపానికి వచ్చిన విశిష్ట అని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ పేర్కొన్నారు. ఏటికొప్పాక బొమ్మల ఖ్యాతిని ఆధునికతతో మేళవించి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిపెడుతున్న సంతోష్ లాంటి యువ కళాకారులు భవిష్యత్ తరాలకు ప్రేరణమని అభినందించారు. ఏటికొప్పాక కళను ప్రపంచస్థాయిలో ప్రోత్సహించేందుకు, స్థానిక కళాకారుల జీవనోపాధిని బలోపేతం చేయేందుకు కూటమి ప్రభుత్వం నిరంతర కృషి చేస్తుందని అదేవిధంగా ఎలమంచిలి నియోజకవర్గంలో ఏటికొప్పాక వంటి సాంప్రదాయ కళలకు కొత్త ఆర్థిక విలువను అంతర్జాతీయ గౌర్వ సంతోష్ సాధించిన ఈ జాతీయ గుర్తింపు అనకాపల్లి జిల్లా ప్రతిభను మరింత ఎత్తుకు తీసుకుపోతోందని ఆయన భవిష్యత్తు కళా ప్రయాణానికి ఎలమంచిలి నియోజకవర్గం ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ హృదయపూర్వక శుభాకాంక్షలు అని తెలియజేశారు.

## సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ




**నర్సీపట్నం, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** భగవాన్ సత్య సాయి బాబా వారి దివ్య ఆశీస్సులతో సత్యసాయి సేవా సమితి, శారద నగర్, ఆధ్వర్యంలో మంగళ వారం, స్థానిక ఎన్.టి.ఆర్ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో వందమంది గర్భిణీ లు,బాలింతలకు స్వామివారి మహా ప్రసాదం, పౌష్టిక ఆహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సత్య సాయి సేవాసమితి కన్వీనర్ రామకృష్ణ మాట్లాడుతూ, సత్య సాయి బాబా ఆశీస్సులతో వివిధ ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. దీనిలో భాగంగా గర్భిణీలకు పౌష్టికాహారాన్ని అందజేసే కార్యక్రమాన్ని గత ఏడాది నవంబర్ నెలలో ప్రారంభించామన్నారు. ప్రతి నెల 9వ తేదీన ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ నెల నిర్వహించిన గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ కి ముందుకు వచ్చిన దాతలు గొలుగొండ మండలం, చోద్యం గ్రామానికి చెందిన ఆదపురెడ్డి సత్యనారాయణ(నాయుడుబాబు) కుందన దంపతులు విరాళంగా అందజేశారని రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి భక్తులు గంగాభవాని, వరలక్ష్మి పలువురు మహిళలు, ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి సిబ్బంది, ఫార్మసీ సూపరెంట్ కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.

## పలాస ఎమ్మెల్యే శిరీష ను కలిసిన

**: సి.ఐ రామకృష్ణ**

**పలాస, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషను కాశీబుగ్గ సీఐ వై రామకృష్ణ కలిసారు. పలాసలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే శిరీష కు సిఐ రామకృష్ణ పుష్పగుచ్ఛాన్ని అందజేసి గౌరవపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీషతో ప్రస్తుత పరిస్థితులపై సి.ఐ రామకృష్ణ చర్చించారు.



# స్వచ్ఛ మున్సిపాలిటీలే ప్రభుత్వ లక్ష్యం

**– మురుగునీరు శుద్ధి కేంద్రాల నిర్మాణానికి శంకుస్థాపన**

**– 166.12 లక్షల నిధులతో నిర్మాణానికి కేటాయింపు**



**ఆమదాలవలస, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** స్వచ్ఛ మున్సిపాలిటీ లక్ష్యంగా నిర్మించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యేలు కూన రవికుమార్, గొండు శంకర్ అన్నారు. అమ్మదాలవలస మున్సిపాలిటీ పరిధిలో తిమ్మాపురం వద్ద సోమవారం రూ. 166 లక్షల నిధులతో మురుగునీరు శుద్ధి చేసి మంచి నీటిని చేసే కేంద్రాలను నిర్మించేందుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో ఉన్న చింతాడ, మన్నయ్యపేట, నందగిరిపేట, తిమ్మాపురం, కుద్దిరం గ్రామాల్లో మరుగునీరు శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. పురపాలిక పట్టణాభివృద్ధి శాఖ స్వచ్ఛంద కార్పొరేషన్ ద్వారా నిర్మాణానికి చర్యలు తీసుకున్నట్లు తెలియజేశారు. మురుగునీరును శుద్ధిచేసి వినియోగించుకునే విధంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రజా ఆరోగ్యానికి ప్రథమ ప్రాధాన్యత కల్పించడమే లక్ష్యంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# బిజెపి జెండా ఆవిష్కరణ

**– నందిగం మండల బిజెపి అధ్యక్షుడు ఏదురు కామరాజు గారు ఆధ్వర్యంలో బిజెపి జెండా ఆవిష్కరణలి**



**నందిగాం, డిసెంబర్ 09, మేజర్‌న్యూస్:** నందిగం మండలంలో దిమ్మిలాడు గ్రామంలో మండల అధ్యక్షుడు ఏదురు కామరాజు ఆధ్వర్యంలో నందిగం మండల ఉపాధ్యక్షులు కిషోర్ కుమార్ ఇంటి ఆవరణలో బీజేపీ జెండాను ఎగరవేసారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త మండలంలోని తాను నివసిస్తున్న గ్రామంలో ఈ జెండా ఎగురువేయాలని మరియు రానున్న రోజుల్లో ప్రతి ఇంటి పైన జెండా ఎగురవేసే వరకు అందరం కష్టపడి పని చేయాలని కూటమి ప్రభుత్వం యొక్క పథకాలు ప్రజల్లో తీసుకువెళ్లాలని రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి అందరం కష్టపడి పని చేయాలని ఇంటింటా స్వదేశీ వస్తువులు వినియోగం కోసం తెలియజేయాలని రాష్ట్ర అధిష్టానం ఇచ్చినటువంటి కార్యక్రమాలు తూచా తప్పకుండా పాటించాలని ఆ కార్యక్రమాలను చేస్తూ ప్రజల్లోకి వెళ్లాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా జిల్లా ఉపాధ్యక్షులు నడుపూరి లక్ష్మీనారాయణ, రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యదర్శి అన్నెపు ఉమామహేశ్వరరావు, బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ జన్ని పరమేశ్వరరావు, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు బూరె నరేంద్ర చక్రవర్తి, స్వచ్ఛభారత్ జిల్లా అధ్యక్షులు చిట్టిబొరికి లింగరాజు, నందిగం మండల జనరల్ సెక్రెటరీ కొండల జగన్నాథం, ఉపాధ్యక్షులు కిషోర్ కుమార్ మరియు కృష్ణవేణి గారు పాల్గొన్నారు.

# డిసెంబర్ 13,14 వ తేదీలలో, టీచర్స్ డివిజన్ స్థాయి క్రీడా పోటీలు

**– విద్యాశాఖ అధికారి మోరీ. జాన్**

**– ఎస్జీఎఫ్ సెక్రటరీ పాంగి. సూరిబాబు**



**పాడేరు, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారి యొక్క ఆదేశాల మేరకు (సిఎస్ఇ) అల్లూరి సీతారామరాజు జిల్లా- జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలను జారీ చేయడం జరిగింది. ఉపాధ్యాయుల క్రీడలు, క్రికెట్ మరియు త్రో బాల్, టోర్నమెంట్ కం సెలక్షన్స్, మండల స్థాయిలో, అన్ని మండలాలు పూర్తి అయినది. 13,14 డిసెంబర్ 2025 తేదీలలో డివిజనల్ టోర్నమెంట్ జరుగుతుంది . అల్లూరి సీతారామరాజు జిల్లాలోని విద్యాశాఖ, డివిజనల్ స్థాయి ( ఎడ్యుకేషనల్ డివిజనల్ స్థాయి) ఉపాధ్యాయుల క్రికెట్, మరియు త్రో బాల్, టోర్నమెంట్ జరుగుతుంది. ఈ టోర్నమెంట్ లో, విన్నర్స్ టీం ను, జిల్లా సెలక్షన్స్ కు, పంపించడం జరుగుతుంది. ఈ టోర్నమెంట్ ను, డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్, మరియు ఆ డివిజన్లో ఉన్నటువంటి, ఎంఈఓ 1, ఎంఈఓ 2, మరియు ఎస్ జి ఎఫ్ డివిజనల్ కోఆర్డినేటర్స్ - కన్వీనర్స్ గా, వ్యవహరిస్తూ, ఈ టోర్నమెంట్ ను విజయవంతంగా పూర్తి చేయవలసి ఉంటుంది. మరియు, డివిజన్ స్థాయిలో , టోర్నమెంట్ గ్రాండ్ గా చేయవలసి ఉంటుంది, డ్రెస్ కోడ్, మరియు, క్రికెట్ కిట్ తో పాటు, లెదర్ బాల్ తో, క్రికెట్ ఆడవలసి ఉంటుంది.మహిళా ఉపాధ్యాయులకు, త్రోబాల్, టోర్నమెంట్ ను విజయవంతంగా నిర్వహించాలి. క్రికెట్, డివిజన్ టీము, జిల్లా సెలక్షన్స్ కు, 16౦03=19 మంది విన్నర్స్ టీం ప్లేయర్స్ ను, పంపించడం జరుగుతుంది.15 ఓవర్లు మాత్రమే ఆడవలసి ఉంటుంది. ఒక బౌలర్ 3 ఓవర్లు వరకు వేయవచ్చు, ఇంటర్ డిస్టిక్, రాష్ట్రస్థాయి పోటీలు, 26 జిల్లాలకు ( కోత్త జిల్లాలతో ) జరుగుతాయి. ఈ టోర్నమెంట్ ను రాష్ట్ర ప్రభుత్వం , మరియు విద్యాశాఖ, ప్రతిష్టాత్మకంగా నిర్వహించుటకు, జిల్లా విద్యాశాఖ ఆదేశాలను జారీ చేయడం జరిగింది. ఉపాధ్యాయుల క్రికెట్, మరియు త్రో బాల్, టోర్నమెంట్ కం సెలక్షన్స్, నిర్వహణ, పర్యవేక్షణ , జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ లు ( ఎస్ జి ఎఫ్ ఐ ) వారు విజయవంతంగా జరిపించవలెను. ఈ క్రీడలకు ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ నోడల్ ఆఫీసర్స్ గా వ్యవహరించ వలెను. ప్రతిభ ఆధారంగా,, నిష్పాక్షపాతంగా, రాజకీయాలకు అతీతంగా, మరియు, ఇదివరలో చూపించినటు వంటి గైడ్ లైన్స్ ప్రకారంగా నిర్వహించాలి, క్రికెట్ విభాగంలో: ఎంఈఓ హెచ్ఎం , 1 ఎస్ఏ లాంగ్వేజ్ 4 ఎస్ ఏ నాన్ లాంగ్వేజ్ 4 ఎస్ ఏ పి ఈ టీ 1 ఈక్వలెంట్ 6 మొత్తం= 16, త్రో బాల్ విభాగంలో ఎంఈఓ హెచ్ఎం న్ ఎస్ ఏ లాంగ్వేజ్ 2 ఎస్ ఏ నాన్ లాంగ్వేజ్ 3 ఎస్ ఏ పి ఈటి ఎస్జిటి ఈక్వలెంట్ 5 మొత్తం 12మంది క్రీడా పోటీలు జరుగు పద్ధతి: .మండల స్థాయిలో, సెలెక్షన్, 2.డివిజన్ స్థాయిలో : - టోర్నమెంట్ విన్నర్ టీమ్ జిల్లా స్థాయికి పంపించబడును, జిల్లా స్థాయిలో టోర్నమెంట్ కమ్ సెలెక్షన్స్ చేసి రాష్ట్ర స్థాయి పోటీలకు పంపించబడును, 08- డిసెంబర్ 2025 కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారు నిర్వహించిన జూమ్ మీటింగ్ నందు - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కూల్ గేమ్స్ సెక్రెటరీ పి. భానుమూర్తి రాజు తెలియజేయడం జరిగింది. పి .బ్రహ్మాజీ రావు జిల్లా విద్యాశాఖాధికారి, పాంగి. సూరిబాబు, ఎస్ జి ఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ, కారు. భవాని, తదితరులు పాల్గొన్నారు.

# సత్యసాయి సంగం వారు నారాయణసేవ



**జలుమూరు, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** మండలంలోని సత్య సాయి సంఘం, నగిరి కటకము వారు అచ్యుతాపురం పిహెచ్సి కు వచ్చిన గర్భిణీలకు ప్రతినెల 9వ తేదీన నారాయణ సేవ చేపడుతున్నట్లు వైద్యాధికారిని పూజారి సుజాత పేర్కొన్నారు.ఆరోజు ఆసుపత్రికి వచ్చిన రోగులకు ఆసుపత్రి సిబ్బందికి సుమారు 50 మందికి నారాయణ సేవ కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం వైద్యాధికారిని ప్రసన్నలక్ష్మి, సిబ్బంది, సత్యసాయి సేవా సంఘం వారు,తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వాన్ని తరిమికొడదాం

**:మాజీ ఎమ్మెల్యే**



**మెలియాపుట్టి, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** సామాన్య, పేద, మధ్యతరగతి వర్గాలకు అందు బాటులో ప్రభుత్వ వైద్య విద్యను వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో అమలులోకి తెస్తే కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమని కూటమి ప్రభుత్వాన్ని తరిమికొడదామని పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి పిలుపునిచ్చారు. మంగళవారం మెలియాపుట్టి మండలంలోని కోసమాల గ్రామంలో వైసీపీ నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అందునా విద్యాశాఖా మంత్రి లోకేష్ ఎటువంటి ఆలోచన లేకుండా ప్రభుత్వ మెడికల్ కళాశాలను., ప్రభుత్వ వైద్యాన్ని ప్రైవేటీకరిస్తూ కార్పొరేట్లతో సామాన్య, పేద, మధ్యతరగతి వర్గాలకు దోపిడికి గురిచేస్తోందని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆందోళన వ్యకం చేసారు. కోటి సంతకాల కార్యక్రమం ఉద్యమ స్ఫూర్తితో జరుగుతుందని త్వరలోనే జననేత జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గవర్నర్ను కలిసి పూర్తి చేసిన కోటి సంతకాల ప్రతులను అందజేయడం జరుగుతుందని ఆమె వివరించారు. ఈనెల 10వ బుధవారం పాతపట్నం నియోజకవర్గ కేంద్రాలలో వైసిపి ఆధ్వర్యంలో సంతకాల పత్రాలతో ప్రదర్శన చేపట్టడం జరుగుతుందన్నారు. అలాగే ఈ నెల 15 వ తేదీ న జిల్లా కేంద్రంలో ప్రదర్శన చేపడుతున్నామని వివరించారు. ఈ రెండు కార్యక్రమాలకు పాతపట్నం నియోజకవర్గంలో ఉన్న వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీపీ ప్రతినిధి బైపోతు ఉదయ్ కుమార్, వైసీపీ నాయకులు పల్లి యోగి, ఉర్లాన బాలరాజు, ఎస్. ఆది నాయుడు,పి జయముని రావ్, కె. శశిభూషణరావు, నక్క బాబురావు, యు. రవి,లింగాల సంజీవరావు మాస్టారు, అలికాన మాధవరావు, గణేష్, పరపటి యోగేశ్వర రెడ్డి, నక్కల కిరణ్ కుమార్, మాడుగుల మణికంఠ, భాస్కర్ దాస్, జమ్మయ్య , సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# గోకులం షెడ్ పనులకు శంకుస్థాపన

**నక్కపల్లి, డిసెంబర్ 09, మేజర్‌న్యూస్:** మండలం లోని గునిపూడి గ్రామంలో 3 గోకులం షెడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు తమ గ్రామానికి మూడు గోకులం షెడ్ లో మంజూరైనట్లు ఉప సర్పంచ్ సురేష్ రాజు చెప్పారు. ఈ మేరకు నిర్మాణ పనులకు గ్రామ పెద్దల సమక్షంలో మంగళవారం శంకుస్థాపన చేశారు. తమ గ్రామానికి మూడు గోకులం షెడ్లు మంజూరు చేసిన హోం మంత్రి అనితకు కృతజ్ఞతలు తెలిపారు.

